జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 01 నవంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 236 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , కార్తీక మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:12 AM , సూర్యాస్తమయం : 05:54 PM. దిన ఆనందాది యోగము : ఆనంద యోగము, ఫలితము: కార్యజయం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## సలహాదారులుగా సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్ రావు

**ఇద్దరికీ క్యాబినేట్ హోదాతో నియామకాలు**
**కేబినేట్ మీటింగ్‌కు హాజరయ్యేలా సుదర్శన్‌కు వెసులుబాటు**

**హైదరాబాద్,అక్టోబర్31(ప్రజాజ్యోతి):** సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంది. సీనియర్ నేత, బోధన్

మిగతా1 2లో..

## అమితాబ్‌కు బెదిరింపులు

**భారీగా భద్రత పెంచిన కేంద్రం**

**ముంబై,అక్టోబర్31(ప్రజాజ్యోతి):** బాలీవుడ్ బిగ్ బీ అమితా బచ్చన్ కు కేంద్ర భారీగా భద్రత పెంచనుంది. ఇటీవల పంజాబీ సింగర్, నటుడు దిల్జిత్ దోసాంజ్ ' కౌన్ బనేగా కోరోడ్ పతి' ఎపిసోడ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బిగ్ బీ కాళ్లకు మొక్కి

మిగతా 2లో..

# చర్యలకు వెనుకాడబోం

## అధికారుల్లో సమన్వయ లోపం

'మొంథా' తుపాను ప్రభావంతో తెలంగాణలోని 12 జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలని, ప్రజాప్రతినిధుల వద్దకు వచ్చిన నివేదికలను కలెక్టర్లకు పంపాలన్నారు. అన్ని నివేదికలు సమీకరించి నిర్ణీత విధానంలో కేంద్రానికి నివేదించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో వరదలపై సీఎం రేవంత్‌రెడ్డి హనుమకొండ కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. తుపాను నష్టాలపై కేంద్ర నిధులు రాబట్టుకోవాల్సి ఉందని, ఈ విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని అధికారులకు సూచించారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. ధనిక రాష్ట్రమని కేంద్రం నుంచి రావాల్సిన నిధులు వదులుకునే ప్రసక్తే లేదన్నారు.

- వరంగల్ వరదల్లో స్పష్టంగా కనిపించింది
- ఇలాగే వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు
- మొంథా తుఫాన్‌తో 12జిల్లాల్లో ప్రభావం
- పంట, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు
- మృతి చెందిన వారికి 5లక్షల రిహారం
- ఎకరా పంట నష్టానికి 50వేలు చెల్లింపు
- ఇసుకమేటలు తొలగించేందుకు ప్రణాళికలు
- వరంగల్ వరద ప్రాంతాల్లో సీఎం ఏరియల్ సర్వే
- కలెక్టరేట్‌లో అధికారులతో రేవంత్ సమీక్ష

**హనుమకొండ,అక్టోబర్31(ప్రజాజ్యోతి):** ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలకు అందించాల్సిన ఆర్థిక సాయంపై గతంలో ఇచ్చిన జీవో ప్రకారం.. తాజా వరదల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇళ్లు మునిగిన వారికి రూ.15వేల చొప్పున నష్టపరిహారం చెల్లించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. గుడిసెలు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎకరా పంట నష్టానికి రూ.10 వేలు చొప్పున, ఆవులు, గేదెలు మృత్యువాత పడితే రూ.50వేలు, మేకలు, గొర్రెలకు రూ.5వేలు చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వరంగల్ వరద ప్రభావిత ప్రాంతాల్లో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించిన సీఎం రేవంత్ సమ్మయ్య నగర్, పోతన నగర్, రంగంపేటలో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ.. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా అందించనున్నట్లు ప్రకటించారు. వరద బాధితులకు తక్షణ సాయం కింద రూ. 15 వేలు అందించనున్నట్లు ప్రకటించారు. పంట నష్టం అంచనా వేయాలని.. పంట నష్టం అంచనాలో ప్రజా ప్రతినిధులను తీసుకెళ్లాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణకు కేంద్రం మొండిచేయి చూపితే ఊరుకోమని అన్నారు. పేరుకుపోయిన చెత్తనంతా

మిగతా 2లో..



## చరిత్ర సృష్టిద్దాం రండి

- పటేల్ భారత్ చరిత్ర సృష్టించారు
- జయంతి వేడుకల్లో ప్రధాని మోడీ




**గాంధీనగర్,అక్టోబర్31(ప్రజాజ్యోతి):** చరిత్ర రాయడంలో సమయం వృథా చేయకూడదని, దానిని సృష్టించాలని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విశ్వసించారని, అందుకే ఆయన దేశాన్ని ఏకం చేశారని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. దానికి తగ్గట్టే భారతదేశాన్ని ఏకంచేసి ఆయన చరిత్ర సృష్టించారని మోడీ కొనియాడారు. గుజరాత్‌లో ఐక్యతా విగ్రహం వద్ద పటేల్ 150వ జయంతి వేడుకల్లో ప్రధాని మోడీ పాల్గొని ప్రసంగించారు. స్వాతంత్ర్యం తర్వాత 550 సంస్థానాలను ఏకం చేసి అసాధ్యమైన పనిని సుసాధ్యం చేశారు. ఆయనకు ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ దార్శనికత అత్యంత ముఖ్యమైంది. దానిని మేం సమర్థిస్తాం అని అన్నారు. స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల మాదిరిగానే ఏక్తా దివస్‌ను జరుపుకొంటున్నాం. భారతీయులంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉంది. విభజన శక్తులకు దూరంగా ఉండాలి. దేశ సమగ్రతకు నక్సలిజం ముప్పుగా పరిణమించింది. నక్సల్స్

మిగతా 12లో..

## ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

- రూ.1,031కోట్ల పెండింగ్ బిల్లుల విడుదల
- నిధులు విడుదల చేస్తూ డిప్యూటీ సీఎం ఆదేశం

**హైదరాబాద్,అక్టోబర్31(ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు తీపి కబురు అందించింది. ఉద్యోగుల బకాయిలతోపాటు పంచాయతీ రాజ్, ఆర్‌అండ్‌బీ శాఖకు సంబంధించిన అక్టోబర్ నెల పెండింగ్ బిల్లులు సుమారు రూ.1,031 కోట్లను విడుదల చేసింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు

మిగతా 2లో..

## ఓట్లడగానికి వస్తే కర్రుకాల్చి వాతపెట్టండి

- పదేళ్లుగా బిఆర్ఎస్, బిజెపి ఏం చేశాయో నిలదీయండి
- ఎందుకు అభివృద్ధి చేయలేదో గట్టిగా అడగండి
- నవీన్ యాదవ్ గెలిస్తే.. అజారుద్దీన్ కూడా మీ వెంటే
- జూబ్లీహిల్స్ ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,అక్టోబర్31(ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం ఊపందుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తరఫున సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెహమత్ నగర్‌లోని పీజేఆర్ విగ్రహం వద్ద నుంచి సీఎం రోడ్‌షోలో పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. రాజకీయల్లో ఒడిదొడుకులు, ఎత్తుపల్లాలు ఉంటాయి. అవకాశం అందరికీ అన్నిసార్లు రాకపోవచ్చు. అవకాశం వస్తే మన కోసం కష్టపడే వ్యక్తిని నెగ్గించుకోవాలి. అలా చేయకపోతే చారిత్రక తప్పిదమే అవుతుందన్నారు.కాబట్టి సెంటిమెంట్‌కు తావులేదని, జూబ్లీహిల్స్ అభివృద్ధిని కాంక్షించే వ్యక్తిని గెలిపించాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇక్కడ నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే ఇద్దరు మంత్రులుగా నవీన్‌కు తోడుగా అజారుద్దీన్ కూడా మీ వెంట నడుస్తారని అన్నారు. మీకు

మిగతా 2లో..



# ఏ శాఖ ఇచ్చినా సంతోషమే

- మంత్రి పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు
- తనపై ఆరోపణలు ఏవీ రుజువు కాలేదు
- కిషన్ రెడ్డికి నా గురించి సరిగా తెలియదు
- మీడియాతో మంత్రి అజారుద్దీన్
- మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం
- రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్
- సీఎం రేవంత్, మంత్రులు తదితరుల హాజరు

**హైదరాబాద్, అక్టోబర్31(ప్రజాజ్యోతి):** మంత్రిగా తనకు అవకాశం దక్కినందుకు చాలా సంతోషంగా ఉందని అజారుద్దీన్ అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ అధిష్ఠానానికి, సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం మీడియాతో అజారుద్దీన్ మాట్లాడారు. భాజపా, భారత రాష్ట్ర సమితి

మిగతా 12లో..

# సోలార్ వెలుగులు

- తెలంగాణలో సోలార్ విద్యుత్‌కు నైవేలీ పెట్టుబడులు
- 10వేల కోట్లతో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అంగీకారం
- భూములు కేటాయించి సహకరించాలని ప్రభుత్వానికి సూచన
- డిస్కమ్‌లను నష్టాల ఊబిలోకి నెడుతున్న తెలంగాణ ప్రభుత్వం
- కెసిఆర్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తోందని కిషన్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్,అక్టోబర్31(ప్రజాజ్యోతి):** నైవేలీ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ తెలంగాణలో రూ.10,000 కోట్ల పెట్టుబడులతో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భూములు

మిగతా 12లో..

## తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

**ఫిబ్రవరి 2నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్**
**ఫిబ్రవరి 25నుంచి మార్చి 18వరకు పరీక్షలు**

**హైదరాబాద్, అక్టోబర్31(ప్రజాజ్యోతి):** తెలంగాణలో 2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ పరీక్షల తేదీలను ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఈ పరీక్షలు జరగనున్నట్లు

మిగతా 12లో..

## ఖమ్మం జిల్లాలో సిపిఎం నేత దారుణ హత్య?

**ఖమ్మం,అక్టోబర్31(ప్రజాజ్యోతి):** ఖమ్మం జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. మధిర శాసనసభ నియోజకవర్గం చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో శుక్రవారం ఉదయం సిపిఎం సీనియర్ నేత సామినేని రామారావు ను అత్యంత పాశవికంగా గుర్తు తెలియని దుండగు లు హత్య చేశారు.. వివరాల్లోకి వెళ్తే.. సామినేని రామారావు రోజు మాదిరి గానే

మిగతా 12లో..

## రెండేళ్లలోనే రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్

**నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి రాక**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు**



**హైదరాబాద్,అక్టోబర్31(ప్రజాజ్యోతి):** రెండేళ్లలోనే రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్ లో పలువురు ఎంఐఎం నాయకులకు కండువా కప్పి గులాబీ పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. నోటికొచ్చిన హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తాం.. యువతులకు స్కూటీలు ఇస్తాం.. వృద్ధులకు నాలుగు వేల పెన్షన్ ఇస్తామంటూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్,

మిగతా 12లో..

# సంపాదకీయం

## వరద సహాయక చర్యల్లో వైఫల్యం !

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, అజారుద్దీన్‌కు మంత్రి పదవి..ఈ రెండే కాంగ్రెస్ ప్రభుత్వ ఎజెండాలో ఉన్నాయా అన్న అనుమానం కలుగుతోంది. మెంథా తుఫాన్‌తో రాష్ట్రం విలవిల్లాడినా, వరంగల్ నగరం మునిగి ప్రజలంతా నీటి పాలయినా ఎక్కడా సహాయక చర్యలు సక్రమంగా లేవు. రెండు రోజులపాటు, ఇల్లూ వాకిలి వదిలి వెళ్లిన ప్రజలు ఇంటికి వచ్చే వరకు సర్వం కొట్టుకు పోయింది. అయినా వారి ఇళ్లను శుభ్రం చేసుకోవాలంటే నీరు లేదు. తాగడానికి నీళ్లు లేవు. భోజనం సంతగి వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఉన్నదంతా ఊడ్చుకుపోయినా వారిని ఆదుకునేందుకు ఎవ్వరూ కానరాలేదు. గోపాలపురం, భీమారం పరిధిలోని కాలనీ ప్రజల వ్యథ అంతాఇంతా కాదు. ఎపిలో సిఎం చంద్రబాబు, ఆయన మంత్రులు, అధికారులు నిముష నిముషానికి సమీక్షించి ప్రజలకు అండగా నిలిచారు. తుపాన్ తీరం దాటిన తెలవారే చంద్రబాబు బాధజత ప్రాంతాల్లో పర్యటించారు. మంత్రులు పర్యటించారు. కానీ ఓరుగల్లులో అలాంటి పరిస్తితి కానరాలేదు. తెలంగాణలో మాత్రం అలాలేదు. మంత్రులు అందరూ జూబ్లీహిల్స్‌లో ఊరేగితే రాష్ట్రంలో పాలన పరిస్థితి, ప్రజల పరిస్థితి ఏంటని వరంగల్ ముంపు ప్రాంతాలను చూస్తే అర్థం అవుతుంది. మంత్రులు కోరుకుంటే హెలికాప్టర్లు వస్తాయి.. ప్రజలు ఆపదలో ఉంటే మాత్రం రావా అని ప్రజలే నిలదీస్తున్నారు. హనుమకొండ, జులైవాడలో భారీగా కురిసిన వర్షానికి నీట మునిగిన కాలనీలతో పాటు అమరావతి నగర్, సమ్మయ్య నగర్, 100 ఫీట్ రోడ్డులో ఉధృతంగా ప్రవహిస్తున్న వరద ఉధృతిని పరిశీలించేందుకు మంత్రులు ఎవ్వరూ రాకపోవడం వింతే. మొంథా వరద బీభత్సంతో గ్రేటర్ వరంగల్ పరిధిలోని అనేక కాలనీలు నీటి మునిగి, నగరం జల దిగ్బంధం అయింది. నిత్యావసర వస్తువులు సహా, విలువైన టీవీ, బీరువాలు సైతం నీట మిగిని ఆస్తి నష్టం వాటిల్లింది. వృద్ధులు, వికలాంగులు, బాలింతలు రాత్రంతా నీటమునిగిన ఇళ్లల్లోనే గడిపారు. తుఫాన్ తీవ్రతను ముందస్తుగా గ్రహించి అంచనా వేయడంలో, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం లో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. తక్షణమే నీటి మునిగిన ప్రాంతాల్లో ఆస్తి నష్టం అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాల్సి ఉంది.సమ్మయ్య నగర్ పూర్తిగా నీట మునిగి ప్రజలు సర్వం కోల్పోవడం జరిగింది. ఆవులు, గేదెలు, పశువులు అరుస్తూ వరదల్లో కొట్టుకుపోవడం వాటి యజమానులను కలిచి వేసింది. ఆస్తి నష్టంతో పాటు పశు పక్షాదుల ప్రాణ నష్టం కూడా భారీగా వాటిల్లే ప్రమాదం ఉంది. మొంథా తుఫాన్ దూసుకొస్తుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినాముందస్తు చర్యలు తీసుకోవడంల ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ సమయంలో ఒక్క జిల్లాకు ఒక్కో మంత్రి ఇంచార్జీగా ఉండి.. వరద ప్రాంత ప్రజలకు రక్షణగా ఉండాలి. ఇన్‌ఛార్జ మంత్రిగా ఉన్న వారితో సహా జిల్లాలకు చెందిన మంత్రులు కూడా పెద్దగా ప్రభావం చూపలేదు. లోతట్టు ప్రాంతాల ప్రజల జీవనం కూడా దుర్భరంగా మారింది. శివనగర్, మైసయ్య నగర్, ఆర్ఎస్ నగర్, చింతల్ ప్రాంతాల్లోని అనేక కాలనీలు పూర్తిగా జలమయమయ్యాయి. ముఖ్యంగా శివనగర్ మరియు మైసయ్య నగర్లలోని ఇళ్లలోకి వరద నీరు భారీగా చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇండ్లలోని గృహోపకరణాలు, నిత్యావసర వస్తువులు అన్నీ నీటిలో తడిచి ముద్దయ్యాయి. రాత్రంతా నిద్రలేని రాత్రులు గడిపి, ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. వరద బాధితులను దృష్టిలో ఉంచుకుని అధికారులు శివనగర్‌లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. ముంపు ప్రాంతాల్లో బల్దియా పారిశుధ్య కార్మికులు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. రోడ్లమీద, డ్రైనేజీ, నాలాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. ఇకపోతే భారీ వర్షాలు, వరదలతో భీభత్సం సృష్టించిన మొంథా తుఫాన్ అన్నదాతల ఆశలపై పిడుగు పాటుగా మారింది. చేతికొచ్చిన పంటలు నేలపాలు కావడంతో ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులు తీవ్ర ఆందోళనలో మునిగిపోయారు. కేవలం పంటలే కాక, లోతట్టు ప్రాంతాల ప్రజల జీవితాలు కూడా వరదనీటిలో చిక్కుకుపోయాయి. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 17వ డివిజన్‌లోని విలీన గ్రామాల రైతులను తుఫాన్ నిండా ముంచింది. కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట పొలాలన్నీ చెరువులను తలపిస్తూ పూర్తిగా నేలకొరిగాయి. అలాగే, ఖిలా వరంగల్‌లో పరిస్థితి మరింత దారుణంగా మారింది. వందల ఎకరాల్లో పండించిన ఆకుకూరలు, కూరగాయల తోటలు ఏకంగా 6 అడుగుల నీటి కింద మునిగిపోయాయి. కోట ప్రాంతంలో రైతులు తమ సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డారు. కళ్ల ముందు పంట నాశనం కావడంతో, వారు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కష్టపడి సాగు చేసిన పంట వారం రోజుల్లో చేతికి వస్తది అనుకున్న అన్నదాతల ఆశ ఆడియోసలైంది. మొత్తం తుఫాన్‌కు ఆహుతి కావడంతో, ఆపదలో ఉన్న తమను ఆదుకోవాలని, కనీసం పెట్టుబడికైనా సాయం చేయాలని వారు కోరుకుంటున్నారు. ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. పరిస్థితి ఇలా ఉంటే శుక్రవారం వరంగల్ పర్యటనకు సిఎం రేవంత్ రెడ్డి వస్తున్నారు. అయితే మంత్రులు ఇటుపై దృష్టి పెట్టి ముందస్తు హెచ్చరికలు చేసివుంటే..ప్రజలను సరుక్షిత ప్రాంతాలకు తరలించివుంటే నష్టం తగ్గించగలిగే వారు. ఇప్పటికైనా ఆపన్నులను ఆదుకోవాలి. సర్వం కోల్పోయిన వారికి వంటసామాన్లు సహా అన్ని కొని ఇవ్వాలి. రైతులను ఆదుకోవాలి.తడిసిన ధన్యం వెంటనే కొనుగోలు చేయాలి.

## ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

మొదటిపేజీ తరువాయి..

ఆర్థిక శాఖ అధికారులు ఏకకాలంలో నిధులను విడుదల చేశారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో శుక్రవారం ఆర్థిక శాఖ అధికారులతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందుకు సంబంధించి పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. గత ప్రభుత్వ కాలం నుంచి పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల బకాయిలను కాంగ్రెస్ సర్కార్ దశలవారీగా క్లియర్ చేస్తూ వస్తోంది. అందులో భాగంగా




అక్టోబర్ నెలకు సంబంధించి ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు రూ.712 కోట్లను విడుదల చేశారు. రూ.10లక్షల లోపు పెండింగ్ బిల్లులను సైతం క్లియర్ చేయాలన్న సర్కార్ నిర్ణయంలో భాగంగా పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ శాఖకు సంబంధించి 46,956 బిల్లుల తాలూకు రూ.320 కోట్లను డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు అధికారులు రిలీజ్ చేశారు. రోడ్లు, భవనాల శాఖకు చెందిన రూ.10లక్షల లోపు విలువగల 3,610 బిల్లుల మొత్తం సుమారు రూ.95కోట్లను ఆర్థిక శాఖ అధికారులు విడుదల చేశారు. అదేవిధంగా పంచాయతీరాజ్, గ్రామీణ స్థానిక సంస్థలకు సంబంధించిన 43,364 బిల్లుల మొత్తం రూ.225 కోట్లనూ అధికారులు రిలీజ్ చేశారు.




# చర్యలకు వెనుకాడబోం

మొదటిపేజీ తరువాయి..

క్లియర్ చేయాలని.. ఓరుగల్లును త్వరగా పునరుద్దరించాలని సీఎం రేవంత్ అన్నారు. నాలాలపై అక్రమ నిర్మాణాలు గుర్తించి వెంటనే తొలగించాలని ఆదేశించారు. అన్ని శాఖలతో సమన్వయంగా ముందుకెళ్లాలని.. కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలని అన్నారు. బాగా దెబ్బతిన్న ఇందిరమ్మ ఇండ్లకు స్పెషల్ కోటా కింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. వరంగల్ నగరంలో చెరువులు నాళాల కబ్జాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కబ్జాదారులు ఎంతటి వారైనా వదలొద్దని హెచ్చరించారు. ఫ్లడ్ వాటర్ మేనేజ్‌మెంట్‌పై ఇరిగేషన్ శాఖ సంసిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు ఇరిగేషన్ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయం లేక సమస్యలు పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. చెరువుల ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లోపై లెక్కలు పక్కాగా ఉండాలని ఆదేశించారు. నాళాల కబ్జాపై ఉక్కు పాదం మోపాలని వార్నింగ్ ఇచ్చారు. ఒక్కరితో వందల మంది ఆగం కావద్దని సూచించారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక ప్రణాళిక ఉండాలని ఆజ్ఞాపించారు. ఇసుక మేటలు వేసిన పొలాల్లో ఎన్ఆర్ఈజీఎస్ కింద పనులు చేయాలని సూచించారు. ఇండ్లు కోల్పోయిన వాళ్ల లిస్ట్ సిద్ధం చేసి ఇండ్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్, ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయ లోపంతోనే ముంపు తీవ్రత పెరిగిందని చెప్పుకొచ్చారు. మరోసారి ఇలాంటి ఘటన జరగకుండా చూసుకోవాలని, వరద ప్రభావంపై పూర్తి నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు విజిట్ చేయాలని హుకుం జారీ చేశారు. మొంథా తుఫానుపై ఆస్తి, పంట నష్టం అంచనాలు చేసే సమయంలో ప్రజాప్రతినిధులను తీసుకెళ్లాలని సూచించారు. ఇన్‌చార్జ్ మంత్రులు, కలెక్టర్లతో నివేదికలు తయారుచేయాలని ఆదేశించారు. ప్రాణ నష్టం, పశు సంపద నష్టంపై నివేదికలు తెప్పించాలని ఆజ్ఞాపించారు. తుఫానుకి దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలని ఆదేశించారు. క్లౌడ్ బరస్ట్‌లు భవిష్యత్‌లోనూ వస్తాయని తెలిపారు. వర్ష ప్రభావిత సమస్యలను అధిగమించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని దిశానిర్దేశర చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు కేంద్ర నిధులు కూడా తెచ్చుకుందామని తెలిపారు. గతంలో కేంద్ర నిధులు వాడుకోలేదని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రతి రూపాయి వచ్చేలా రాష్ట్ర అధికారులు నివేదికలు తయారు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు, కలెక్టర్ల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు వెంటనే చేపట్టాలని ఆజ్ఞాపించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం ఇస్తున్నామని ప్రకటించారు. పొలాల్లో ఇసుక మేటలు తొలగించేందుకు ఎకరాకు రూ.లక్ష అయినా ఇస్తామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ భవనాలు, రోడ్లు, ఇండ్లు, పంటలు, పశువుల నష్టంపై పూర్తి నివేదిక కావాలని ఆదేశించారు.

అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పూర్తిస్థాయి నష్టాన్ని అంచనా వేయాలని ఆజ్ఞాపించారు. ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించి కలెక్టర్లకు రిపోర్ట్ ఇవ్వాలని సూచించారు. ప్రతి ఎకరానికి రూ.10 వేల చొప్పున పరిహారం అందజేస్తామని పేర్కొన్నారు. దెబ్బతిన్న ప్రతి ఇంటికీ రూ.15 వేల చొప్పున ఆర్థికసాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇండ్లు మునిగిన వారికి ప్రతీ ఇంటికి రూ.15 వేలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులైన వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సిఎం వెంట మంత్రి పొంగులేటి, మేయర్ గుండుసుధారాణి తదితరులు ఉన్నారు.

## ఓట్లడగానికి వస్తే కర్రుకాల్చి వాతపెట్టండి

మొదటిపేజీ తరువాయి..

ఏ సమస్య ఉన్నా చెప్పడానికి, పరిష్కరించడానికి వీరు పనిచేస్తారని అన్నారు. జూబ్లీహిల్ అభివృద్ధిని గత పదేళ్లుగా ఎందుకు పట్టించుకోలేదో బిఆర్ఎస్ చెప్పాలన్నారు. ప్రపంచమంతా జూబ్లీహిల్స గురించి తెలుసు..కానీ ఇక్కడ సమస్యలపై గతంలో మంత్రిగా ఉన్న కెటిఆర్ ఎందుకు పట్టించుకోలేదో అడగాలన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు బిజెపి నుంచి ఉననా బుడ్డ పైస కూడా తీసుకుని రాలేదన్నారు. వారు ఓట్లకోసం వస్తే సరాతం కాల్చి వాతలు పెట్టాలన్నారు.

సెంటిమెంట్ పేరుతో ఆశీర్వదించాలని భారత రాష్ట్రసమితి ముందుకొచ్చింది. పీజేఆర్ అకాల మరణం చెందితే ఆనాడు ఎన్నిక ఏకగ్రీవం చేశారు. ఆనాడు పీజేఆర్ గౌరవార్థం రాజకీయ వైరుధ్యాన్ని చంద్రబాబు పక్కనపెట్టారు. ఆనాడు ఎన్నిక ఏకగ్రీవం చేయడానికి చంద్రబాబు సహకరించారు. కానీ, పీజేఆర్ కుటుంబంపై పోటీకి భారత రాష్ట్రసమితి అభ్యర్థిని నిలబెట్టింది. దుష్ట సంప్రదాయాన్ని తీసుకొచ్చింది భారత రాష్ట్రసమితి నేతలు కాదా..? అని రేవంత్ మండిపడ్డారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సచ్చిపోయి బీజేపీని గెలిపించిందని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలు బీజేపీకి ఓటేసి తెలంగాణలో 8 మంది ఎంపీలను గెలిపించారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒక్కటేనని.. ఆ రెండు పార్టీలది ఫెవికాల్ బంధమన్నారు. బీఆర్ఎస్‌తో కలిసి జూబ్లీహిల్స్ అభివృద్ధికి బీజేపీ అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్నది కేంద్ర మంత్రి కిషన్ రెడ్డేనని ఆరోపించారు. తెలంగాణ నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న బండి సంజయ్, కిషన్ రెడ్డి తెలంగాణకు ఒక్క పైసా అయినా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. తెలంగాణ, జూబ్లీహిల్స్‌కు ఏం చేశారని బీజేపీ నేతలు ఇక్కడికి వచ్చి ఓట్లు అడుగుతారని నిలదీశారు. వెంగళరావు నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా సీఎం రేవంత్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామనే నమ్మకం ఉందన్నారు. రాజకీయాల్లో ఒడిదొడుకులు, ఎత్తుపల్లాలు ఉంటాయని.. అవకాశం అందరికీ అన్నిసార్లు రాకపోవచ్చన్నారు. అవకాశం వస్తే మన కోసం కష్టపడే వ్యక్తిని నెగ్గించుకోవాలని.. మనకోసం కష్టపడే వ్యక్తిని నెగ్గించుకోకపోతే చారిత్రక తప్పిదమే అవుతుందని అన్నారు. పీజేఆర్ కుటుంబపైనే అభ్యర్థిని నిలబెట్టిన బీఆర్ఎస్ కు ఇప్పుడు సానుభూతి ఓట్లు అడిగే హక్కు ఉందా..? అని రేవంత్ ప్రశ్నించారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కూడా బీఆర్ఎస్ సానుభూతి ముసుగులో గెలవాలని చూసిందని.. కానీ శ్రీగణెశిష్ తోనే కంటోన్మెంట్ అభివృద్ధి సాధ్యమని ప్రజలు అతడికి పట్టం కట్టారని అన్నారు. నాకు కుడి భుజంగా నవీన్ గెలుపును ఇవ్వండి.. అభివృద్ధి నేను చూపిస్తానన్నారు. రాబోయే 40 ఏళ్లు మీకు నవీన్ అండగా ఉంటాడని.. అతడిని భారీ మెజారిటీతో గెలిపియ్యండని విజ్ఞప్తి చేశారు. ఓట్ల కోసం బీఆర్ఎస్ నేతలు వస్తే కర్రుకాల్చి వాత పెట్టండని అన్నారు. సిఎం వెంట మంత్రి అజారుద్దీన్, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## సలహాదారులుగా సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్ రావు

మొదటిపేజీ తరువాయి..

ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆయనకు ఆరు గ్యారంటీల అమలు బాధ్యతలు అప్పగించింది. కేబినెట్ విస్తరణలో చోటు దక్కకపోవడంతో నిరాశ చెందిన సుదర్శన్ రెడ్డికి ఇప్పుడు కీలకమైన బాధ్యత లభించడం, పార్టీ అంతర్గత రాజకీయాల్లో సమతుల్యత సాధించే ప్రయత్నంగా విశ్లేషకులు భావిస్తున్నారు. మంత్రి పదవి ఆశించిన మరో సీనియర్ నేత, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును సివిల్ సప్లై కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమిస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. మొత్తానికి, బుజ్జగింపు చర్యలు సఫలీ కృతమైనట్లు కాంగ్రెస్ భావిస్తోంది. నిజామాబాద్ జిల్లా బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డిని ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాల అమలు సలహాదారుడిగా నియమిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. సుదర్శన్ రెడ్డి కేబినెట్ సమావేశాలకు కూడా ప్రత్యేక ఆహ్వానితులుగా ఉంటారు. మంత్రుల నివాస ప్రాంగణంలో ఆయన క్వార్టర్ కేటాయించాలని కూడా ఆదేశాలు జారీ అయ్యాయి. అదే విధంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కొరాల ప్రేమ్ సాగర్ రావుకు పౌరసర ఫరాల కార్పొరేషన్ చైర్మన్ పదవిని ప్రభుత్వం అప్పగించింది. ఆయనకు కూడా కేబినెట్ హోదా కల్పిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది.

## అమితాబ్‌కు బెదిరింపులు

మొదటిపేజీ తరువాయి..

ఆశీర్వాదం తీసుకున్నా డు. ఇది వివాదానికి దారి తీసింది. ఈ క్రమంలో అమితాబ్ కు బెదిరింపులు వచ్చాయి. బిగ్ బీ కాళ్లకు మొక్కి ఆశీర్వాదం తీసుకోవడాన్ని ఖలిస్తానీ సంస్థ 'సిఖ్స్ ఫర్ జస్టిస్' (ఎస్ఎఫ్‌జే) తీవ్రంగా వ్యతిరేకించింది. ఆ సంస్థ అధిపతి గురుపత్వంత్ సింగ్ పన్నూ, అమితాబ్‌ను గౌరవించడం అనేది 1984 సిక్కు వ్యతిరేక హింసలో చనిపోయిన వారిని అవమానించడమేనని ఆరోపించారు. అంతేకాకుండా, 1984 అల్లర్లను రెచ్చగొట్టడంలో అమితాబ్ కీలకపాత్ర పోషించారని, ఆయన అప్పుడు 'ఖూన్ కా బద్లా ఖూన్' అనే నినాదాన్ని ఇచ్చారని ఎస్ఎఫ్‌జే ఆరోపిస్తోంది. అయితే, బిగ్ బీ గతంలోనే ఈ ఆరోపణలను ఖండించారు. ఈ పరిణామాల నేపథ్యంలో,ఖలిస్తాన్ చీఫ్ పన్నూ, నవంబర్ 1న ఆస్ట్రేలియాలో జరగనున్న దిల్జిత్ దోసాంజ్ మ్యూజిక్ కచేరీని అడ్డుకుంటామని బహిరంగంగా హెచ్చరికలు జారీ చేశాడు. ఈ బెదిరింపులు దిల్జిత్ అభిమానుల్లో, అలాగే చిత్ర పరిశ్రమలో ఆందోళన కలిగించాయి.ఉగ్రవాద సంస్థ నుంచి వచ్చిన ఈ బెదిరింపులను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ఈ వివాదాస్పద ఆరోపణలు, బెదిరింపుల నేపథ్యంలో అమితాబ్ బచ్చన్ భద్రతను కట్టుదిట్టం చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. ప్రస్తుతం అమితాబ్‌కు ఏ స్థాయిలో భద్రత ఉంది, దాన్ని ఏ స్థాయికి పెంచబోతున్నారు అనే వివరాలు తెలియాల్సి ఉంది. దేశంలో సీనియర్ నటుడిగా, అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన వ్యక్తిగా బిగ్ బీ భద్రతను కట్టుదిట్టం చేయనుంది.

# ఏ శాఖ ఇచ్చినా సంతోషమే



మొదటిపేజీ తరువాయి..

నేతలు తనపై చేస్తున్న విమర్శలపై స్పందించారు. నాపై వచ్చినవన్నీ ఆరోపణలు మాత్రమే. భాజపా, భారత రాష్ట్ర సమితి నేతల విమర్శలు సరైనవి కావు. నా గురించి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి పూర్తిస్థాయి అవగాహన లేదు. నాపై ఉన్న ఒక్క కేసులోనూ నేరం రుజువు కాలేదు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది. మంత్రిగా నాకు అవకాశం కల్పించారు.. నాకు ఏ శాఖ ఇచ్చినా ఇబ్బంది లేదని అజారుద్దీన్ అన్నారు.తెలంగాణ మంత్రిగా కాంగ్రెస్ నేత అజారుద్దీన్ శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ మేరకు అజారుద్దీన్‌తో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు హాజరయ్యారు. మంత్రివర్గంలో అజారుద్దీన్ చేరికతో తెలంగాణ కేబినెట్ మంత్రుల సంఖ్య 16కి చేరింది. అయినా తెలంగాణ కేబినెట్‌లో ఇంకా 2 బెర్తులు ఖాళీగా ఉన్న విషయం తెలిసిందే.. ఈ సందర్భంగా నూతన మంత్రి అజారుద్దీన్‌కి సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపి మంత్రివర్గంలోకి ఆహ్వానం పలికారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు. తనకు ఎవరి సర్టిఫికెట్ అవసరం లేదన్నారు. తన మంత్రి పదవికి, జూబ్లీహిల్స్ ఎన్నికలకు ముడి పెట్టొద్దని పేర్కొన్నారు. రెండింటినీ వేర్వేరుగా చూడాలని కోరారు. తానేంటో ప్రజలందరికీ తెలుసని ధీమా వ్యక్తం చేశారు. తనకు ఏ శాఖ ఇచ్చినా న్యాయం చేస్తానని అజారుద్దీన్ స్పష్టం చేశారు. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరిగింది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే.. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరఫున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి చెందిన అజారుద్దీన్‌కు రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్‌లో స్థానం కల్పించింది. తెలంగాణ మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయనతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పాల్గొన్నారు. హైదరాబాద్ రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అజారుద్దీన్‌తో ప్రమాణం చేశారు. అల్లా సాక్షిగా ఇంగ్లీషులో ఆయన ప్రమాణం చేశారు. అంతరం గవర్న్, సిఎంలు పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలియచేశారు. మధ్యాహ్నం 12.15గంటల ప్రాంతంలో ప్రమాణ స్వీకారం చేయించారు. కేబినెట్ విస్తరణలో భాగంగా ఆయన ఒక్కరే మంత్రిగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరయ్యారు. నూతన మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకీ ఏ శాఖను కేటాయిస్తారు అనే అంశంపై క్లారిటీ లేదు. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరిగింది. రాష్ట్రమంత్రి వర్గ విస్తరణకు ఇటీవల ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశముంది. అయితే, ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరఫున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు సాధ్యపడలేదు.కాగా.. అజాహరుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక పక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపింది. 1963 ఫిబ్రవరి 8న హైదరాబాద్‌లో అజారుద్దీన్ జన్మించారు. అబిడ్స్‌లోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించారు. నిజాం కాలేజీలో బీకాం చదివారు. మేనమామ జైనులాబుద్దీన్ స్ఫూర్తితో క్రికెట్ వైపు అడుగులు వేశారు. 1984లో అంతర్జాతీయ క్రికెట్‌లో రంగప్రవేశం చేశారు. అజారుద్దీన్ క్రికెటర్‌గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తొలి మూడు టెస్టుల్లోనూ సెంచరీలతో సంచలనం సృష్టించారు.

# ఆదివాసి గుడాలకు అందని ప్రభుత్వ పథకాల ఫలాలు

– ఏమిటా పాపం ఎందుకింత నిర్లక్ష్యం – పేరుకే నా ప్రభుత్వ పరిపాలన – పల్లెల్లో కనిపించని ప్రభుత్వ ప్రజా పరిపాలన










**కొమురం భీమ్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 ప్రజా జ్యోతి :** మనకు స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలకు పైబడి నా ఇంకా పల్లెల్లో ప్రజా పరిపాలన లేకపాయే ప్రభుత్వాలు మారిన పల్లె పంచాయితీ పరిస్థితి మారదాయే ఏమిటా నిర్లక్ష్యం ఎందుకింత నిర్లక్ష్యం ప్రభుత్వానికి కనిపించని పల్లెవాసులు పేరుకే నా ప్రభుత్వ పరిపాలన పట్టణాలకే పరిమితయేన ప్రజా పరిపాలన అనడంలో సందేహం లేదంటున్న పల్లెవాసులు కొమురం భీం జిల్లా కేంద్రంలోని వాంకిడి మండల కేంద్రంలోని నవేగం గ్రామపంచాయతీకి నీటికి కూడా అందని ప్రభుత్వ ఫలాలు ఇక్కడ పంచాయతీ వ్యవస్థ కాన రాకుండా కాగితాలకే పరిమిత మాయేన పంచాయితీ పరిపాలన అనడంలో సందేహం లేదంటున్న పల్లెవాసులు ఈ గ్రామపంచాయతీ పరిధి లోకి ఏడు గ్రామాలు 1. లక్ష్మంపూర్ 2. కంకర గూడ 3.డోంగ్ర 4.ఉర్విత గూడ 5.టోక్కి గూడా(1) 6.టోక్కిగూడా (2) 7.నవేగం. గ్రామాలకు వెళ్లాలంటే సరైన రహదారి లేక నానా అవస్థలు పడుతున్న ఇక్కడి ప్రజలను ప్రభుత్వం పట్టించుకునే పాపాన పోలేక ప్రభుత్వ అధికారులు ఇక్కడ సరిగ్గా పనిచేయలేని



పరిస్థితి ఈ ప్రజలకు ఇంతటి టెక్నాలజీ యుగంలో కూడా వీరికి టెలి కమ్యూనికేషన్ అందుబాటులో లేకపోవడం అత్యవసర సమయంలో పల్లె ప్రజలు పడుతున్న పల్లె ప్రజల గోస అంతో ఇంతో కాదు వర్ణనాతీతం ఏమాయి పాయే ప్రభుత్వ పరిపాలన పల్లె ప్రజలను పట్టించుకోని ప్రభుత్వమ కండ్లుండి చూడలేని కబోదిలా వ్యవహార శైలి పై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజానీకం ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం నవేగం గ్రామపంచాయతీకి గ్రామాలకు పంచాయితీకి సరైన మట్టి రోడ్ల నిర్మాణం చేపట్టి పల్లెల్లో ప్రజా పరిపాలన ఏర్పాటుకు అన్ని విధాలుగా ప్రభుత్వ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి పల్లె వాసులకు ప్రభుత్వ పథకాల ఫలాలు అందే విధంగా చూడాలని కోరిన స్థానికులు

**మాజీ ఉపసర్పంచ్ సిడం నానాజీ :** మా ఊరికి నేటికి కూడా సరైన రోడ్డు మార్గం లేక మేము నానా అవస్థలకు గురికావాల్సి వస్తుంది అత్యవసర సమయంలో మా పరిస్థితి వర్ణనాతీతం కొద్ది పాటి ఆలస్యంతో ప్రాణాలు పోయిన సందర్భాలెన్నో ప్రభుత్వాలు మా కోసం పని చేయకపోగా మా గురించి పట్టించుకున్న పాపాన పోలే మాపై ఎందుకింత నిర్లక్ష్యం మా ప్రాణాలకు రక్షణ లేదా ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం స్పందించి మా జీవన పరిస్థితులపై మా పల్లె పరిస్థితులపై ప్రత్యేక శ్రద్ధ వాయిస్తూ మా పంచాయతీకి మా పల్లెలకు మట్టి రోడ్లు సరైన బిటి రోడ్డు నిర్మాణం చేపట్టి మా ఊరిలో ప్రభుత్వ పథకాలు ప్రభుత్వ పరిపాలన డ్రైనేజీ వ్యవస్థ మంచినీటి వ్యవస్థ పాఠశాల నే టికి కూడా లేకపాయే మా పిల్లల బంగారు భవిష్యత్తు కోసం విద్య నేర్పుటకు వెంటనే ఉపాధ్యాయులు వచ్చి మా పిల్లలకు విద్య అందించేలా ప్రత్యేక శ్రద్ధ వాయించాలన్నారు.

# నేటి వరకు కార్మికుల పక్షాన ఉంటూ కార్మికులకు అనేక హక్కులు సాధించి పెట్టింది ఏఐటీయూసీ మాత్రమే

– సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ నాయకులు – శ్రీరాంపూర్ ఏరియాలో ఘనంగా ఏఐటీయూసీ 106వ వార్షికోత్సవాలు

**మంచిర్యాల, 31, అక్టోబర్, (ప్రజాజ్యోతి) :** నేటి వరకు కార్మికుల పక్షాన ఉంటూ కార్మికులకు అనేక హక్కులు సాధించి పెట్టింది ఏఐటీయూసీ మాత్రమే అని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు అన్నారు .సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ 106వ వార్షికోత్సవాలను సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. యూనియన్ జెండాను శ్రీరాంపూర్ బ్రాంచ్ సహాయ కార్యదర్శి మోత్కూరు కొమురయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముష్కే సమ్మయ్య, బ్రాంచ్ సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్యలు మాట్లాడుతూ, దేశానికి సంపూర్ణ స్వాతంత్రంతో పాటు, బ్రిటిష్ సామ్రాజ్యవాదులు



దేశాన్ని విడిచి వెళ్లాలని పోరాడుతూనే కార్మికుల అనేక కష్టాలను, బాధలను, ఆకలి, దారిద్రం, పేదరికానికి గురవుతున్న కార్మికుల కు అండగా నిలబడేందుకు 31, అక్టోబర్, 1920న బొంబాయి నడి సముద్రంలో రహస్యంగా పడవలో సమావేశమై ఏఐటీయూసీ యూనియన్ ను స్థాపించడం జరిగిందన్నారు. ఆనాటి నుంచి నేటి వరకు కార్మికుల పక్షాన ఉంటూ కార్మికులకు అనేక హక్కులు సాధించి పెట్టడం జరిగిందని, అనేక పోరాటాల ద్వారా ఏఐటీ యూసీ నాయకత్వంలో అనేక చట్టాలను కార్మికులకు సాధించి పెట్టడం జరిగిందన్నారు. కార్మికులు ప్రాణ త్యాగాలు చేసి సాధించి పెట్టుకున్న 44 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం 4 లేబర్ కోడ్ లుగా మార్చి బడా పెట్టుబడిదారీ వ్యవస్థను లాభాలు చేకూర్చేచె ప్రయత్నాలను చేస్తుందని, అదేవిధంగా సింగరేణిలో కార్మికులకు లాభాల వాటా, దీపావళి బోనస్ తదితర అనేక హక్కులు సాధించి పెట్టడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా కార్మికుల పక్షాన ఉండి అనేక హక్కులు సాధించి పెట్టడానికి ఏఐటీయుసీగా కృషి చేస్తామని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, ఫిట్ కార్యదర్శిలు మురళి చౌదరి, దాడి రాజయ్య, మోతే లచ్చన్న, గునిగంటి నర్సింగరావు, ఆడేపు మల్లికార్జున్, నాగేశ్వరరావు, నాయకులు సంతోష్, జిపి రావు, పరుశురాం, విక్కీ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండలకేంద్రాలలో బాల్య వివాహలపై అంగన్వాడీ కేంద్రాలలో ఆంగన్వాడీ టీచర్లకు అవగాహనసదస్సు.....

జిల్లా కోర్డినేటర్ సంతోష్, ఆధ్వర్యంలో....







**చింతలమానేపల్లి, అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి) :** కొమరంబీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతల మానేపల్లి, బెజ్జూర్ మండలకేంద్రాలలో బాలల సంరక్షణ విభాగం, సురే ఎన్ జిఓ,ఆధ్వర్యంలో డిసిపి ఓ బురసా మహేష్, సిడిపిఓ విజయ లక్ష్మి ఆదేశాల మేరకుచింతల మానేపల్లి, బెజ్జూర్ మండలఅంగన్ వాడి కేంద్రాలలో అంగన్ వాడి టీచర్ల కు సమావేశం జిల్లా కోర్డినేటర్ బి సంతోష్, మండలకోర్డినేటర్ ఎం.దేవాజీ బాల్య వివాహలపై అవగాగానసదస్సు కార్యక్రమం నిర్వహించారు.

అనం తరం వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్ట విరుద్ధ మని నేరమని, 2006 సంవత్సరములో ప్రభుత్వం బాల్య వివాహ నియాత్రంణ చట్టం తీసుకొచ్చిందని, అదేవిదంగా బాల్యవివాహాలు చేసుకోరాదని, చేసినట్ల యితే అంగవైకల్యము, బలహీనంతంగా ఉంటారని, టీచర్స్ మీరుగ్రామాలలో ఉంటారని బాల్యవివాహాలు గూర్చి గ్రామాలలో అవగాహనకల్పించి నియత్రించాలని, వివాహ వయసు లేనిచో వివాహం చేసుకోరాదని, చట్టావిరుసద్ధంగా వివాహం చేసుకున్నట్లయితే 2 లక్షలు జరిమానా విధించబడుతాయని, అమ్మాయికి 19, అబ్బాయికి 21వయసు కల్గి ఉండాలని సూచించారు. గ్రామాలలో బాల్యవివాహాలు జరిగినట్టు, బాలల అక్రమ రవాణా చేసినట్లు, సమాచారం ఉంటే వెంటనే జిల్లా బాల్య సంరక్షణ అధికారికి లేదా పోలీస్ శాఖ కు తెలుపాలని, అంగన్ వాడి టీచర్లు ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్, మండలం కోర్డినేటర్, సూపర్ వైజర్ అరుణ, బెజ్జూర్ మండలం,, చింతల మానేపల్లి, ఆయా గ్రామాల అంగన్ వాడి టీచెర్స్ పాల్గొన్నారు.

# వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి

రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు

**మంచిర్యాల, 31, అక్టోబర్, (ప్రజాజ్యోతి) :** వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .మెంధా తుఫాన్ ప్రభావంతో మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం పెద్దంపేట గ్రామంలో నేలకొరిగిన పంటలను శుక్రవారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి పంటలను పరిశీలించి రైతులను పరామర్శించారు . పంట చేతికి వచ్చిన సమయంలో అకాల వర్షంతో నష్టపోయిన పంటలను రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేసి ఎకరానికి వచ్చే పంట దిగుబడి మొత్తానికి కనీస



మద్దతు ధర రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని రఘునాథ్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన రాష్ట్రంలో అమలు చేయకపోవడం వలన పంట నష్టం జరిగినప్పుడు రైతులకు భీమా అందడం లేదని, ఇప్పటికైనా రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎనగందుల కృష్ణ మూర్తి, మాధవరపు వెంకట రమణ రావు, బేతు రవి, అశ్విన్ రెడ్డి, ఇలవేణి సతీష్, ప్రేమ్ సాగర్, మారు వెంకట్ రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# జీసీసీల ద్వారా రైతుల పంటల కొనుగోళ్లను చేపట్టాలే!

**బజార్ హత్నూర్, అక్టోబర్ 31(ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లాలోని ఐటీడిఏ అధ్వర్యంలో ప్రతీ మండలంలో జీసీసీలు ఉంటాయి.

ఇవి ఆయా గ్రామాలలోనిగిరిజన,గిరిజనేతరులకు నిత్య అవసరం సరుకులు, రేషన్ బియ్యంలు పంపిణీ చేస్తుంటారు. సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (జీసీసీ)ల రైతులవద్ద నుంచి వారు పండించిన పంటలను గిట్టుబాటు ధరకు కొని,జీసీసీ గోడౌన్లలో భద్ర పర్చి తరువాత కంపెనీకి ఎగుమతి చేసేవారు. ఐటీడిఏ అధ్వర్యంలో కూడా విశాఖపట్నం, భద్రాచలం, ఇంకా దేశంలోని పారిశ్రామిక సంస్థకు విక్రయించటం లేదా గిరిజన యువ కులకు ఉపాధి కల్పిస్తూ ఐటీడీఏ పరిదిలలో సోయా బీన్ ఆయిల్ మిల్లులు, ఫోల్ట్రీ ఫారంలు, ఇంకు బెటర్, తదితరలాంటి కంపెనీ లు పెట్టి అటు యువత కు ఉపాధి, ఇటు రైతుల పంటలకుమద్దత్తుగా నిలిచేది. ప్రస్తుతం ఐటీడీఏ గిరిజన రైతులు పండించిన పంటలు కొనటానికి ముందుకు వచ్చినట్లు కనిపించడం లేదు. ఆదిలాబాద్ జిల్లాలో ఎక్కువ గిరిజన రైతులే ఉన్నారు. జిల్లాలో అధికంగా మొక్క జొన్న, సొయాభీన్, పత్తి, కంది, మిర్చి పంటలు రైతులు పండించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు పెద్ద మొత్తంలో రైతుల పంటలు దెబ్బ తిన్నవి. ఐనా ఉట్నూర్లో గిరిజన సమాజం కోసమే ఉన్న సంస్థ కేవలం విద్యా, వైద్యం, ఇతర అభివృద్ధి పనులు, కాంటాక్టర్ ద్వారా చేపట్టి పనులు చేయిస్తుంది. గిరిజన రైతులు ఏం పాపంచేశారనివారు పండించిన పంటలు గతంలో లాగా కొనడంలేదని విమర్శలు వస్తున్నాయి. ఇకనైనా ఐటీడీఏ శాఖ జీసీసీల ద్వారా రైతులకు మేలు జరుగునట్లు చర్యలు తీసుకొని తగిన న్యాయం చేయాలనీ వారి కోరిక.

## బజార్ హత్నూర్‌లో ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవం



**బజార్ హత్నూర్, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి) :** బజార్హత్నూర్ మండల కేంద్రంలో ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవంశుక్రవారంరోజునిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కార్యాలయంలో,జెండాల గద్దెల వద్ద ఏఐటీయూసీ జెండాలు ఆవిష్కరణ చేశారు.. అనంతరం జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షులు కీర్తి వెంకటరమణ, బజార్ హత్నూర్ మండల ప్రధాన కార్యదర్శి రవీందర్లు మాట్లాడారు. కార్మికుల సమస్యలు తీర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు, ప్రేమ్దాస్, సురేష్, భోజన్న, పరుశురాం ,పలువురుసభ్యులు,భవన నిర్మాణ, ఆటో డ్రైవర్లు కార్మికులుతదితరులు పాల్గొన్నారు.



## నిర్మల్ బీజేపీ కార్యాలయంలో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఈరోజు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి ఆదిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్ భూమయ్య మాట్లాడుతూ నిజాం మెడలు వంచి, రజాకార్లను తరిమికొట్టి, స్వతంత్ర భారతదేశంలో తెలంగాణను ఐక్యం చేసిన ధీరోద్ధాత్తుడు. భారతదేశ తొలి హోమ్ మంత్రివర్యులు, మాజీ ఉపప్రధాని, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ అసెంబ్లీ కన్వీనర్ శ్ గాదె విలాస్. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దశరథ్ పోశెట్టి. బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు అలివేలు. కమల్ నాయన్ . బిజెపి నిర్మల్ జిల్లా మాజీ కార్యదర్శి కోరిపల్లి శ్రావణ్ రెడ్డి.బిజెపి మహిళా మోర్చా నిర్మల్ జిల్లా అధ్యక్షులు రజిని వైద్య. బిజెపి నిర్మల్ జిల్లా నాయకులు రచ్చ మల్లేష్. ఎస్ పి రమేష్. రావుల రాము గారు. లింబాద్రి. పొన్నం నారాయణ గౌడ్. రాజేందర్ ద్యాగ ప్రకాష్. పంతికే ప్రకాష్ లు పాల్గొన్నారు.

## జిల్లాలో దళితుల భూములకి రక్షణ ఏది



**సోన్, అక్టోబర్ 31(ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని పాక్ పట్ల గ్రామంలో దళితుల భూమిని దౌర్జన్యంగా ఆక్రమించిన గ్రామ విడీసీ సభ్యులపై చర్యలు తీసుకొని దళితుల భూమిని తిరిగి వారికి అప్పగించాలని లేదంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని కలెక్టర్, ఎమ్మార్వో కార్యాలయాలను ముట్టడిస్తామని జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ హెచ్చరించారు, గత రెండు రోజుల క్రితం దళితుల పట్టా భూమిలో దౌర్జన్యంగా మట్టి రోడ్డు వేశారని దానిని వెంటనే తొలగించి బాధితులకు న్యాయం చేయాలని సోన్ మండల ఎమ్మార్వో ని కలిసి ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేసిన ఎందుకు ఆలస్యం చేస్తున్నారని అన్నారు. మట్టి రోడ్డు వలన అక్కడ ఉన్న పంట పొలాలకు నీరు అందించే కాలువ పూడికతో నిండిపోవడం వలన పంటలకు నీరు లేక ఎండిపోతున్నాయని 24 గంటలలో అక్కడ మట్టి రోడ్డుని తొలగించకపోతే ఆందోళన తీవ్రం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి మాట్లాడుతూ వెంటనే జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, ఎమ్మార్వో స్పందించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు,ఆలస్యం అయితే విషయాన్ని రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకువెళ్లి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని అన్నారు. జిల్లా నాయకులు రవి, సుధీర్, రమేష్, బోర ముత్యం, బోర చిన్న గంగన్న, బోర నడిపి నర్సయ్య, బోర శ్రీనివాస్ తదితరలు ఉన్నారు.



## రేపటి నుండి సోయా కొనుగోళ్ల టోకెన్స్ జారీ

– ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి) :** రేపటి నుండి ప్రభుత్వ సోయా కొనుగోళ్ళ కు సంబంధించిన టోకెన్‌లను రైతులకు అందజేస్తారని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు. పి.ఎ.సి.ఎస్. కేంద్రాలకు వెళ్లి రైతులు టోకెన్ లు తీసుకోవాలన్నారు. రైతులు పట్టాపాస్ పుస్తకం తో పాటు రైతు బంధు బ్యాంక్ అకౌంట్, ఆధార్ కార్డు ఇవ్వాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా అధికారులు అన్ని సౌకర్యాలు కల్పిస్తారన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తమ పంటను అమ్మి రైతులు మద్దతు ధర పొందాలని సూచించారు.ఇప్పటికే అన్ని కేంద్రాల్లో గన్నీ బ్యాగులను అందజేసామని తెలిపారు.

## ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 5 వేల ఆర్థిక సాయం



**ఖానాపూర్ అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) :** ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్ ఖానా పూర్ మండల అసోసియేషన్ తరపు తోటి ఫోటోగ్రాఫర్ ఇటీవల ప్రమాదం గురికాగా 5వేల నగదు రూపాయలు ఆర్థిక సహాయం చేసినట్లు అధ్యక్షులు గుగ్గిళ్ళ ఎల్లయ్య తెలిపారు మాసాయిపేట గ్రామం కడెం మండలానికి చెందిన అట్ట మధుకర్ ఫోటోగ్రాఫర్ ప్రమాదవశాత్తు బైక్ ఢీకొని చేయి విరిగిందని జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ తరపున రాష్ట్ర నాయకులు చింతామణి శ్రీనివాస కృష్ణ తలారి సాయికుమార్ భూమి సాయిరాజ్ తోపాటు ఖానాపూర్ మండల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్లయ్య పెద్ద నరసయ్య గింజల రాజేష్ తదితరులు బాధితుని పరమాశించి సహాయం అందించినట్లు తెలిపారు.

## అగ్ని ప్రమాదాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించిన ఫైర్ స్టేషన్ సిబ్బంది



**ఖానాపూర్ అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) :** ప్రతి శుక్రవారం అగ్ని ప్రమాద నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల ఖానాపూర్ అగ్నిమాపక సిబ్బంది ఆధ్వర్యంలో ఇషన్ ప్రైవేట్ స్కూల్లో విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు స్పందించే విధానాలను ప్రదర్శన ద్వారా చూపించారు ప్రమాదాలు జరిగినట్లయితే వెంటనే 101 నెంబర్ కు ఫోన్ చేయాలని ఫైర్ సేఫ్టీ అధికారి జావిద్ అలీ సిబ్బంది కదిరి ఖాన్ మహేందర్ సాయి చరణ్ నరేష్ మనోజ్ నాతో పాటు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు ఖానాపూర్ అగ్నిమాపక కేంద్ర సమాచారానికి స్టేషన్ నెంబర్ 87126 9922 2 నంబర్ కు ఫోన్ చేయాలని కోరారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ సర్దార్ వల్లభాయ్ ఏక్తా దివస్ సందర్భంగా 2 కె రన్లో పోలీసులు







**ఖానాపూర్ అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) :** పోలీస్ అమరవీరుల సంస్కరణ తోపాటు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎక్త దివస్ సందర్భంగా ఖానాపూర్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ మహిళా ఎస్సై జ్యోతిమణి ఇతర సిబ్బంది ఆధ్వర్యంలో పట్టణంలోని జంగల్ అనుభవం సాయి దేవాలయ ప్రాంగణం నుండి కొమరం భీమ్ చౌరస్తా వరకు 2కే రన్ నిర్వహించారు కార్యక్రమంలో ఖానాపూర్ పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు యువకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు ఇందులో మాజీ మున్సిపల్ చైర్మన్లు అంకం రాజేందర్ రాజురా సత్యం డాక్టర్ కిరణ్ కుమార్ రిటైర్డ్ ఆర్మీ చౌకత్ పాషా తో పాటు అధిక సంఖ్యలో పాల్గొని పోలీస్ అమరవీరుల సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎక్కువ దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అధిక సంఖ్యలో పాల్గొన్న వారిని సిఐ అజయ్ కుమార్ అభినందించారు.

## జాతీయ ఐక్యత దినోత్సవ సందర్భంగా 2కే రన్

**జన్నారం, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) :** జాతీయ ఐక్యత దినోత్సవ సందర్భంగా(రాష్ట్రీయ ఏక్తా దివస్) లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి ఆదేశాల మేరకు జన్నారం పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం రోజున 2కే రన్ నిర్వహించారు. ఏ ఎస్సై లు ఉమేష్, శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ నుండి ధర్మారం చౌరస్తా వరకు 2కె రన్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా టు కే రన్ నిర్వహించడం జరిగిందని దేశాన్ని ఏకం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి ఎనలేనిది అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ఆశ్రమ పాఠశాల పి.డి గణేష్ రాథోడ్,యువత, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి




**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 31:** అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాలమేరకు ఐజలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం రోజు మాజీ భారత ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప,వైస్ చైర్మన్ మచ్చర్ల కుమార్ లతోపాటు మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సంకాపురం రాముడు, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కొంకల నాగరాజు,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్ మద్దిలేటి,సీనియర్ నాయకులు భూమి పురం నరసింహారెడ్డి,ఉప్పల తిప్పన్న,గాల్ రెడ్డి, తిమ్మారెడ్డి,మాజీ సర్పంచ్ లక్ష్మన్న,మాజీ కౌన్సిలర్లు గిత్తల దేవరాజు,రాజు నారాయణ,జిల్లా అధికార ప్రతినిధి మైనర్ బాబు, దేవేంద్ర,రవీందర్ ,పాండురంగ,మహేష్ ,కృష్ణరెడ్డి ,ఈరన్న,ముక్కెరన్న, మాజీ సర్పంచులు,వార్డు నెంబర్లు,తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్తమ ర్యాంకును సాధించాలి

– ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

– బాలుర జూనియర్ కళాశాలలో 100 మంది విద్యార్థులకు ఎప్సెట్ నీట్ ఎంట్రెన్స్ స్టడీ మెటీరియల్స్ పంపిణీ

– గతంలో నిర్వహించిన ఎంట్రెన్స్ టెస్ట్ పేపర్లతో ప్రాక్టీస్ చేయాలని సూచన



**మహబూబ్ నగర్ అక్టోబర్ 31 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ప్రభుత్వం నిర్వహించే ఎప్సెట్ మరియు నీట్ ఎంట్రెన్స్ పరీక్ష లో పయనీర్ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులను సాధించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. ఎమ్మెల్యే తన సొంత నిధులతో ప్రభుత్వ బాలుర మరియు బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పయనీర్ పేరుతో ఎప్సెట్ మరియు నీట్ ఎంట్రెన్స్ టెస్ట్ కోసం ఉచిత కోచింగ్ అందజేస్తున్నారు. అందుకు సంబంధించిన స్టడీ మెటీరియల్స్ ను ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల లో పయనీర్ కార్యక్రమం ద్వారా కోచింగ్ పొందుతున్న విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ భవిష్యత్తు బాగుండాలంటే అనవసర విషయాలకు దూరంగా ఉండాలని, ఎలాంటి వ్యాపకాలు చేయకుండా మంచిగా చదువుకోవాలని, ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. సంవత్సరం పాటు కష్టపడి చదివితే ఇక భవిష్యత్తు మీదే అన్నారు. పాత పరీక్ష పేపర్లతో ప్రాక్టీస్ చేయాలని, అలా చేస్తే పరీక్ష విధానం సులువుగా అర్థం అవుతుంది అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, నాయకులు శ్రీనివాస్ యాదవ్, కళాశాల ప్రిన్సిపాల్ భగవంతచారి తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో సమైక్యత భావం పెరగాలి




**అడ్డాకుల అక్టోబర్ 31( ప్రజా జ్యోతి )** సమాజంలో సమైక్యత భావం పెంపొందించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అడ్డాకుల ఎస్.ఐ శ్రీనివాస్ తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా శుక్రవారం భారత్ ఏక్త దివాస్. (రన్ ఫర్ యూనిటీ) కార్యక్రమంలో భాగంగా అడ్డాకుల మండల కేంద్రంలోని కాటవరం నుండి రామచంద్రపూర్ వరకు 2 కె రన్ ను ఎస్సై శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## పాలమూరు యూనివర్సిటీ పీజీ సెంటర్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150.వ జయంతి ఉత్సవాలు



**కొల్లాపూర్ అక్టోబరు 31 ప్రజా జ్యోతి.** పాలమూరు యూనివర్సిటీ పీజీ సెంటర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ పూలమాలలు వేసి 150 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మరియు ఎన్ఎస్ఎస్ చైర్మన్ డాక్టర్ మార్క్ పోలోనియస్ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికే అందించినటువంటి సేవలు గురించి మరియు ఐక్యత, సమైక్యత భావంతో ముందుకు నడిపించిన పలు అంశాల గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. విద్యార్థులు విద్యార్థులు వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని సూచించారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి సంతోష్ కుమార్, అధ్యాపకులు, బోధ నేతర సిబ్బంది మరియు విద్యార్థులు ఉన్నారు.

## అయ్యప్ప స్వాముల వీరి నిర్మాణానికి ఉప్పల వెంకటేష్ చేయూత



**కల్వకుర్తి అక్టోబర్ 31( ప్రజా జ్యోతి ):** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని కైలాసం గుట్ట వద్ద అయ్యప్ప స్వాములు వీరి నివాస స్థలం నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ను ఇటీవల అయ్యప్ప స్వామి వీరి నిర్మాణ కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. అయ్యప్ప స్వామి వీరి నివాస స్థలం నిర్మాణానికి సరిపడా సిమెంట్ అందజేస్తానని ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం ఉప్పల వెంకటేష్ మొదటి విడతగా 100 బ్యాగుల సిమెంటును బిఆర్ఎస్ యువ నాయకుడు దారమోని గణేష్ చేతుల మీదుగా అయ్యప్ప స్వామి వీరి నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి వీరి నిర్మాణ కమిటీ సభ్యులు కరాటే రవి సాగర్, ఎస్ఆర్ రవి, రాము గౌడ్, శివ, మహేష్, వీరేశ్, వినయ్, తదితరులు ఉన్నారు.

# భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలవాలి: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్










**గద్వాల అక్టోబర్ 31(ప్రజా జ్యోతి ప్రతినిధి):** దేశ సమగ్రతను కాపాడేందుకు అవిశ్రాంత కృషిచేసి ఉక్కుమనిషిగా పేరుగాంచిన దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని దేశ సమగ్రతను కాపాడుతూ,భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలవాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ పిలుపునిచ్చారు. దేశ తొలి ఉప ప్రధానిగా,కేంద్ర హోం శాఖ మంత్రిగా పనిచేసిన భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ,జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా గద్వాల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయం నుంచి రైల్వే ఫ్లైఓవర్, అంబేద్కర్ చౌరస్తా,కృష్ణవేణి చౌరస్తా మీదుగా పాత బస్టాండ్ వరకు జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,ఎస్పీ శ్రీనివాసరావు తో పాటు ఇతర అతిథులు,పెద్ద ఎత్తున విద్యార్థులు 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ వేదిక వద్ద కలెక్టర్ మాట్లాడుతూ, దేశ సార్వభౌమత్వాన్ని,ఐక్యతను కాపాడేందుకు రన్ ఫర్ యూనిటీ దోహదపడుతుందన్నారు. మన దేశంలో భిన్న మతాలు, జాతులు, వివిధ భాషలు మాట్లాడే ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు పలు రకాలుగా ఉన్నప్పటికీ వారి ఆచార, వ్యవహారాలను ప్రతి ఒక్కరూ గౌరవిస్తూనే అన్ని వర్గాల ప్రజలు ఐక్యమత్యంగా జీవిస్తున్నామన్నారు.మన దేశానికి స్వాతంత్రం వచ్చిన సందర్భంలో దేశవ్యాప్తంగా ఉన్న సంస్థానాలు భారత యూనియన్ లో కలిసేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చేశారన్నారు.ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగాలతో పోరాడి సాధించుకున్న ప్రజాస్వామ్య భారతదేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు.విద్యార్థులు మన దేశ గొప్పతనాన్ని తెలుసుకొని తమ భావి జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకొని,దేశ సమగ్రతను కాపాడేందుకు సామాజిక స్పృహను అలవర్చుకోవాలన్నారు.గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చేనాటికి వివిధ రాష్ట్రాలు, సంస్థానాలుగా విడిపోయి ఉండేవని, మన దేశాన్ని ఒక్కటిగా చేయాలనే దృఢ సంకల్పంతో సర్దార్ వల్లభాయ్ పటేల్ సంస్థానాదీసులను ఒప్పించి అన్ని సంస్థానాలను భారత యూనియన్ లో కలిసేలా చేశారన్నారు.ఆ మహనీయుని కృషి ఫలితంగానే నేడు మన దేశాన్ని ఒకే చిత్రపటంలో చూస్తున్నామని తెలిపారు.జాతీయ ఐక్యత దినోత్సవ స్ఫూర్తితో ప్రతి విద్యార్థి దేశ ప్రగతికి కృషి చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, మనిషి జీవితంలో ఎదగాలంటే దృఢ సంకల్పాన్ని అలవర్చుకోవాలని సర్దార్ వల్లభాయ్ పటేల్ నిరూపించారని పేర్కొన్నారు.దేశంలోని 560 సంస్థానాలను భారత యూనియన్లో విలీనం చేసేందుకు ఆయన తీసుకున్న చర్యల వల్లనే నేడు మన దేశం శాంతి, సౌభ్రాతృత్వాలతో విరాజిల్లుతోందన్నారు.ఆయన చేసిన సేవలు, ఉక్కు సంకల్పానికి గుర్తుగా 150 వ,జయంతిని పురస్కరించుకొని రన్ ఫర్ యూనిటీ నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.యువత,విద్యార్థులు కూడా పటేల్ ను స్ఫూర్తిగా తీసుకొని వారి జీవితంలో ఏదైనా సాధించాలంటే పటేల్ లాంటి సంకల్పంతో ముందుకు సాగాలని అన్నారు.అనంతరం ముఖ్య అతిథులు,కార్యక్రమానికి విచ్చేసిన వారందరితో పాటు విద్యార్థులచే ఐక్యత,డ్రగ్స్ నివారణ పై వేరువేరుగా ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, అదనపు ఎస్పీ శంకర్,డీఎస్పీ మొగిలయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, సిఐలు, ఎస్సైలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

– దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఐక్యతతో విజయం సాధించాలి – జిల్లా ఎస్పీ రావుల గిరిధర్





**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):** స్వతంత్ర భారత దేశంలో 562 సంస్థానాలను విలీనం చేసి అఖండ భారత దేశ నిర్మాణంలో కృషి చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిని కొనసాగిస్తూ దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనీ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మాజీ ఉప ప్రధాని, భారత దేశ హోం శాఖ మంత్రి స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి, అమర వీరుల సంస్మరణ వారోత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం ఉదయం వనపర్తి పట్టణంలోని బాలుర జూనియర్ కళాశాల మైదానం నుండి ఆర్డీఓ కార్యాలయ చౌరస్తా ద్వారా పాలిటెక్నిక్ మైదానం వరకు సాగిన సమైక్యత దినోత్సవం 2కిలోమీటర్ల పరుగును జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, జిల్లా అటవీ శాఖ అధికారి కె. అరవింద్ ప్రసాద్ రెడ్డి జెండా ఊపి రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వతంత్ర భారత దేశంలో 562 సంస్థానాలను విలీనం చేసి అఖండ భారత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిని కొనసాగిస్తూ దేశ అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటికి అనేక సంస్థానాలలో రాజులు స్వయం పాలన కొనసాగిస్తున్నారని, అందులో హైదరాబాద్ సంస్థానం సైతం ఒకటని గుర్తు చేశారు. భారత దేశం 4 ట్రిలియన్ డాలర్ల జి.డి.పి సాధించి అభివృద్ధి పథంలో కొనసాగుతుందని, 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం 2 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ సాధించేందుకు కృషి చేస్తుందన్నారు. యువత భిన్నత్వంలో ఏకత్వం సాధించి దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. యువత ఎక్కడ ఉన్నా ఏ దేశంలో ఉన్న దేశానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ యువత కుల మతాలకు అతీతంగా ఐక్యంగా ఉండి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలనీ పిలుపునిచ్చారు. భారత దేశానికి హోం శాఖ మంత్రిగా పని చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 562 సంస్థానాలను భారత దేశంలో విలీనం చేసి ఐక్యత సాధించారని గుర్తు చేశారు. ప్రజలు ఎవరికి వారు ప్రత్యేకం కాదని, దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఐక్యతతో ఉండి విజయం సాధించాలని, ఐక్యత లేకుండా విజయాన్ని సాధించలేమని చెప్పారు. ఆస్ట్రేలియాతో భారత మహిళా క్రికెట్ జట్టు సాధించిన చిరస్మరణీయమైన విజయాన్ని ఉదహరించారు. ఐక్యత వల్ల మాత్రమే విజయం సాధ్యమవుతుందని తెలియజేశారు. ప్రజలు సామాజిక బాధ్యతలు గుర్తెరగాలని, పారిశుధ్యం, పచ్చదనం విషయంలో తమ వంతు బాధ్యత వహించాలని సూచించారు. అనంతరం 2కె రన్ విజయవంతంగా పూర్తి చేసిన ప్రతి ఒక్కరికి కలెక్టర్, ఎస్పీ అభినందనలు తెలిపారు. అడిషనల్ ఎస్పీ ఎ ఆర్ వీరారెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, డి.ఎఫ్. ఒ కె. అరవింద్ ప్రసాద్ రెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వర రావు, వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ పి శ్రీనివాస్ గౌడ్, యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, క్రీడాకారులు, విద్యార్థులు, యువత రన్ లో పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశాలకు హాజరైన బాసు శ్యామల హనుమంతు నాయుడు



**గద్వాల (ప్రజా జ్యోతి) అక్టోబర్ 31:** గద్వాల జిల్లా కేంద్రంలో బసవన్న చౌరస్తా దగ్గర మాజీ గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ్ గట్టు మండలం మాచర్ల గ్రామంలో బేకరి మహేష్ చిన్నోనిపల్లి గ్రామంలో శ్రీనివాస్ గౌడ్ నూతన గృహప్రవేశాలకు హాజరై,బిఆర్ ఎస్ పార్టీ గద్వాల ఇంచార్జి బాసు హనుమతు నాయుడు పూజా కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం, బాసు శ్యామల హనుమంతు నాయుడు ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీచుపల్లి, వెంకటేష్ నాయుడు, మోనేష్, శేఖర్ నాయుడు, నూర్ పాషా, ఎస్.రాము నాయుడు, ముని చంద్ర గౌడ్, బాసు గోపాల్, శ్రీరాములు, మద్దిలేటి, రాజు నాయుడు, తిమ్మప్ప గౌడ్, సామెలు, గోవిందు,ప్రహ్లాద్,నాగప్ప గౌడ్, లక్ష్మన్న, నరసింహులు, తిమ్మప్ప, ఆంజనేయులు, రాజు, చాకలి శ్రీనివాసులు, వీరేష్, మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఆత్మకూరులో స్వర్గీయ ఇందిరా గాంధీకి నివాళులు



**ఆత్మకూరు, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) :** భారత ఉక్కు మహిళ తొలి మహిళ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు.

ఇందిరా గాంధీ వర్ధంతి దేశ ఐక్యత కోసం తన ప్రాణం అర్పించిన నాయకురాలు అని నాయకులు తెలిపారు. భారత దేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పణలు జరిగాయి. ఇందిరా గాంధీ భారత ఐక్యత, భద్రత కోసం నిరంతరం కృషి చేసిన ధైర్యవంతురాలని నాయకులు గుర్తుచేశారు. ఆమె తీసుకున్న దృఢనిర్ణయాలు దేశ అభివృద్ధికి దిశానిర్దేశం చేశాయని పేర్కొన్నారు. "దేశం కోసం త్యాగం చేసిన ఇనుప మహిళగా ఆమె పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది" అని కాంగ్రెస్ నేతలు తెలిపారు. రాష్ట్రాల వ్యాప్తంగా కూడా పార్టీ శ్రేణులు ర్యాలీలు, స్మారక సభలు నిర్వహించి ఆమెకు నివాళులు అర్పించారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు ఇందిరా గాంధీ జీవిత గాథపై ప్రసంగాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు బయ్య కుమారస్వామి, మండల వర్కింగ్ అధ్యక్షులు పరికీరాల వాసు, బరుపట్ల కిరీటి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జయపాల్ రెడ్డి, మాజీ ప్యాక్స్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, గ్రామ ప్రధాన కార్యదర్శి అలువాల రవి, మండల కార్యదర్శులు మంతుర్తి రవి, వడ్డేపల్లి ప్రసాద్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎర్ర శివారెడ్డి, ఓబిసి కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజు, సీనియర్ నాయకులు ఉప్పల సుదర్శన్, సంగే మహేందర్, జన్ను సాంబయ్య, మనగాని తిరుపతి, కోల రంపాల్, గంగినేని సతీష్, ఇంద్రారెడ్డి, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భద్రకాళీ అమ్మవారిని దర్శించిన ఎంపీ పోరిక బలరాం నాయక్, దర్శకుడు సందీప్ రెడ్డి వంగ







**హనుమకొండ అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) :** చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని ఈ రోజు ఉదయం పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రముఖ తెలుగు సినీ దర్శకుడు వంగ సందీప్ రెడ్డి కూడా అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, మయూరి రామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం సందీప్ రెడ్డికి భద్రకాళీ శేష మహాదాశీర్వచనం నిర్వహించి, అమ్మవారి చిత్రపటాన్ని, శేష వస్త్రాలను, ప్రసాదములను అందజేశారు. సాయంత్రం కార్తీక దీపోత్సవం సందర్భంగా భక్తులు భక్తి శ్రద్ధలతో దీపారాధన నిర్వహించగా, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఆకట్టుకున్నాయి. దేవస్థానానికి విచ్చేసిన ముత్తైదువులకు వాయినాలు అందజేశారు అని దేవస్థానం కార్య నిర్వహణాధికారి సహాయ కమిషనర్ రామల సునీత తెలిపారు.

## భీఆర్ఎస్ పార్టీలో చేరిక



**మహాముత్తారం, అక్టోబర్ 31 ప్రజాజ్యోతి :** యమన్ పల్లి గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పిలమరి సంపత్ శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కండువా కప్పి సంపత్‌ను భీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులు అధైర్యపడొద్దు

### -ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేకల రవికుమార్



**రేగొండ ప్రజాజ్యోతి అక్టోబర్ 31 :** అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతన్నలు అధైర్య పడద్దని కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేకల రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.రెండు రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొంతా తుఫాన్ రావడంతో పత్తి పంటలు, వరి పంటలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలో ఎక్కడైనా పంటలు నష్టపోయిన రైతులు అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. నష్టపోయిన రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా కల్పించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రైతులకు అండగా ఉంటారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని గుర్తు చేశారు,ప్రజా ప్రభుత్వంలో రైతులకు న్యాయం జరుగుతుందని ఆయన వెల్లడించారు.

# మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలకు ఎకరానికి 50వేల చొప్పున పంట నష్టపరిహారం చెల్లించాలి

- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బానోతు
- సారంగపాణి డిమాండ్





**నల్లబెల్లి /అక్టోబర్ 31(ప్రజాజ్యోతి) :** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం నల్లబెల్లి మండలంలో మొంథా తుఫాన్ కారణంగా రైతుల పంట నష్టాలను బీఆర్ఎస్ మండల బృందం పరిశీలించింది. మండలంలోని ధర్మరావుపల్లి, రంగాపూర్, మామిండ్ల వీరయ్యపల్లి, బోల్లోనిపల్లి, నాగరాజుపల్లి, రేలుకుంట, ముచింపులతండ గ్రామాల్లో వరి, పత్తి, మిర్చి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డా.బానోతు సారంగపాణి మాట్లాడుతూ, అకాల వర్షాలు రైతులను తీవ్రంగా దెబ్బ తీశాయని, వారి పెట్టుబడి మొత్తం నష్టమైందని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే వ్యవసాయ, రెవిన్యూ అధికారులను క్షేత్ర స్థాయిలో పంపించి పంట నష్టం అంచనా వేయాలని, ప్రతి రైతుకు ఎకరానికి 50,000 రూపాయల పంట నష్ట పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.గతంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కృషితో ఎకరానికి 10 వేల రూపాయల పంట నష్టం పరిహారం రైతులకు అందించినట్లు ఆయన గుర్తుచేశారు. ఈ పంటల పరిశీలన కార్యక్ర మంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, క్లస్టర్ భాద్యులు గందే శ్రీనివాస్ గుప్తా, మామిండ్ల మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు తోటకూరి లచ్చమ్మ, ఊరటి అమరేందర్, పోలు దాసరి రమేష్, గాదె కుమార్ స్వామి, మాజీ ఎంపీటీసీలు పాలెపు రవీందర్ రావు, గుగులోతు సారయ్య, ఎలబోయిన రాంబాబు, గోనె శ్రీదేవి, గ్రామ పార్టీ అధ్యక్షులు గోట్టుకుల బుచ్చి రెడ్డి, ముత్యాల సాంబయ్య, తోటకూరి మనోహర్, నాయకులు అనంతరెడ్డి, కిశోర్, మధు, రైతులు పాల్గొన్నారు.

# సర్ధార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటీ



జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ







**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ గ్రౌండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే,జెండా ఊపి 2కె రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రత కోసం సర్దార్ వల్లభభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమైందని ఆయన ఆలోచనలు, స్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకాలని రన్ ఫర్ యూనిటీ' వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెరుగుతుందని ఆయన అన్నారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, మాట్లాడుతూ భారతదేశపు ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకోవడం మనందరికీ గౌరవకరమని ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసు కుని దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలనీ సమైక్యతా భావాన్ని పెంపొందించాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డి.ఎస్.పి సంపత్ రావు, సీఐలు మరియు పోలీసు సిబ్బంది, విద్యార్థులు, యువతి యువకులు పాల్గొన్నారు.

# మంగపేట పోలీస్ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం



**మంగపేట, అక్టోబర్ 31 ప్రజాజ్యోతి :** భారత దేశా నికి మొదటి ఉప ప్రధాని, హోం శాఖ మంత్రిగా సేవ లందించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయం తిని పురస్కరించుకుని మంగపేట ఎస్.ఐ టివిఆర్ సూరి ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ ప్రోగ్రాం నిర్వ హించారు. ఈ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమానికి మం డలానికి చెందిన 200 మంది యువత పాల్గొని బోడ్రాయి సెంటర్ నుండి పాత బస్టాండ్ మీదుగా సుమారు 2 కి.మీ పరిగెత్తారు. అనంతరం ఎస్.ఐ టివిఆర్ సూరి మాట్లాడుతూ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు, ఆటక్ నుండి కటక్ వరకు వున్న చిన్న రాజ్యాలను భారతదేశం దేశంలో కలపడానికి విశేష మైన కృషి చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన ధైర్యం, రాజకీయ చాణక్యం, స్థిరమైన సంకల్పం వల్లనే భారత యూనియన్‌లో చిన్న చిన్న రాజ్యాలన్నీ కలప గలిగి మహోన్నత వ్యక్తి భారత ప్రజల గుండెల్లో ఎప్ప టికీ నిలిచి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీ సులు, యువకులు, యువజన సంఘాలు పాల్గొన్నారు.

## మెడిసిన్ విద్యార్థిని అభినందన తక్కళ్లపహాడ్ గ్రామస్తులు



**దామెర, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) :** ఇటీవల వెలువడిన ఎంబిబిఎస్ ప్రవేశ ఫలితాల్లో మెడిసిన్ సీటు సాధించిన విద్యార్థిని గ్రామస్తులు అభినందించి సన్మానించారు. హనుమకొండ జిల్లా దామెర మండలం తక్కళ్లపహాడ్ గ్రామానికి చెందిన దాడి విక్రమ్ హైదరాబాద్ లోని నోవా కాలేజీలో కన్వీనర్ కోటాలో సీటు సాధించాడు. ఈ సందర్భంగా శుక్రవారం మాజీ సర్పంచ్ బింగి రాజేందర్ ఆధ్వర్యంలో స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మన్నెం ప్రకాష్ రెడ్డి, సింగిల్ విండో మాజీ ఛైర్మెన్ గుడిపాటి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ కార్యాలయం లో సిబ్బందిగా పనిచేస్తూ ఎంబిబిఎస్ లాంటి ఉన్నత చదువుకు కృషి చేసిన తండ్రి దాడి కుమారస్వామి – అరుణ దంపతులను అభినంధించారు. విద్యార్థి విక్రమ్ కష్టపడి చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు కొత్తపెల్లి బిక్షపతి, గోగ్గుర రాజ్ కుమార్, ఎలుగోయ ఇంద్రయ్య, దాడి విజేందర్, దాడి మహేందర్, పైండ్ల బిక్షపతి, మామిడిచట్టి శ్రీనివాస్, సారా మనేష్, బొడ్డు రాజయ్య, బొడ్డు కుమారస్వామి, గోగ్గురా మనోహర్, దాడి బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయాలు

### – నివాళులు అర్పించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి



**పరకాల, అక్టోబర్ 31, (ప్రజా జ్యోతి) :** శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు భారత ఉక్కు మహిళ, భారతదేశ మొట్టమొదటి మహిళ ప్రధాని, భారతరత్న ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ఐక్యత, సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అర్పించిన మహానేత ఇందిరా గాంధీ సేవలను స్మరించుకున్నారు. ఆమె చూపిన మార్గదర్శనం ఇప్పటికీ దేశ ప్రజలకు ప్రేరణగా నిలుస్తోందని అన్నారు. సమాజంలో సమానత్వం, మహిళా సాధికారతకు మార్గదర్శకురాలిగా నిలిచారు అని,దేశ ప్రజల హక్కుల కోసం చివరి వరకూ పోరాడిన నాయకురాలు ఇందిరా గాంధీ అన్నారు.



## ద్విచక్ర వాహనంను ఢీకొట్టిన కారు

**పరకాల, అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణంలోని శుక్రవారం ఎం.ఆర్.రెడ్డి కాలేజీ ప్రాంతంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం చెన్నాపూర్ రూపరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పంచగిరి విజేందర్ దంపతులు పరకాలలో ఒక వివాహ కార్యక్రమానికి ద్విచక్ర వాహనం మీద వస్తున్న క్రమంలో ఎం.ఆర్.రెడ్డి కాలేజ్ దగ్గర అతివేగంగా కారు వచ్చి ఢీకొనడంతో ద్విచక్ర పై ఉన్న దంపతులకు గాయాలు కాగా హాస్పిటల్ కు తరలించడం జరిగింది. పూర్తి సమాచారం తెలవాల్సి ఉంది.

## బ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో డా. మడికొండ శ్రీను

### – కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలిపిన మడికొండ శ్రీను



**పరకాల, అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి) :** జూబ్లీహిల్స్ ఉప–ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరచిన ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుకోసం, రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ నేతృత్వంలో టీపీసీసీ ఎస్ సి సెల్ రాష్ట్ర కమిటీ పక్షాన ఎన్నికల ప్రచారం సోమాజిగూడ డివిజన్ ఏరియాలో ఎన్నికల కో–ఆర్డినేటర్ డాక్టర్ మడికొండ శీనును నియామకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రచార భాద్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్, టీపీసీసీ ఎస్సీ సెల్ మరియు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం, పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, టీపీసీసీ మాజీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా నల్లబెల్లిలో కాంగ్రెస్ నాయకుల ఘన నివాళి



**నల్లబెల్లి/ అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) :** భారత దేశ చరిత్రలో తొలి మహిళా ప్రధానమంత్రిగా సేవలందించిన భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నల్లబెల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు .ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి నాయకత్వం వహించారు. కార్యక్రమంలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఆమె సేవలు, త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, ఇందిరాగాంధీ దూరదృష్టి, కఠిన నాయకత్వం దేశ నిర్మాణంలో చేసిన కృషి ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆమె స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ ప్రజాసేవ మార్గంలో నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పెంతల కొమరారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జెట్టి రామ్మూర్తి, మాజీ సొసైటీ డైరెక్టర్ చిట్యాల ఉపేందర్ రెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షులు జంగిలి మోహన్, మందాటి శ్రీనివాస రెడ్డి, బండారి రమేష్, ఒళ్ళే పైడి, నాయకులు కోడెం బిక్షపతి, దూలపెల్లి రవీందర్ రావు, మూడు స్వామి, అంగోతు రఘు, మచ్చిక మహేష్, కొనుకటి రమేష్, కొడిపాక పోశలు, శ్రీరాముల కోటి, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు బోట్ల సారయ్య, గద్దల సురేష్, బత్తిని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలతో తడిసిన పంటలను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి

### – మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్



**నర్సంపేట/ అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) :** వర్షాలతో తడిసిన పంటలను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రైతాంగ సమస్యలపై తీవ్ర స్థాయిలో ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి సహాయ చర్యలు చేపట్టకుండా వారిని నట్టేట ముంచే పరిస్థితిని సృష్టిస్తోందని ఆయన విమర్శించారు. రైతులు ఆరు నెలల పాటు కష్టపడి పండించిన పంటలు వర్షం కారణంగా మార్కెట్లలో నీళ్లపాలై, మొలకెత్తుతున్న దుస్థితి నెలకొన్నదని ఆయన తెలిపారు.రాష్ట్రంలోని కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనా, పూర్తిగా ఎండిన ధాన్యం వర్షానికి తడిసి నాశనమవుతున్నదని వ్యాఖ్యానించారు. మొక్కజొన్న కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఏ ఒక్కచోటా కొనుగోలు జరగలేదని తెలిపారు.తేమ శాతం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని, తడిసిన మొక్కజొన్న, పత్తి, వరి ధాన్యాలను ప్రభుత్వం వెంటనే ప్రతి క్వింటాకు సరైన ధరతో కొనుగోలు చేయాలని పెద్ది సుదర్శన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన వేడుకలు



**భూపాలపల్లి టౌన్, ప్రజాజ్యోతి, అక్టోబర్ 31 :** కేంద్ర ప్రభుత్వం మేరా యువ భారత్ వరంగల్ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ మరియు సూపర్డెంట్ బానోతు దేవిలాల్ వారి ఆదేశాల మేరకు ఈరోజు ఈరోజు సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో వేడుకలు జరుపుకోవడం జరిగింది ఈ యొక్క ప్రోగ్రాం కి ముఖ్యఅతిథిగా మేరా భారత్ వాలంటీర్ వెల్దండ సురేష్ మరియు ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీమతి చంద్రకళ గారు మరియు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ లుక్సానా మహమ్మద్ గారు మాట్లాడుతూ ఈరోజు జాతీయ ఐక్యత దినోత్సవం గా మరియు రాష్ట్రీయ ఏక్తా దివాసుగా నిర్వహిస్తున్న సందర్భంగా భారతదేశాన్ని ఏకీకృతం చేయడంలో ఆయన ముఖ్య పాత్ర పోషించిన, గుర్తుగా ఆయన వారసత్వాన్ని గౌరవించడానికి కేంద్ర ప్రభుత్వం ఈ పేరు పెట్టినది మరియు అతడు భారత దేశ ఉక్కుమనిషిగా బిరుదు పొందినాడు మరియు అతడు భారత దేశ ఉప ప్రధాని మొట్టమొదటి ఉప ప్రధానిగా మరియు హోం మంత్రిగా పనిచేసి ఎన్నో సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో కీలకపాత్ర పోషించినటువంటి సర్దార్ వల్లభాయ్ పటేల్ను ఈరోజు గుర్తు చేసుకుంటూ ఆయన యొక్క చిత్రపటానికి పూలమాలవేసి విద్యార్థినీ విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేసుకుంటూ ఘనంగా వేడుకలు జరుపుకోవడం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా ఇన్చార్జి ప్రిన్సిపల్ చంద్రకళ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ లుక్సానా మహమ్మద్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కవిత డాక్టర్ కత్యా డాక్టర్ ఎం హైమావతి టి శ్రీధర్ ఎన్ రామచంద్రన్ దేవేందర్ హనుమ శ్రీనివాసు మరియు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలో మహదేవపూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. బస్టాండ్ ప్రాంగణం నుండి డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ వరకు రన్ ఫర్ యూనిటీ, టూ కే రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహదేవ్పూర్ సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై పవన్ కుమార్, పోలీస్ సిబ్బంది,పలువురు రాజకీయ నాయకులు యువత పాల్గొన్నారు.

## కార్మికుల పక్షాన ఏఐటీయూసీ పోరాటం

**తుంగతుర్తి, అక్టోబర్ 31,(ప్రజా జ్యోతి):** కార్మికుల పక్షాన ఏఐటీయూసీ పోరాటాలు చేస్తుందని ఆ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజారాం నాయక్ అన్నారు. శుక్రవారం



మండల కేంద్రంలోని సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు బొంకూరి శ్యాంసుందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని, లేబర్ చట్టాలను నాలుగు కోడులుగా మారుస్తూ కార్మికుల హక్కులను కొల్లగొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. కార్మికులకు పని భద్రత కల్పించాలని, 60 సంవత్సరాల వారికి పెన్షన్ సదుపాయం కల్పించాలన్నారు. అనంతరం ఏఐటీయూసీ జెండాను హమాలీ యూనియన్ అధ్యక్షుడు బొంకూరి ఎల్లయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కోట రామస్వామి, హమాలీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## సన్నధాన్ని కొనుగోలు కేంద్రాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలి

### వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి

**తుంగతుర్తి, అక్టోబర్ 31,(ప్రజా జ్యోతి):** రైతు సంక్షేమం దిశగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన కొనసాగుతుందని,రైతుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం



కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో బిల్వ సాయి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్నరకం దాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ దయానంద,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. సేకరించిన ధాన్యాన్ని సంబంధిత రైస్ మిల్లులకు వెంటవెంటనే చేరవేయాలన్నారు. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా నేరుగా ఐకెపి కేంద్రాల్లో దాన్యం విక్రయించి ప్రభుత్వం ఇస్తున్న ఏ గ్రేడ్ కు రూ.2389, బి గ్రేడ్ కు2369 మద్దతు ధరతో పాటు సన్న రకానికి రూ.500 రూపాయల బోనస్ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ సగ్గం నరసయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి, పశువుల అశోక్ యాదవ్, భాష బోయిన వెంకన్న, మూరగుండ్ల ముత్తయ్య, చంటి వెంకన్న,రచ్చ నవీన్, ఐకెపి నిర్వాహకుడు సన్నాయిల శశిధర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ కొరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం కార్యనిర్వాహణ అధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కమిషనర్ హైదరాబాద్ ఉత్తర్వులు ఆర్ .సి. ఎఫ్. ఎస్ 15269 అక్టోబర్ 14 2025 ప్రకారం నేటి నుండి 20 రోజుల్లో దరఖాస్తులు సహాయ కమిషనర్ కార్యాలయం బిఎస్ఎన్ఎల్ బిల్డింగ్ నల్గొండ నందు స్వీకరించబడునని తెలిపారు.

## కస్తాల గ్రామం లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం

**చండూరు అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)** చండూరు మండల రైతు సేవా సహకార సంఘం చండూరు ఆద్వర్యంలో కస్తాల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఆర్ డి ఓ శ్రీదేవి , రైతు



సేవా సహకార సంఘం అధ్యక్షులు డి.సి.సి.బి డైరెక్టర్ కోడి సుష్మా వెంకన్న ప్రారంభోత్సవం చేయనైనది. రైతులు తమ యొక్క వడ్లను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర గ్రేడ్ – ఏ కు 2389/– మరియు గ్రేడ్ – బి కు 2369/– రూపాయలు మండల కేంద్రం లోని రైతులు తమ వడ్లను దళారులకు అమ్మి మోసపోవద్దు. ప్రభ్యుత్వం తెలిపిన నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ మద్దతు ధర పొందగలరు . రైతులు వడ్లను కేంద్రానికి తీసుకవచ్చేటప్పుడు రైతు ఆధార్ కార్డు,బ్యాంక్ పాసు పుస్తకం,భూమి పాసుపుస్తకాలు ఒకే రైతువి కేంద్రం లో సమర్పించగలరు . తేమ 17% లోపు ఉండేలా చూసుకోవాలని రైతులకు సూచించారు . రైతులు తమ ఆధార్ కార్డు కి ఫోన్ నెంబర్ తప్పకుండా లింక్ చేసుకొని ఉండాలి . రైతులు తమ పంట నమోదు వరి అని ఉన్నదో లేదో తమ ఏ ఈ ఓ దగ్గర సరిచూసుకోగలరు .ఇట్టి అవకాశాన్ని మండల రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు .ఇట్టి కార్యక్రమము లో యం పి డి ఓ యాదగిరి ,యం ఆర్ ఓ చంద్రశేఖర్ , ఏ ఓ చంద్రిక ఏ ఈ ఓ భార్గవి సంఘ డైరెక్టర్లు కట్ట భిక్షం,బోడ ఆంజనేయులు,డోలె నర్సాజీ,అచ్చిన శ్రీనివాసులు,చెరుపల్లి ఆంజనేయులు,సంఘ సెక్రటరీ పాల్వాయి అమరేందర్ రెడ్డి సిబ్బంది రైతులు మరియు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల వేధింపులతో వివాహిత మహిళ ఆత్మహత్య

### తుంగతుర్తి ఎస్ఐ వేధింపులే కారణం.. మృతురాలి భర్త, కుటుంబ సభ్యుల ఆరోపణ

**తుంగతుర్తి, అక్టోబర్, 31(ప్రజా జ్యోతి):** దొంగతనం చేసిందనే నెపంతో తన భార్య అగు రామన బోయిన సోమ నరసమ్మ (50) ను ప్రతిరోజు పోలీస్ స్టేషన్ కు పిలిపించి వేధింపులకు గురి చేయడంతో వేధింపులు తాళలేక తన భార్య గురువారం రాత్రి ఆత్మహత్య చేసుకుందని వెంపటి గ్రామానికి చెందిన మృతురాలి భర్త రామన బోయిన సోమయ్య తెలిపారు. ఇట్టి ఆత్మహత్యకు స్థానిక ఎస్సై క్రాంతి కుమార్ తో పాటు గ్రామానికి చెందిన పలువురు పెద్దమనుషులు కారణమని తెలిపారు. ఈ మేరకు వారి మీద చట్టరీత్యా చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం పోలీస్ స్టేషన్ లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన భార్య



ఆత్మహత్యకు ప్రధాన కారణం ఎస్సై వేధింపులే కారణమని తెలిపాడు. తన సోదరుడైన మల్లయ్య ఇంట్లో తన భార్య బంగారం దొంగతనం చేసిందని తన భార్యను గత రెండు రోజులుగా స్టేషన్ కు పిలిపించి బలవంతంగా ఒప్పుకోవాలని వేధించినట్లు తెలిపారు. గత 15 రోజుల క్రితం తన భార్య సోమ నర్సమ్మ (50) బావ మల్లయ్య ఇంటిలో బంగారం పోయిందనే నెపంతో సోమ నర్సమ్మ పై



తుంగతుర్తి పోలీస్ స్టేషన్లో తన అన్న మల్లయ్య ఫిర్యాదు చేశారని తెలిపారు. దీంతో వెంపటి, తుంగతుర్తి గ్రామానికి చెందిన కొంతమంది పెద్దమనుషులు, తన అన్న మల్లయ్య కలిసి పోలీస్ స్టేషన్ కి వెళ్లి తన భార్యపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పలుమార్లు ఫిర్యాదు చేయగా పోలీసులు, తన భార్యను స్టేషన్ కు తీసుకువచ్చి ఉదయం నుండి రాత్రి 8 గంటల వరకు తుంగతుర్తి పోలీస్ స్టేషన్ లో ఇంటికి పంపకుండా ఉంచినట్లు తెలిపారు . ఎస్సై క్రాంతికుమార్ కనీసం మహిల అని కూడా చూడకుండా, వేధింపులకు గురిచేసి, నిన్ను జైలుకు పంపుతాం, నీవే దొంగతనం చేసినట్లు ఒప్పుకోవాలని నీ ఫింగర్ ప్రింట్స్ ఉన్నాయని కుటుంబ సభ్యులను బెదిరింపులకు గురిచేశారని ఆరోపించారు. దీనితో తీవ్ర ఆవేదనకు గురైన తన భార్య రాత్రికి రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. తన భార్య మృతికి కారణమైన ఎస్సై తో పాటు గ్రామానికి చెందిన పెద్దమనుషులపై చట్టరీత్య చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరారు.

## భారతావనికి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

### ఉక్కు సంకల్పంతో దేశాన్ని ఐక్యం చేసిన ఉక్కుమనిషి పటేల్: ఎంపీడీవో

### దేశ సమగ్రతకు విశేష కృషిచేసిన దార్శనికుడు సర్దార్: సిఐ

### సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితోనే ప్రశాంతంగా ఉంటున్నాం: ఎస్సై

### దేశాన్ని ఏకతాటిపై నిలిపిన దిశాలి సర్దార్ వల్లభాయ్ పటేల్: కాంచాని కృష్ణమూర్తి

**మునగాల, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):** దేశ సమైక్యతకు పాటుబడిన ఉక్కుమనిషి భారతరత్న అవార్డు గ్రహీత సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి(అక్టోబర్ 31)ని పురస్కరించుకొనిఆయన చేసిన సేవలను




స్మరించుకుంటూ 'రాష్ట్రీయ ఏకతా దివస్' (జాతీయ ఐక్యతా దినోత్సవం) ను శుక్రవారం మనగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ మాట్లాడుతూ దేశ సమగ్రత కోసం పాటుపడిన మహనీయుడని, ఉక్కు సంకల్పంతో దేశాన్ని ఐక్యం చేసిన ఉక్కుమనిషి అని, భారతదేశ తొలి ప్రధాని, ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, రాజనీతిజ్ఞుడు, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన స్మృతికి ఘనంగా నివాళు లర్పిస్తున్నారన్నారు. మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ తొలి హోం మంత్రిగా చేసిన వ్యక్తి అని, దేశాన్ని ఐక్యం చేసి మనలో సమైక్య స్ఫూర్తినీ నింపిన ఉక్కుమనిషి అని, ఆ మహనీయుడు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన లేకపోతే మన భారతదేశం కాశ్మీర్, పాకిస్తాన్ లాగా అనునిత్యం కొట్టుకునే పరిస్థితిలోనే ఉండే వాళ్లమని ఆయన అన్నారు.అదేవిధంగా న్యూ ప్రజ్ఞా విద్యా సంస్థల కరస్పాండెంట్ కాంచాని కృష్ణమూర్తి మాట్లాడుతూ దాదాపు 565 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసిన నవభారత నిర్మాత సర్దార్ వల్లభాయ్ పటేల్ అని,




సంస్థానాలను భారత దేశంలో విలీనం చేసిన దార్శనికుడు అని, దేశ అభివృద్ధికి పునాది వేసిన శక్తివంతమైన నాయకుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, ఆయన త్యాగం, సేవాస్ఫూర్తి మన దేశానికి ఎల్లప్పుడూ ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల ఎస్సై బి.ప్రవీణ్ కుమార్, రేపాల గ్రామపంచాయతీ కార్యదర్శి బ్రహ్మారెడ్డి,సామాజిక కార్యకర్త గంధం సైదులు, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, విద్యార్థిని విద్యార్థులు, యువకులు, పోలీస్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం

**నాగార్జునసాగర్ అక్టోబర్ 31 ప్రజా జ్యోతి** జాతీయ సమైక్యతా దినోత్సవం,సర్దార్




వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా నాగార్జునసాగర్ పట్టణ పోలీసులు రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు,దశుక్రవారం నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో జాతీయ ఐక్యత దినోత్సవం,సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నాగార్జునసాగర్ సర్కిల్ సీఐ శీను నాయక్ ఆధ్వర్యంలో రన్ పర్ యూనిటి కార్యక్రమాన్ని నిర్వహించారు ముందుగా నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్యతో కలిసి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు,అనంతరం ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని పట్టణ ఎస్ఐ,పోలీస్ సిబ్బంది,గురుకుల కళాశాల ప్రిన్సిపల్ మాధవి లత,పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్ పట్టణ ప్రజలు,కళాశాల విద్యార్థులతో,బీసీ గురుకుల కళాశాల నుంచి పర్యాటక అతిధి గృహం విజయ విహార్ వరకు రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ




సందర్భంగా సిఐ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించి,550 కి పైగా సంస్థానాలను భారత దేశంలో విలీనం చేయుటకు దృడ సంకల్పంతో ఏలాంటి వత్తిడికి లొంగకుండా కీలక పాత్ర పోషించిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయి పటేల్ అన్నారు.అనంతరం పట్టణ ఎస్ఐ మాట్లాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా మనందరం ఆయన ఆశయాలను గుర్తు చేసుకుంటూ దేశ సమగ్రత,ఐక్యత దేశ భక్తితో కలిసి ఉంటూ దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పట్టణ ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 2కె రన్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ

**నల్లగొండ అక్టోబర్ 31(ప్రజా జ్యోతి ):** జాతీయ ఐక్యత దినోత్సవం ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ 150 వ జయంతి సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ పర్ యూనిటీ కార్యక్రమంలో బాగంగా 2 కె రన్ కార్యక్రమం పట్టణ కేంద్రంలోని యన్.జి కళాశాల నుంచి క్లాక్ టవర్ వరకు జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జెండా ఊపి ప్రారంభించి, పోలీస్ అధికారులు, సిబ్బంది,స్థానిక యువత, విద్యార్థిని విద్యార్థులు,ఇతర అధికారులు దాదాపు 500 మందితో కలిసి దేశ సమైక్యతను ప్రతిబింబించేలా ఉత్సాహంగా ఈ పరుగులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సర్దార్ పటేల్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడుతూ.. భారత దేశ స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించి, 550 కి పైగా సంస్థానాలను భారత దేశంలో విలీనం చేయుటకు దృడ సంకల్పంతో ఏలాంటి వత్తిడికి లొంగకుండా కీలక పాత్ర పోషించిన గొప్ప వ్యక్తి సర్దార్



వల్లభాయి పటేల్ అన్నారు. అతని 150 వ జయంతి సందర్భంగా మనందరం ఆయన ఆశయాలను గుర్తు చేసుకుంటూ దేశ సమగ్రత, ఐక్యత దేశ భక్తితో కలిసి ఉంటూ దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.అనంతరం జాతీయ ఐక్యత దినోత్సవ ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్,నల్లగొండ డిఎస్పి శివరాంరెడ్డి, ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు, సిఐలు రాజశేఖర్ రెడ్డి,మహా లక్ష్మయ్య, జితేందర్ రెడ్డి, శ్రీను నాయక్,రఘువీర్ రెడ్డి ఆర్ ఐ లు సంతోష్, శ్రీను,సూరప్ప నాయుడు, హరిబాబు ఎస్సైలు సైదులు, గోపాల్ రావు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కుమనిషి ఆశయాలతో రన్ ఫర్ యూనిటీ: ఎస్సై తేజం రెడ్డి

**గుండాల అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) :** జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని గుండాల మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ






కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు మండల ఎస్సై తేజం రెడ్డి జెండా ఊపి శ్రీకారం చుట్టారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు యువతతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు దాదాపు 200 మంది పాల్గొని దేశ ఐక్యతను ప్రతిబింబించేలా ఉత్సాహంగా పరిగెత్తారు ఈ సందర్భంగా ఎస్ఐ తేజం రెడ్డి సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ.. సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత దేశ సమగ్రతకు ప్రతీక స్వతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించి 550 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసిన ఉక్కుమనిషి ఆయన దృఢ సంకల్పం దేశభక్తి మనందరికీ స్ఫూర్తి దేశ ఐక్యతను కాపాడుతూ ఆయన ఆశయాల దిశగా మనందరం కృషి చేయాలని అన్నారు అనంతరం జాతీయ ఐక్యత దినోత్సవం ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాము,వైస్ ప్రిన్సిపల్ రమేష్,రమేష్, సోమయ్య, పృథ్వి,రాజేందర్,సురేష్,పిటి మహేష్,దశరథ, పోలీస్ సిబ్బంది ప్రశాంత్ గౌడ్, సైదులు గౌడ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

### 200 మందితో పౌరులతో రన్ ఫర్ యూనిటీ

**మఠంపల్లి అక్టోబర్ 31(ప్రజాజ్యోతి):** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలులో భాగంగా జాతీయ సమైక్యత దినోత్సవం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా మఠంపల్లి పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భారత్ పెట్రోలియం బంక్ దగ్గరనుంచి జాన్ పహాడ్ రోడ్ లో ఉన్నటువంటి ప్రభుత్వ మోడల్ స్కూల్ వరకు నిర్వహించిన 2 కె రన్ కార్యక్రమం





ఎస్సై పెద్దపంగు బాబు ఆధ్వర్యంలో 200 మందికి పైగా స్థానిక పౌరులు, విద్యార్థులు యువత పాల్గొన్నారు.దేశ ఐక్యత,దేశ సమగ్రత, దేశ అంతర్గత భద్రత కోసం ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు సంకల్పంతో భారతదేశాన్ని ఏకీకృతం చేశారు.యువత విద్యార్థులు చెడు అలవాటులకు దూరంగా ఉంటూ దృఢమైన,ఐకమత్యమైన భారతదేశ నిర్మాణంలో బాగస్వామ్యమై మహానుభావులకు ఘన నివాళులు అర్పించినారు.భారతీయ సంస్కృతి సర్వమత సమ్మేళనం కుల మత ప్రాంతీయ భేదాలు ఎప్పటికీ మన మధ్య రావద్దని మనమంతా ఒక్కటే మనమంతా భారతీయులం అని,ఈ విషయాన్ని ఎప్పటికీ మరవద్దు అని ఎస్సై పెద్దపంగు బాబు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వారితో పాటుగా పోలీస్ స్టేషన్ సిబ్బంది గుండు అంజయ్య గౌడ్,ఎరగాని రామయ్య గౌడ్,ముతినేని కృష్ణ,రామాంజనేయులు,పంగ రవి,వివేక్, లక్ష్మణ్, రవీందర్,లింగరాజు,సైదులు మరియు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పదవి విరమణ చేసిన పోలీస్ సిబ్బందికి సన్మానం



నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 31 (ప్రజా జ్యోతి) నిజామాబాద్ పోలీస్ శాఖలో అక్టోబర్ 31న పదవీ విరమణ చేసిన పోలీస్ సిబ్బందికి వీడ్కోలు సన్మానం కార్యక్రమం నిర్వహించారు. సర్వీస్ పూర్తిచేసిన జి.వెంకటయ్య, సి.ఐ, ఎన్.ఐ.బి, నిజామాబాద్. పోలీస్ శాఖలో 43 సం: సర్వీసు పూర్తి చేసి సందర్భంగా శుక్రవారం పదవి విరమణ వీడ్కోలు కార్యాక్రమం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వ హించడం జరిగింది. వీరికి శాలువలతో సత్కరించి" పదవి విరమణ శుభాకాంక్షలు సర్టిఫికేటు( జ్ఞాపికల ) తో ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో ఎంతో పనివత్తిడితో విధులు నిర్వహించి ఎలాంటి రిమార్కు లేకుండాపదవి విరమణ చేయడం ఎంతో గోప్పవిషయమని, ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికిపదవి విరమణ తప్పక ఉంటుందని, పదవి విరమణ అనంతరము మీరు పోలీస్ డిపార్ట్ మెంటు కు చేసిన సేవలు ఎంతో ఘనసీయమని మీకు ఎలాంటి అవసరం వచ్చిన ఎల్లవేళలసహయపడుతామని, మీరు మీ కుటుంబ సభ్యులుఅయురారోగ్యాలతో ఉండాలని, మీ పిల్లల భవిష్యత్తుభాగుండాలని ఆకాంక్షించారు. ఈ వీడ్కోలు సందర్భంగా అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, రిజర్వు ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్, తిరుపతి ఆఫీస్ సూపరింటెండెంట్స్ శంకర్, బషీర్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు షకిల్ పాషా వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి





నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 31 (ప్రజా జ్యోతి) మాక్లూర్ మండలంలోని మామిడి పల్లి లోగల వంజరి కల్యాణ మండపంలో ఎమ్మెల్యే సిబ్బంది వినయ్ వివాహానికి అలాగే డిచ్ పల్లి మండల కేంద్రంలో కె ఎన్ ఆర్ గార్డెన్ లో కేసారం గ్రామానికి చెందిన తూర్పు సాయరెడ్డి కూతురుల వివాహానికి హాజరై, నూతన దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. నూతన దాంపత్యం జీవితం సుఖ సంతోషాలతో కొనసాగాలని ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట ఎ ఎం సి చైర్మన్ ముప్పా గంగారెడ్డి, మునిపల్లి సాయరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, నిజామాబాద్ రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, రవి, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఆంగ్ల విభాగంలో ఉప్పు సునీతాదేవికి డాక్టరేట్ ప్రధానం





నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 31 (ప్రజా జ్యోతి) డిచ్పల్లి తెలంగాణ విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగంలో ప్రొఫెసర్ సవీన్ పర్యవేక్షణలో పరిశదక విద్యార్థి ఉప్పు సునీతాదేవి ' విమెన్ ఎస్ ఓవర్ కమర్స్ ఇన్ ద సెలెక్ట్ నావెల్స్ ఆఫ్ షాప్ శశి దేశ్పాండే అండ్ మంజు కపూర్ ' అనే అంశంపై సమర్పించిన సిద్ధాంత గ్రంథం పై ఈరోజు మౌఖిక పరీక్ష జరిగింది. ఈ మౌఖిక పరీక్షకు ఎక్సటర్నల్ఎగ్జామినర్ గా ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ నుండి రాజు నాయక్ హాజరై సిద్ధాంత గ్రంధాన్ని సమీక్షించినారు. ప్రధానంగా శశి దేశ్ పాండే మంజు కపూర్ సాహిత్యంలో మహిళల పోరాటం, స్వీయ ప్రతిష్ట పీడనను అధిగమించే శ్రీ శక్తిని సమీక్షించారు. అనంతరం ఉప్పు సునీతా దేవికి పిహెచ్డి అవార్డు ప్రధానం చేయాల్సిందిగా విశ్వవిద్యాలయ అధికారులకు సూచించినారు. ఈ మౌఖిక పరీక్ష లో డీన్ ప్రొఫెసర్ లావణ్య, హెడ్ డాక్టర్ కె.వి.రమణ చారి, బోర్డ్ ఆఫ్ స్టడిస్ డా.సమత,ఫ్యాకల్టీ డాక్టర్ స్వామి రావు,డా.జ్యోత్న, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందల్వాయిలో టూకె రన్



ఇందల్వాయి అక్టోబర్31( ప్రజా జ్యోతి) ఇందల్వాయి మండల కేంద్రంలో శుక్రవారం సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటి టూకెరన్ నిర్వహించినట్టు ఇందల్వాయి సీఐ వినోద్ వినోద్ఎస్సై సందీప్ తెలిపారు జాతీయ ఐక్యత దినోత్సవంగా యూనియన్ హెూమ్ సెక్రెటరీ డైరెక్టర్ ఐబి వారి ఆదేశాల మేరకు రాష్ట్రీయ ఏక్తా దివాస్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటి 2 కె రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ ఉక్కుమనిషిగా పేరు పొందిన సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి పురస్కరించుకుని రాష్ట్రీయ ఏక్తా దివస్ను జాతీయ ఐక్యత దినోత్సవాన్ని జరుపు కుంటున్నామని భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో దేశ సమగ్రత ఐక్యత కొరకు కీలక పాత్ర పోషించిన గొప్ప వ్యక్తిగా భారత దేశంలో గల అన్ని సంస్థానాలను విలీనం చేయడంలో ఎంతో కీలక పాత్ర పోషించారు. ఇతనికి ఉక్కు మనిషి అని పేరు గలదని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ నవీన్. కిషోర్ రఘు. కిషన్. హెూంగార్డ్ రమేష్. హెూంగార్డ్ తిరుపతి. ప్రతాప్.సిబ్బందితోపాటు బిజెపి మండల అధ్యక్షులు సత్యనారాయణ టిఆర్ఎస్ నాయకులు. కాంగ్రెస్ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు

## విద్యాబోధనకు శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టాలి

- సౌత్ క్యాంపస్ బోర్డుపైన భిక్కనూరు పేరును తొలగించి జంగంపల్లిని చేర్చాలి
- ఎంబీసీ రాష్ట్ర కన్వీనర్ గోత్రాల శివశంకర్






భిక్కనూరు అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) భిక్కనూరు మండలంలోని సౌత్ క్యాంపస్ ఆది కాలం నుండి జంగంపల్లి శివారులో కొనసాగుతున్నందున, క్యాంపస్ యొక్క బోర్డు పైన జంగంపల్లి గ్రామ పేరు పెట్టాలని ఎంబీసీ ఎంబీసీ రాష్ట్ర కన్వీనర్ గోత్రాల శివశంకర్ సూచించాడు. అదేవిధంగా గతంలో రాష్ట్ర మంత్రులతో,ఎమ్మెల్యేలతో ఈ విషయమై ప్రస్తావించడం జరిగిందని, సౌత్ క్యాంపస్ యొక్క నిర్మాణం పూర్తి జంగంపల్లి శివారులో జరిగినందున బోర్డు పైన జంగంపల్లి పేరును చేర్చాల్సిందిగా ఆయన కోరాడు. అదేవిధంగా రాష్ట్రంలో అద్దె భవనాలలో తరగతులను కొనసాగిస్తున్న కస్తూర్బా, జ్యోతిబాపూలే వంటి ప్రభుత్వ వసతి గృహాలను వెంటనే ప్రభుత్వం భవనాల నిర్మాణం చేపట్టి అందులోకి మార్చాలని, విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన భావన నిర్మాణాలు చేపట్టాలని కోరాడు. ఈ కార్యక్రమంలో సౌత్ క్యాంపస్ విద్యార్థులు, జంగంపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## మోర్తాడ్‌లో టూకె రన్



మోర్తాడ్ అక్టోబర్31( ప్రజా జ్యోతి) మోర్తాడ్ మండల కేంద్రంలో శుక్రవారం సర్ధార్ వల్లబాయ్ పటేల్ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటి టూకెరన్ నిర్వహించినట్టు మోర్తాడ్ ఎస్సై రాము తెలిపారు జాతీయ ఐక్యత దినోత్సవంగా యూనియన్ హెూమ్ సెక్రెటరీ డైరెక్టర్ ఐబి వారి ఆదేశాల మేరకు రాష్ట్రీయ ఏక్తా దివాస్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటి 2 కె రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ ఉక్కుమనిషిగా పేరు పొందిన సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి పురస్కరించుకుని రాష్ట్రీయ ఏక్తా దివస్ను జాతీయ ఐక్యత దినోత్సవాన్ని జరుపు కుంటున్నామని భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో మరియు దేశ సమగ్రత ఐక్యత కొరకు కీలక పాత్ర పోషించిన గొప్ప వ్యక్తిగా భారత దేశంలో గల అన్ని సంస్థానాలను విలీనం చేయడంలో ఎంతో కీలక పాత్ర పోషించారు. ఇతనికి ఉక్కు మనిషి అని పేరు గలదని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితోపాటు యువకులు పాల్గొన్నారు

## పులిహెూర పంపిణీ

భీమ్ గల్ అక్టోబర్ 31 ప్రజాజ్యోతి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతర సందర్భంగా వచ్చే భక్తులకు భీమ్ గల్ వాసవి గ్రూప్ సభ్యులు శుక్రవారం పులిహెూర పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ గత సంవత్సరం నుండి వాసవి గ్రూప్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం భక్తులకు అందజేయడం జరుగుతుందని సభ్యులు పేర్కొన్నారు. వాసవి గ్రూప్ నుండి 30 మంది సభ్యుల సహకారం తో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రముఖ పుణ్య క్షేత్రం అయిన లింబాద్రి గుట్ట శ్రీ లక్ష్మీ నృసింహుని బ్రహ్మోత్సవాల్లో స్వామి కళ్యాణం, రథోత్సవం సందర్భంగా రెండు సార్లు అన్న ప్రసాదం భక్తులకు పంపిణీ చేయడం జరుగుతుందని సభ్యులు తెలిపారు. స్వామి ఉత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమం వాసవి గ్రూప్ ఆధ్వర్యంలో చేయడం అదృష్టంగా భావిస్తున్నట్టు సభ్యులు పేర్కొన్నారు.



## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

- మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి





రామారెడ్డి అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) రామారెడ్డి మండల కేంద్రం, పోసానిపేట కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన రామారెడ్డి మాజీ ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి,గత రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశీలించడం జరిగింది. అధికారులు స్పందించి తడిసి నల్లబడిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. గతంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం సన్న వరి ధాన్యానికి 500/- బోనస్ తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా గత సీజన్లో రావలసిన బోనస్ ఇవ్వాలని రెండు నెలల క్రితం కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతులకు ఇప్పటి వరకు నష్టపరిహారం ఇవ్వకపోవడం దురదృష్టకర విషయం ఇకనైనా ప్రభుత్వం స్పందించి వెంటనే రెండు సీజన్ల బోనస్, పంట నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. లేని యెడల పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రామారెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్సారెడ్డి, పోసానిపేట్ అధ్యక్షుడు టాంకర్ రవి, ఇసనపల్లి మాజీ సర్పంచ్ లింగాపూరం శంకర్, పోసానిపేట్ రైతుబంధు మాజీ అధ్యక్షుడు తిరుపతి, ఉప సర్పంచ్ నరేష్ సుద్దాల లింగం, జంగం లింగం, బాల్దేవ్ చిన్న అంజయ్య, హనుమయల రాజయ్య, సొసైటీ మాజీ డైరెక్టర్ ఇసాయిపేట రాజులు, బుచ్చి బాలయ్య, కర్రోల రాజేష్, తుత్తుల స్వామి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఏక్తా దివాస్ 2కె రన్





రామారెడ్డి అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలో స్థానిక ఎస్సై భువనేశ్వర్ ఆధ్వర్యంలో ఏక్తా దివాస్ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా పోలీస్ సిబ్బంది. యూత్ సభ్యులు, కలిసికట్టుగా గ్రామంలో 2కే రన్ నిర్వహించడం జరిగింది.

## గాంధారిలో ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు



గాంధారి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ 41వ వర్ధంతి వేడుకలను గాంధారి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. విప్లవాత్మక సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన దార్శనికురాలిగా ఆమె సేవలను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఇందిరాగాంధీ తీసుకువచ్చిన చారిత్రాత్మక సంస్కరణలు దేశాభివృద్ధికి ఎంతగానో దోహదపడ్డాయని, ఆమె చూపిన ప్రగతిశీల మార్గాన్ని కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకువెళుతుందని పేర్కొన్నారు. ఈ నివాళులర్పణ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారి పరమేష్, వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్, ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ సాయికుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు. వీరితో పాటు మాజీ ఎంపీటీసీలు తూర్పు రాజులు, కామెల్లి బాలరాజ్ మరియు నాయకులు సంఘని బాలయ్య, లైన్ రమేష్, బొమ్మని బాలయ్య, ఈశ్వర్ గౌడ్, నీళ్ల రవి, గడ శంకర్, అల్తాఫ్, గణేష్, రవి, భూమేష్, సాయిలు, కిషన్ నాయక్, జాఫర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి



రామారెడ్డి అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలో శుక్రవారం తాజా మాజీ జెడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి, కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గి రెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ 41వర్ధంతి కార్యక్రమం రామారెడ్డి మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. భారతదేశ తొలి మహిళ ప్రధానమంత్రిగా, పేరు పొందిన ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా స్వరాజ్యం అనే నినాదంగా 20 సూత్రాలు ప్రవేశపెట్టి నిరుపేదలకు ఇల్లు,ఎస్టీ సోదరులకు పట్టాలు ఇలా ఎన్నో కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువచ్చి ప్రజల సంక్షేమం ధ్యేయంగా భారతరత్న ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమం జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రామారెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంబాయి ప్రసాద్, బిట్ల నర్సింగరావు, రగోతం రెడ్డి, ఎండి ఇద్రీస్, చింతకుంట కిషన్, నామాల రాములు, నామాల శంకర్, మైనార్టీ కాంగ్రెస్ పార్టీ ఎండి ఇలియాస్, బిపేట నర్సింలు, గొల్ల రాజు,కండక్టర్ నారా గౌడ్,సఫాయి సిబ్బంది. కార్మికులు రామారెడ్డి గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొని స్వర్గీయ ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.

## జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 31. (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (నవంబర్ 1వ తేది నుండి 30 వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ. యం.రాజేష్ చంద్ర తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## రాష్ట్రీయ ఏక్తా దివాస్..

- గాంధారిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా 2కె రన్







గాంధారి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) రాష్ట్రీయ ఏక్తా దివాస్, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం గాంధారి మండల కేంద్రంలో 'రన్ ఫర్ యూనిటీ' (2కే) కార్యక్రమాన్ని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్.ఐ) ఆంజనేయులు పర్యవేక్షణలో జరిగిన ఈ పరుగులో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై ఆంజనేయులు ఏకతా సందేశాన్ని వినిపిస్తూ, దేశ సమగ్రతకు, ఐక్యతకు కృషి చేయాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో గాంధారి మాజీ సర్పంచ్ ముమ్మాయి సంజీవ్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు తూర్పు రాజులు, పత్తి శ్రీనివాస్, కామిల్లి బాలరాజ్తో పాటు, బిజెపి మండల అధ్యక్షుడు మధుసూదన్, వి డి సి అధ్యక్షుడు ఆకుల రామస్వామి, ఉపాధ్యక్షుడు చాకలి మోహన్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నాయకులు నితిన్, మోతిలాల్, రాకేష్, శివకుమార్, లక్ష్మణ్ పాల్గొన్నారు. పోలీస్ శాఖ సిబ్బందితో పాటు గ్రామంలోని యువకులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఐక్యతా పరుగును విజయవంతం చేశారు.

## మహిళా సమాఖ్య సభ్యులకు అక్షరాస్యతపై శిక్షణ



గాంధారి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) మండలంలోని మహిళా సమాఖ్య సంఘ సభ్యులు గ్రామాల్లో నిరక్షరాసులైన వారిని గుర్తించి వారిని అక్షరాసులుగా తీర్చిదిద్దాలని సూచించారు. గాంధారి మండల కేంద్రంలోని స్థానిక ఐకెపి కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐబీడీపీఎం శ్రీనివాస్, ఐకెపి ఎపిఎం ప్రసన్నకుమార్ మాట్లాడారు. వారు మాట్లాడుతూ, "ప్రతి గ్రామంలో 100% అక్షరాస్యత సాధించడమే మహిళా సమాఖ్యల ప్రధాన లక్ష్యం కావాలి. సమాజ అభివృద్ధిలో అక్షరాస్యతకు ఉన్న ప్రాముఖ్యతను గుర్తించి ప్రతి సభ్యురాలు ఈ కార్యక్రమాన్ని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలి" అన్నారు. శిక్షణ కార్యక్రమంలో సి.ఆర్.పి లు సంగీత, దుర్గ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు పుష్పారాణి, కార్యదర్శి అంబాలక్ష్మి, కోశాధికారి కవిత, సీసీలు, సిఏలు, వివో ప్రతినిధులు, అకౌంటెంట్ తదితరులు పాల్గొన్నారు.

# రన్ ఫర్ యూనిటీ





**సిద్దిపేట రూరల్,అక్టోబర్ 31,(ప్రజాజ్యోతి) :** సిద్దిపేట పట్టణంలో జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి 150వ జయంతిని పురస్కరించుకొని రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముస్తాబాద్ చౌరస్తా వద్ద సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి జెండా ఊపి రన్ ప్రారంభించారు. ఈ రన్ ముస్తాబాద్ చౌరస్తా నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో పట్టణ యువకులు, సిద్దిపేట రన్నర్స్ , వాకర్స్, జర్నలిస్టులు, వివిధ శాఖల అధికారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఏసీపీ రవీందర్ రెడ్డి మాట్లాడుతు పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రన్ ఫర్ యూనిటీ నిర్వహించామని తెలిపారు. ప్రజలలో జాతీయ సమైక్యత, ఐక్యత స్ఫూర్తిని పెంపొందించడం ఈ కార్యక్రమం ఉద్దేశమని అన్నారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతిరోజూ కొంత సమయం వాకింగ్, రన్నింగ్, యోగా, స్విమ్మింగ్, సైక్లింగ్ వంటి వ్యాయామాలకు కేటాయించాలన్నారు. ఆరోగ్యంగా ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని సూచించారు. పోలీసులు ఎల్లప్పుడూ ప్రజల ప్రాణ, ధన రక్షణ కోసం అంకితభావంతో విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు వాసుదేవరావు, ఉపేందర్ విద్యాసాగర్, ప్రవీణ్ కుమార్, సిద్దిపేట రన్నర్స్ ,వాకర్స్ సభ్యులు, పట్టణ యువకులు, జర్నలిస్టులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన మిడిదొడ్డి మండల బిఆర్ఎస్ నాయకులు



**మిరుదొడ్డి, అక్టోబర్ 31,( ప్రజా జ్యోతి ) :** పితృవియోగంతో బాధపడుతున్న మాజీ మంత్రి హరీష్ రావును మిడిదొడ్డి మండల బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి పరామర్శించారు. ఆయన కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. హరీష్ రావు తండ్రి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా హరీష్ రావుతో మాట్లాడి ఆయన కుటుంబం త్వరగా ఈ దుఃఖాన్ని తట్టుకోగలగాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు తోట కమలాకర్ రెడ్డి, భాస్కరాచారి, మహేందర్ రెడ్డి, లింగం, బాల్ నరసింహులు, ధర్మారం కుమార్, నరసింహారెడ్డి, సత్యం, కొండల్ రెడ్డి, జ్ఞానేశ్వర్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

### హలో మాల చలో ఢిల్లీ

## కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి





**మిరుదొడ్డి, అక్టోబర్ 31, ( ప్రజాజ్యోతి ) :** నవంబర్ 26వ తేదీన తలపెట్టిన హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర పోలిటి బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు, దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ కాల్వ నరేష్ కోరారు. శుక్రవారం మిరుదొడ్డి, అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రాల్లో హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ హక్కుల సాధన సభను జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్ ఆదేశాల మేరకు నవంబర్ 26న కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమానికి దుబ్బాక నియోజకవర్గం నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు దార స్వామి, మండల యాదగిరి, మద్దెల రాజేశం, సురేష్, నరేష్ మంకయ్య, మహేష్, చంద్రం, కుమార్, రమేష్ తో పాటు తదితరులున్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో అహర్నిశలు పోలీస్ కృషి

– 2 కే రన్‌తో సమైక్యతా స్ఫూర్తి – ఎస్సై అహ్మద్ మోహినుద్దీన్



**కొల్చారం( ప్రజాజ్యోతి ) అక్టోబర్ 31 :** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు 2 కే రన్ నిర్వహించడం జరిగిందని ఎస్సై అహ్మద్ మోహినుద్దీన్ తెలిపారు. శుక్రవారం జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకుని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక యువత విద్యార్థులు పోలీస్ సిబ్బంది అధికారులు ఉత్సాహంగా పాల్గొన్న సుమారు 300 మంది పాల్గొనగా స్థానిక పోలీస్ స్టేషన్ నుండి బస్టాండ్ మీదుగా వరిగుంతం 2 కే రన్ రూట్లో నిర్వహించి కొల్చారం బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు . 2 కే రన్ యువతలో దేశభక్తి, సమైక్యత స్ఫూర్తి నింపుతుందన్నారు.శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ, సీనియర్ సిటీజన్లు సంజీవ్ రావు, మల్లేష్ గౌడ్, శేఖర్, గోవర్ధన్, ఏఎస్ఐ లు లక్ష్మీరెడ్డి, సుధాకర్ ,హెడ్ కానిస్టేబుల్ రమేష్ , రాజు సిబ్బంది జోగయ్య, అశోక్, నవీన్, ఆంజనేయులు పాఠశాల గురుకుల పాఠశాల



బాలికలు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీతోనే కార్మికుల సమస్యల పరిష్కారం

– ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ – ఘనంగా కార్మిక సంఘం జెండా ఆవిష్కరణ



**సిద్దిపేట అర్బన్ అక్టోబర్ 31(ప్రజాజ్యోతి) :** ఏఐటీయూసీ పోరాటాలతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఏఐటీయూసీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ అన్నారు. ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎడ్లగురువారెడ్డి భవన్లో ఏఐటీయూసీ కార్మిక సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని ఈ దేశంలో ఉన్న కార్మిక వర్గానికి 8 గంటల పని దినం అమలు కావాలని, పని భద్రత ఉండాలని, కార్మికులకు హక్కులు చట్టాలు ఉండాలని ఏఐటీయూసీని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆనాటి నుండి దేశంలో ఉన్న కార్మికుల్ని ఐక్యం చేసి పోరాటం చేసిన ఫలితంగా చట్టాలు హక్కులు సాధించుకోవడం జరిగిందన్నారు. ఈ దేశ కార్మిక వర్గానికి ఏఐటీయూసీ ఒక దిక్సూచిగా నిలబడిందని ఏఐటీయూసీ ద్వారా మాత్రమే భారతదేశం లో కార్మిక వర్గం సంపూర్ణ స్వాతంత్రం కోసం పోరాటం చేయడం తో పాటు కార్మికుల హక్కులను పొందడం జరిగిందన్నారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం చట్టాలను రద్దు చేస్తూ కార్మికుల హక్కుల్ని హరించడంతోపాటు 12 గంటల పని విధానాన్ని తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుందని కార్మిక వేతనాలు తగ్గించే కుట్రలు చేస్తున్నారని మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను కార్మిక వర్గం త్రిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్ ఏఐటియుసి జిల్లా నాయకులు పిట్ల మల్లేశం కరుణాల చంద్రం బె క్కంటి సంపత్ తౌసుపల్లి బిక్షపతి చెక్క ఐలయ్య గోవిందారం నరసింహులు చింతమడక రాజు గంగిరాజు శ్రీనివాస్ పెయింటర్ యూనియన్ అధ్యక్షులు కనకయ్య కార్యదర్శి రవి పరశురాములు తదితరులు పాల్గొన్నారు

# దేశ ప్రజలకు అమ్మగా ఇందిరా గాంధీ చిరస్మరణీయం

– సూర్యుడిలా వెలుగు పంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ – కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్



**కొమురవెల్లి, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):** దేశ ప్రజలకు ‘అమ్మ’గా నిలిచిన మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ పేర్కొన్నారు. జనగాం డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం, కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ గరీబీ హఠావో నినాదంతో దేశ పేదల ఆకలి తీర్చిన ఘనత ఇందిరాగాంధీదే. 1966లో ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు దేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ, ఆమె ధైర్య సాహసాలతో ప్రజలకు నూతన జీవం ప్రసాదించారు. 1962, 1965 యుద్ధాల అనంతరం ఏర్పడిన కరువు, ఆహార ధాన్యాల కొరతను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు,” అని తెలిపారు. ఇందిరా గాంధీ పాలనలో భారత గౌరవం, ఐక్యత సుస్థిరమైందని, 1984 అక్టోబర్ 31న ఆమె బాడీగార్డుల చేతిలో హత్యకు గురవడంతో దేశం గొప్ప నాయకురాలిని కోల్పోయిందని అన్నారు. “పేదలందరికీ తల్లిగా నిలిచిన ఇందిరా గాంధీ జ్ఞాపకం ఎప్పటికీ మాయంకాదు” అని ఆయన పేర్కొన్నారు. దేశ ఐక్యతకు ప్రతీక సర్దార్ వల్లభాయ్ పటేల్ %-% మహదేవుని శ్రీనివాస్ భారత చరిత్రలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరు ఐక్యత, ధైర్యం, కర్తవ్యపరతకు ప్రతీక అని మహదేవుని శ్రీనివాస్ కొనియాడారు. 1875లో గుజరాత్‌లో జన్మించిన ఆయన, న్యాయవృత్తిని వదిలి స్వాతంత్ర్య పోరాటంలో ముందుండి నడిచారు. రజ్యాల విలీనంలో ఆయన పాత్ర దేశ చరిత్రలో అక్షరాలా చెరగని ముద్ర వేసింది. పటేల్ చూపిన మార్గం దేశభక్తులందరికీ స్ఫూర్తి కావాలి” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి శ్రీనివాస్, కాయిత శ్రీనాథ్ రెడ్డి, లింగంపల్లి కనకరాజు, సానాది భాస్కర్, సార్ల లింగం, బొచ్చు ఎల్లయ్య, జంగని రవి, బత్తిని నర్సింహులు, ఏర్పుల రాజు, మల్లం బాలయ్య, జనగాం శ్రీకాంత్, వంగ ప్రసాద్ రెడ్డి, ఉప్పల వంశీకృష్ణ, యేనిశెట్టి కిరణ్, ముత్యం అంజయ్య గౌడ్, సార్ల కనకయ్య, మల్లం శ్రీనివాస్, పొన్నం శేఖర్, స్వాములపల్లి రమేష్, మేడికుంట శ్రీనివాస్, చింతల పర్శరాములు, ముత్యం కరుణాకర్, దుర్గయ్య, చింతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని ఒక్కటీ చేసిన మహనీయుడు

– ఉక్కు మనిషి సర్దార్ పటేల్ – జిల్లా అదనపు ఎస్పీ మహేందర్







**మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 31 :** జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా “రన్ ఫర్ యూనిటీ” కార్యక్రమం విజయవంతం అయిందని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ స్పష్టం చేశారు. జాతీయ ఐక్యత దినోత్సవం (అక్టోబర్ 31) సందర్భంగా, సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతినిపురస్కరించుకొని , పోలీస్ శాఖ ఆధ్వర్యంలో “రన్ ఫర్ యూనిటీ” కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.శుక్రవారం మెదక్లో ఉదయం నిర్వహించిన 2%ఖ% రన్ లో స్థానిక యువత, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సుమారు 300 మంది పాల్గొన్న ఈ పరుగు కార్యక్రమాన్ని మెదక్ అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ రన్ బోధన్ చౌరస్తా నుండి ప్రారంభమై పట్టణంలోని రాందాస్ చౌరస్తా వద్ద ముగిసింది.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ, కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల ధన-మాన-ప్రాణ రక్షణ కోసం పోలీస్ యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తుందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన విద్యార్థులు, యువత, అధికారులు, పోలీస్ సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ డియస్పి. ప్రసన్న కుమార్ మరియు ఏఆర్ డియస్పి రంగా నాయక్ మరియు సీఐ లు సందీప్ రెడ్డి, కృష్ణ మూర్తి , మహేష్ , రాజా శేఖర్ రెడ్డి , జార్జ్ ,శైలందర్ మరియు ఎసైలు సిబ్బంది, విద్యార్థులు భారీగా పాల్గొన్నారు.

## యువత సన్మార్గంలో ముందుకు సాగాలి

– తొగుట సీఐ ఎస్కే లతీఫ్ – జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా తొగుటలో 2 కే రన్



**తొగుట అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి):** దేశానికి వెన్నుముక యువత అని, వారు సన్మార్గంలో నడిచినప్పుడే దేశం అన్ని రంగాల్లో ముందంజలో ఉంటుందని తొగుట సీఐ లతీఫ్ పేర్కొన్నారు. దేశ తొలి హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా జాతీయ సమైక్యత దినోత్సవంను పురస్కరించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తొగుటలో పోలీస్ సిబ్బంది యువతతో కలిసి శుక్రవారం 2కే రన్ నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి రాంపూర్ దేవాలయం వరకు రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ యువత పై మద్యం, అశ్లీల సినిమాలు, సోషల్ మీడియా, ఆన్ లైన్ గేమ్స్, డ్రగ్స్ చాలా ప్రభావం చూపుతున్నాయని, వాటి నుంచి బయటపడి వారి బంగారు భవిష్యత్తు కోసం ముందుకు సాగాలన్నారు. తొంభై శాతం రోడ్డు ప్రమాదాలు మద్యం సేవించడం వల్లనే జరుగుతున్నాయని, మైనర్లు వాహనం నడిపినా, మద్యం సేవించి వాహనం నడిపినా, డ్రైవింగ్ లైసెన్స్ లేకున్నా, వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకున్నా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. యువత సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి మహా పురుషులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. కులం, మతం, ప్రాంతం సంబంధం లేకుండా జాతీయ సమైక్యత తో కలిసి మెలిసి ఉండలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తొగుట ఎస్సై రవి కాంతారావు, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ బొడ్డు నరసింహులు, పోలీస్ సిబ్బంది, యువత తదితరులు పాల్గొన్నారు.

## యువకుని ప్రాణాలను కాపాడిన కొమురవెల్లి పోలీసులు

– తండ్రి మందలించడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యకు ప్రయత్నించిన యువకుడు

– సమయస్ఫూర్తిగా స్పందించిన పోలీసులు ప్రాణాలు నిలబెట్టిన మానవతా సేవ



**కొమురవెల్లి, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):** మండలంలోని రామ్ సాగర్ గ్రామానికి చెందిన గంగుల లచ్చయ్య కుమారుడు కోటయ్య (20) తన తండ్రికి తెలీకుండా రెండు గొర్రెలను తక్కువ ధరకు విక్రయించాడు. అంత తక్కువ ధరకు ఎందుకు అమ్మావు అని తండ్రి మందలించడంతో మనస్థాపానికి గురైన యువకుడు వీడియో కాల్‌లో ఆత్మహత్య చేసుకుంటా” అని కుటుంబ సభ్యులకు తెలిపాడు. యువకుడు కనిపించకపోవడంతో భయాందోళనకు గురైన కుటుంబ సభ్యులు కొమురవెల్లి పోలీసులకు సమాచారం ఇవ్వగా సమాచారం అందుకున్న పోలీసులు తిరుపతి బాలరాజు బ్లూ కోల్ట్స్ వెంటనే స్పందించి ఫోన్ లొకేషన్ ఆధారంగా తిమ్మిరెడ్డిపల్లి పరిసరాల్లో అతని ఉనికిని గుర్తించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు సమయస్ఫూర్తిగా వ్యవహరించి యువకుని ప్రాణాలను కాపాడి సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. గ్రామస్తులు పోలీసుల తక్షణ స్పందనను ప్రశంసిస్తూ ధన్యవాదాలు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన

మెడిసిటీ హాస్పిటల్ సౌజన్యంతో కొమురవెల్లిలో సేవా కార్యక్రమం



**కొమురవెల్లి, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని గొల్లపల్లి పద్మ, ఆంజనేయుల ఆధ్వర్యంలో మెడిసిటీ హాస్పిటల్ (మేడ్చల్) సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ వైద్య శిబిరానికి గ్రామ ప్రజలు విశేషంగా హాజరయ్యారు. సుమారు 200 మందికి పైగా ప్రజలు ఉచిత వైద్య సేవలు పొందారు. వైద్యులు గ్రామస్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వైద్యులు, స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.

### పోలీసుల ఆధ్వర్యంలో

## “ఏక్తా దివస్” కార్యక్రమం




**రాయికోడ్ అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)** పోలీసుల ఆధ్వర్యంలో “ఏక్తా దివస్” సందర్భంగా “రన్ ఫర్ యూనిటీ” టు కే రన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఏక్తా, ఐక్యత ప్రాధాన్యతను చాటుతూ రాయికోడ్ ప్రధాన రోడ్డు మార్గంలో టు కె రన్‌ను నిర్వహించారు. రాయికోడ్ ఎస్సై చైతన్య కిరణ్,ఎంపీడీఓ షరీఫ్ లతో కలిసి వివిధ పార్టీల నాయకులు, పోలీస్ సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయులు, యూవకులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఐక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చిరస్మరణీయం

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్






**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి) :** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆద్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి చౌరస్తా నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు నిర్వహించిన "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ వికారాబాద్ జిల్లా ఎస్పీ కే నారాయణరెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు."రన్ ఫర్ యూనిటీ" వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. యావత్ భారతావనిలోని ప్రజలందరూ ఒకే కుటుంబ సభ్యులుగా భావించి, జాతి ఐక్యతకు పునరంకితమై, మాతృదేశ సేవలో తమ వంతు పాత్ర పోషించడం ద్వారానే స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని అన్నారు. జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ భారత దేశపు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని 'జాతీయ ఐక్యతా దినోత్సవం'గా జరుపుకోవడం మనందరి అదృష్టం అన్నారు. ఈ 'రన్ ఫర్ యూనిటీ' వంటి కార్యక్రమాలు దేశ ఐక్యత, సమగ్రత సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్తాయని చెప్పారు .స్వాతంత్ర్యం తరువాత, సర్దార్ పటేల్ ఎంతో దార్శనికత, సంకల్పంతో సుమారు 565 స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి, భారతదేశాన్ని ఏకీకృతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన కృషి వల్లే నేడు మనం సమైక్య భారతాన్ని చూడగలుగుతున్నామని అన్నారు. యువతరం ఆయన ఆశయాలను, దేశ సమగ్రత కోసం ఆయన పడిన తపనను స్ఫూర్తిగా తీసుకోవాలని. దేశాభివృద్ధిలో పాలుపంచుకుంటూ, అన్ని ప్రాంతాల ప్రజలతో సమైక్యత, సోదరభావాన్ని పెంపొందించాలి అని తెలిపినారు. ఈ కార్యక్రమం లో జిల్లా ట్రైనీ కలెక్టర్ శ్రీ హర్ష్ చౌదరి, జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, డిటిసి డిఎస్పి శ్రీనివాసులు, ఏఆర్ డిఎస్పి వీరేష్, వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్, ఆర్ఐ డేవిడ్, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, యువతి యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# రోగాల నియత్రన పౌష్టికహారంతోనే సాధ్యం

– ఆదాని ఫౌండేషన్ సేవలు అభినందనీయం – తాండూరు డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్







**తాండూరు అక్టోబర్ 31ప్రజా జ్యోతి :** రోగాల నియంత్రణ కేవలం పౌష్టికాహారం తీసుకోవ డంతోనే సాధ్యప డుతుందని తాండూరు ప్రభుత్వ ఆసుపత్రి విభాగం డిప్యూటీ డీఎంహెచిఓ రవీందర్ యాదవ్ పేర్కొ న్నారు. శుక్రవారం రోజు తాండూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజర య్యారు. అనంతరం ఆదాని ఫౌండేషన్ ఇన్చార్జి నాగార్జున తో కలిసి టీబి బాధిత కుటుంబాలకు న్యూట్రీషన్ (ఫౌష్టికాహారం) కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ నిత్యం పౌష్టికాహారం తీసుకోవడంతో టీబీ, ఇతర రోగాలను సైతం నియం త్రించడం సాధ్యమ వుతుందని చెపాన్నారు. అలాగే సమయానికి అను కూలంగా భోజనం సిద్ధపర చుకొని తప్పనిసరిగా సమ తూల్య ఆహారాన్ని తీసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, ఆదాని ఫౌండేషన్ బృందం,వైద్య సిబ్బంది, స్థానిక అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటీ






**పరిగి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) :** భారతదేశ ఉక్కు మనిషి, అఖండ భారత్ నిర్మాత సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని, దేశవ్యాప్తంగా 'రాష్ట్రీయ ఏక్తా దివాస్' (జాతీయ ఐక్యతా దినోత్సవం)గా జరుపుకుంటున్న సందర్భంగా వికారాబాద్ జిల్లా ఎస్పి కె. నారాయణ రెడ్డి ఆదేశాలతో పరిగి డియస్పి శ్రీనివాస్ ఆద్వర్యంలో శుక్రవారం ఉదయం 'రన్ ఫర్ యూనిటీ' ని ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుండి కొడంగల్ చౌరస్తా వరకు నిర్వహించిన 'రన్ ఫర్ యూనిటీ కార్యక్రమానికి పరిగి మున్సిపల్ కమీషనర్ తోపాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డియస్పి శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశ రాజకీయ ఏకీకరణలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన అద్భుతమైన కృషిని స్ఫూర్తిగా తీసుకుని, దేశ సమైక్యత, సమగ్రత అలాగే భద్రతకు కట్టుబడి ఉన్నామని ఈ కార్యక్రమం ద్వారా చాటి చెప్పడం దీని ముఖ్య ఉద్దేశం అని అన్నారు. అదేవిధంగా పలువురు రాజకీయ నాయకులు మాట్లాడుతూ 'యూనిటీ ఇన్ డైవర్సిటీ' అనే పటేల్ సందేశాన్ని ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడం గొప్ప విషయమని సర్దార్ పటేల్ దృఢ సంకల్పం, విజన్, కార్యదీక్షత నేటి తరానికి ఆదర్శనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పౌరులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, రన్నర్లు తదితరులు పాల్గొన్నారు.

# మోమిన్ పేట్ మండలంలో తన మార్క్ పాలన ప్రారంభించిన

# యంగ్ అండ్ డైనమిక్ అధికారి సృజన సాహిత్య







**మోమిన్ పేట్ అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) :** మోమిన్ పేట్ మండలంలో ప్రజాసేవా పునాదులను బలపరిచే దిశగా అడుగులు వేస్తున్న యంగ్, ఎనర్జటిక్ మండల అభివృద్ధి అధికారి సృజన సాహిత్య బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటి తనిఖీ పర్యటనను శుక్రవారం నాడు కేసారం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కేసారం గ్రామపంచాయతీ పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా పరిశీలించారు. గ్రామ పంచాయతీ రికార్డులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు, అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు, నర్సరీ అభివృద్ధి పనులు వంటి అంశాలను విస్తృతంగా తనిఖీ చేశారు. సాధారణంగా అధికారులు పర్యటనలు సర్వసాధారణం అయినా, సృజన సాహిత్య తనిఖీ ప్రత్యేకత ఏమిటంటే : ప్రతి అంశాన్ని లోతుగా అధ్యయనం చేసి, చిన్న చిన్న సమస్యలనైనా గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవడం. గ్రామ ప్రజలతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని, పరిష్కార మార్గాలను సూచించడం ద్వారా ఆమె ప్రజల్లో విశ్వాసాన్ని నింపారు. తనిఖీ సందర్భంగా సృజన సాహిత్య అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన సూచనలు ఇచ్చారు :"ప్రతి ప్రభుత్వ పథకం ప్రజల ముంగిటకు చేరేలా కృషి చేయాలి. పారదర్శకత, సేవా ధోరణి మన పాలన యొక్క పునాది కావాలి" అని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ, మొదటి పర్యటనలోనే ఇంత శ్రద్ధ, ఇంత క్రమశిక్షణతో తనిఖీ చేయడం నిజంగా అభినందనీయమైందని,"మా మండలానికి ఇలాంటి చురుకైన అధికారి రావడం అదృష్టం" అని సంతోషం వ్యక్తం చేశారు. ఈ విధంగా తన పాలన ప్రారంభం నుంచే క్రమశిక్షణ, పారదర్శకత, ప్రజాసేవ అనే మూడు మూల సూత్రాలతో ముందుకు సాగుతున్న సృజన సాహిత్య, మోమిన్ పేట్ మండలంలో అభివృద్ధి కొత్త దశకు నాంది పలికినట్లు భావిస్తున్నారు. ప్రజల హృదయాల్లో నిలిచే అధికారి – సృజన సాహిత్య! ప్రజల కోసం, పారదర్శక పాలన కోసం తీసుకున్న ఈ అడుగులు అభినందనీయం అని గ్రామప్రజలు అన్నారు.

# భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి భారతరత్న ఇందిరాగాంధీ వర్ధంతి

– ఘనంగా నిర్వహించిన తాడిబోయిన రామస్వామి



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి మండల విద్యాధికారి కార్యాలయం ప్రక్కన గల భవిత కేంద్రంనందు వల్లభాయ్ పటేల్ జయంతి ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో పుష్పాంజలి ఘటించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి వెంకటయ్య విచ్చేసి విద్యార్థిని, విద్యార్థులకు నోటు పుస్తకాలు,పెన్నులు, పెన్సిళ్ళు, ఎరేజర్లు,బిస్కెట్లు, పాప్ కార్న్ ప్యాకెట్లు మొదలగునవి పంపిణీ చేసి తదనంతరం మాట్లాడుతూ...వల్లభాయ్ పటేల్ న్యాయవాదిగా,స్వాతంత్ర్య సమరయోధుడిగా, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, ప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘిక ఉద్యమాలను చేపట్టిన మహోన్నతుడు అని కొనియాడారు. ఆయన భారత రాజ్యాంగ రచనలో ముఖ్యపాత్ర పోషించారు.ప్రాథమిక హక్కుల కమిటీకి ఛైర్మెన్గా కూడా వ్యవహరించారు. వారిని మహాత్మాగాంధీగారు సర్దార్ అనే బిరుదుతో సత్కరించారు.ఆయన స్వాతంత్ర్యానంతరం 500 లకు పైగా స్వదేశీ సంస్థానాలు ఇండియన్ యూనియన్ లో విలీనం కావడానికి కీలక పాత్ర పోషించారు.అలాగే జనాఘడ్, హైదరాబాదు లాంటి సంస్థానాలను ఇండియన్ యూనియన్ లో విలీనం చేసిన ఘనత వారిదే అని పేర్కొన్నారు. భారత ప్రభుత్వంలో ఉప ప్రధానిగా మరియు కేంద్ర హోం శాఖామాత్యులుగా ఈ దేశానికి విశేషమైన సేవలు అందించారు.ఆయనను ఆధునిక అఖిల భారత సర్వీసుల స్థాపకుడిగా పిలుస్తారు.ఆయన అందించిన సేవలకు భారత ప్రభుత్వం భారతరత్న బిరుదుతో సత్కరించడంతో పాటు ఆయన జన్మదినాన్ని జాతీయ ఐక్యతా దినోత్సవంగా పాటిస్తున్నారు. పేదల పెన్నిధి బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతియైన ఇందిరాగాంధీగారు అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షురాలిగా, కేంద్ర మంత్రిగా, ప్రధానమంత్రిగా అలీన దేశాల అధ్యక్షురాలిగా ఈ దేశానికి మరియు అలీన దేశాలకు విశేషమైన సేవలు అందించారు.అని కొనియాడారు.ఆవిడ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో రాజ భరణాలు రద్దుతో పాటు బ్యాంకులను జాతీయం చేయడం జరిగింది. ఆవిడ మన దేశం రక్షణరంగంలో పటిష్టత పొందడం కొరకు అణుపరీక్షలు నిర్వహించడాన్ని ప్రోత్సహించారు. ఆవిడ ఉగ్రవాదాన్ని, వేర్పాటు వాదాన్ని కఠినంగా అణచి వేశారు.పూర్వపు తూర్పు పాకిస్తాన్ నేటి బంగ్లాదేశ్ ఏర్పడటానికి కారకులయ్యారు. పేదల సంక్షేమానికి గరీబీ హటావో' నినాదంతో 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టి ఈ వర్గాల సంక్షేమానికి కృషి చేసిన ధీరవనిత అని కొనియాడారు.ఆవిడ మన దేశానికి తొలి మహిళా ప్రధానమంత్రి.ఆవిడ ఉక్కుమహిళగా పేరుగాంచారు.ప్రపంచంలోనే ద్వితీయ మహిళా ప్రధానమంత్రిగా ఖ్యాతి గడించారు.ఆవిడ ప్రపంచస్థాయిలో శక్తివంతమైన నాయకురాలిగా పేరుగాంచారు.పటేల్,ఇందిరాగాంధీ జీవితాలను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ధైర్యముగా సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలి తెలిపారు.ఈ సందర్భంగా అందరిచేత ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి,ప్రేమ్ సింగ్, కృష్ణ,స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వెంకటరమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ముక్కలు చెక్కలుగా ఉన్న భరత ఖండాన్ని ఒక్కటిగా చేసిన ఉక్కుమనిషి వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి

## హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ








**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) :** భారతదేశ ప్రథమ ఉప ప్రధాని,ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయి పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకొని భారతదేశ వ్యాప్తంగా అక్టోబర్ 31నపలు కార్యక్రమాలను భారత ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి నాగరాజు ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హయత్ నగర్ హయత్ నగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, జర్నలిస్టులు, ప్రజలు భారీ సంఖ్యలో హయత్ నగర్ మండల కార్యాలయ ఆవరణలోకి విచ్చేసి జాతీయ జెండాను చేత భూని రన్ ఫర్ యూనిటీ బ్యానర్ ప్రదర్శిస్తూ వరుస క్రమంలో విజయవాడ జాతీయ రహదారి పైన హైవే బావర్చి హోటల్ నుండి యూటర్న్ తీసుకొని భాగ్యలత మీదుగా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ వరకు సర్దార్ వల్లభాయి పటేల్ భారతదేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.అనంతరం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి,ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్తో కలసి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యం తరువాతముక్కలు చెక్కలుగా ఉన్న భారత ఖండాన్ని ఒక్కటిగా చేసే ప్రస్తుతం ఉన్న భారతదేశాన్ని సృష్టించిన సృష్టించిన మహానుభావులు సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్నారు.500 పైచిలుకు స్వదేశీ సంస్థానముల వారికి ఇష్టమైన రాజ్యాలలో కలిసిపోయి ఉంటే భారతదేశ భౌగోళిక పరిస్థితి ఎంత భయంకరంగా ఉండేదో ఊహిస్తేనే భయం కలుగుతుంది అన్నారు. ఈ దేశం యొక్క చరిత్రను దృష్టిలో పెట్టుకుని నిష్కారణంగా పరదేశాలతో చేతులు కలిపి దేశం యొక్క సమగ్రత దెబ్బతినకూడదని దూర దృష్టితో సామ దాన భేద దండోపాయలతో 500 పైచిలుకు స్వదేశీ సంస్థానములను విలీనం చేసితూర్పున బంగాళాఖాతం పశ్చిమాన అరేబియా సముద్రం ఉత్తరాన హిమాలయ పర్వతాలు దక్షిణాన హిందూ మహాసముద్రం వరకు అఖండ భారతం ఏర్పడడానికి కారణమైన మహానుభావులు ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్నారు.అనంతరం హయత్ నగర్ కు చెందిన ప్రపంచ కబడ్డీ క్రీడాకారులు సుధాకర్ రెడ్డిని వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి,హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ తో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు వెంకట్ రెడ్డి,లక్ష్మీనారాయణ,అరుణ్ కుమార్,పోలీస్ స్టేషన్ సిబ్బంది,పారంద రమేష్,సంఘీ జంగం,మలేష్ యాదవ్,ఇట్టగోని నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో మంత్రులతో కలిసి పాల్గొన్న మిరియాల ప్రీతం





**శేరిలింగంపల్లి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) :** చందానగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు మిరియాల ప్రీతం,జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్నారు. ఎర్రగడ్డలోని గడప గడప ప్రచార కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ,మంత్రి జూపల్లి కృష్ణారావు,టిపిసిసి జనరల్సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్తో కలిసి ఆయన ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మిరియాల ప్రీతం మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఓటరు పాలుపంచుకోవాలి. అందుకే అంతా కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రజల అవసరాలను గుర్తించి, సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమైన పాత్ర ఉంది. ప్రతి ఓటు విలువైనదని, అభివృద్ధికి మద్దతుగా ఆశీర్వాదాన్ని భవిష్యత్లో కొనసాగించాలని కోరుతున్నాము,అన్నారు.ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ప్రజలకు అభివృద్ధి పనుల ప్రాధాన్యతను వివరించారు. ప్రజలకు పార్టీలో భాగస్వామ్యం కావాల్సిన అవసరాన్ని తెలిపారు. అభివృద్ధి పథంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందున్నదని, ప్రజాప్రయోజనాలకు కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కిమ్స్ కడల్స్ ఆధ్వర్యంలో మిసెస్ మామ్ 20205- సీజన్ 9

– హైదరాబాద్, ముంబై, బెంగళూరు నగరాల్లో నిర్వహణ – నవంబర్ 9 నుంచి డిసెంబర్ 7 వరకు కార్యక్రమం
– కిమ్స్ కడల్స్ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ కె. శిల్పి రెడ్డి వెల్లడి – తుది విజేతకు కిమ్స్ కడల్స్ ఉచితంగా డెలవరీ







**శేరిలింగంపల్లి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):** తల్లిదండ్రులు కాబోతున్న జంటలకు అవగాహన పెంచే దిశగా కిమ్స్ కడల్స్ ఆస్పత్రి క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ కె.శిల్పిరెడ్డి క్రయోవివా సహకారంతో దేశంలోని మూడు ప్రధాన నగరాలైన హైదరాబాద్, ముంబై, బెంగళూరు నగరాల్లో మిసెస్ మామ్ 2025 సీజన్ 9ను ప్రకటించారు. ఇప్పటివరకు హైదరాబాద్ నగరంలో 8 సీజన్లను విజయవంతంగా పూర్తిచేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా గర్భిణుల అవసరాలు, వారి ఆందోళనలను పరిష్కరిస్తూ.. కావల్సిన కీలక సమాచారం, వనరులు అందిస్తూ, తల్లులు అయ్యేవరకు వారికి మద్దతుగా నిలిచేలా రూపొందించారు.ఈసారి తొమ్మిదో సీజన్ నవంబర్ 9 నుంచి డిసెంబర్ 7 వరకు కొనసాగుతుంది. తల్లిదండ్రులయ్యే జంటలందరూ ఇందులో ఉచితంగా పాల్గొని.. తమ విజ్ఞానం పెంచుకుని,తమ జీవితాల్లోని ఈ కీలక క్షణాల్లో సరైన నిర్ణయాలు తీసుకోవచ్చు. మాతృత్వ రంగం నుంచి ప్రముఖ నిపుణులు, అనుభవజ్ఞులైన వైద్యులు ఉండడంతో ఇందులో పాల్గొనేవారంతా గర్భం, ప్రసవం, భర్త, కుటుంబం సహకారం, పిల్లల సంరక్షణ, యోగా తదితర అంశాలపై విస్తృతంగా విషయాలు తెలుసుకోవచ్చు.ఈ సీజన్ లో తుది విజేతకు డా. శిల్పి రెడ్డి ఆద్వర్యంలో ఉచితంగా డెలవరీ చేయనున్నట్లు తెలిపారు. ఇక్కడ మెటర్నిటీ క్లోతింగ్ బ్రాండ్లు, ప్రీనేటల్ క్లాసులు, పేరెంటింగ్ వెబ్సైట్లు, పిల్లల ఉత్పత్తులు.. ఇలా ఎన్నో ఉంటాయి.ఈ కార్యక్రమంలో ఎంతో మద్దతుగా ఉండే వాతావరణం ఉంటుంది. దీనివల్ల గర్భిణులు ఒకరితో ఒకరు తమ అనుభవాలు పంచుకుని, నెట్వర్కింగ్ చేసుకోవచ్చు. ఒకేతరహా ఆలోచనలు ఉండే గర్భిణులుంతా కలిసి సంబంధాలు ఏర్పరుచుకుని ఒకేలాంటి ప్రయాణం సాగిస్తారు. తల్లుల క్లబ్లు, భావి తల్లిదండ్రుల కమ్యూనిటీలు వారికి ఉపయోగపడతాయి. గర్భం ఏ నెలలో ఉన్నా,ముందుగా దీని గురించి తెలిసినా, తెలియకపోయినా గర్భవతులైన మహిళలు, వాళ్ల భర్తలు అందరూ వచ్చి మిసెస్ మామ్ 2025లో పాల్గొనాలని డాక్టర్ కె.శిల్పిరెడ్డి ఆహ్వానించారు. ఇందులో పాల్గొనడం ద్వారా కాబోయే తల్లిదండ్రులకు తగిన విజ్ఞానం, విశ్వాసం వచ్చి తమ విషయంలో, పుట్టబోయే పిల్లల విషయంలో మంచి నిర్ణయాలు తీసుకుంటారు. తద్వారా ఆరోగ్యకరమైన గర్భం నుంచి సజావుగా తల్లిండ్రుల దశలోకి వెళ్తారు. భౌతిక, మానసిక, భావోద్వేగపరమైన, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం గర్భిణులకు, వారి కుటుంబాలకు చాలా ముఖ్యమని మిసెస్ మామ్ నిర్వాహకురాలు డాక్టర్ శిల్పిరెడ్డి చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో గత ఎనిమిదేళ్లుగా పాల్గొన్నవారిలో 85% మందికి సాధారణ ప్రసవాలే అయ్యాయి.

# భరతఖండాన్ని ఏకం చేసిన మహనీయులు సర్దార్ వల్లభాయ్ పటేల్


## వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మహేష్



**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 31(ప్రజాజ్యోతి) :** రాచకొండ సిపి సుధీర్ బాబు ఆదేశాల మేరకు భారతదేశ మొదటి ఉప ప్రధాని ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది విద్యార్థులు యువకులు వివిధ కాలనీవాసులు సంఘాల సభ్యులు సుమారు 200 మంది పాల్గొనగా వివేకానంద పార్కు నుండి హనుమాన్ టెంపుల్, లోటస్ ల్యాప్ స్కూల్ ,పోస్ట్ ఆఫీస్,రెడ్ ట్యాంక్ మీదుగా తిరిగి వివేకానంద పార్కువరకురన్ ఫర్ యూనిటీ బ్యానర్ ప్రదర్శిస్తూ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వివేకానంద పార్కు లో వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మహేష్ మాట్లాడుతూసర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడిగా కాకుండా సంస్థానాలు భారతదేశంలో విలీనం కావడానికి గట్టిగా కృషిచేసి సఫలీకృతులయ్యారన్నారు.స్వాతంత్ర్య అనంతరం ఈ విజయం ఆయనపై ప్రజాదారణకు మూల స్తంభంగా నిలిచిందన్నారు.నేటికీ సర్దార్ వల్లభాయ్ పటేల్ ను భారత్ ను ఏకం చేసిన వ్యక్తిగా గుర్తించుకుంటారన్నారు.ఇన్స్పెక్టర్ రాజేష్,వింగ్ ఇన్స్పెక్టర్లు కృష్ణంరాజు, నాగాచారి,సబ్ ఇన్స్పెక్టర్ గిరీష్ కుమార్, అనిల్, రవి నాయక్, గౌతమ్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన లూజు తీగలు సరి చేయండి

– తీగల రాపిడితో మంటలు వ్యాపిస్తున్నాయ్!
– పట్టించుకోవడం లేదని విద్యుత్ శాఖ అధికారులపై విమర్శలు



**తాండూరు అక్టోబర్ 31 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం బండ మీద పల్లి గ్రామంలో ఇండ్లపై ఉన్న విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మరినా పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు చెప్తున్నారు. గ్రామానికి చెందిన బోయిని రాములు ఇంటిపైన గల విద్యుత్ తీగలు వదులుగా ఉండటంతో తీగల రఫీడి కార ణంగా మంటలు వస్తున్నాయని చెప్పారు. ఇట్టి విష యాన్ని స్థానిక ప్రజలు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తెద్దామని ఫోన్ చేసిన స్పందించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ తీగల రాపిడితో మంటలు వ్యాపించి ప్రమాదం జరిగితే కానీ పట్టించుకోరా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్థానికంగా ఉండే లైన్మెన్తో పాటు ఇతర అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు చెప్తున్నారు. ప్రభుత్వం పేద ప్రజల ఇండ్లకు 200 యూనిట్ల విద్యుత్ వరకు ఉచితంగా ఇవ్వడం కారణంగానే ఇలా వ్యవహరిస్తున్నారని చెప్తున్నారు.

## 'రాష్ట్రీయ ఏక్తా దివాస్' - బీర్ పూర్ లో ఉత్సాహంగా 3కే రన్

బీర్ పూర్, అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి)
భారతదేశ ఉక్కు మనిషి, అఖండ భారత్ నిర్మాత సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని, 'రాష్ట్రీయ ఏక్తా దివాస్' (జాతీయ ఐక్యతా దినోత్సవం) సందర్భంగా, బీర్ పూర్ మండల ఎస్సై. రాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం నుండి తుంగూర్ గ్రామం వరకు 3కే రన్ నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఎస్ఐ. రాజు, మాజీ ఎంపీపీ మాసర్తి. రమేష్, ఆలయ



చైర్మన్ చీర్నేని శ్రీనివాస్, మాజీ చైర్మన్ గోనె.రామారావు, పీడీ లక్ష్మణ్, కబడ్డీ అధ్యక్షుడు బోదాస్ మహేందర్, మాజీ సర్పంచ్ ఘర్షకుర్తి శిల్పా రమేష్, ప్రజాప్రతినిధులు సత్యనారాయణ, జితేందర్, కడ రమేష్, మరియు పోలీసు సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.
అనంతరం ఎస్సై. రాజు మాట్లాడుతూ... ఇది కేవలం 'పరుగు' మాత్రమే కాదని, అందరూ జాతీయ ఐక్యత కోసం స్ఫూర్తిగా తీసుకోవాల్సిన కార్యక్రమన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ తన పట్టుదలతో 560కు పైగా ముక్కలైన సంస్థానాలను ఏకతాటిపైకి తెచ్చి దేశాన్ని బలోపేతం చేశారని కొనియాడారు. యువత సర్దార్ వల్లభాయ్ పటేల్ ను ఆదర్శంగా తీసుకుని మంచి సమాజ నిర్మాణం కోసం పాటుపడాలని అన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జగిత్యాల టౌన్,అక్టోబర్ 31,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణం లోని మార్కండేయ నగర్ కి చెందిన దగ్గు లక్ష్మి కి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 60వేల రూపాయల విలువగల చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట నాయకులు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

కథలాపూర్, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి):
మండలంలోని సిరికొండ, కథలాపూర్, పోసానిపేట, గంభీర్పూర్, తాండ్రియాల, ఇప్పపెల్లి, పోతారం, కలికోట, అంబారిపేట, తూర్తి, బొమ్మెనలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణ, వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్ లు కలిసి ప్రారంభించారు. రైతులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని తీసుకవచ్చి కనీస మద్దతు ధరను పొందాలన్నారు. అలాగే రైతులు వరి ధాన్యాన్ని తేమ శాతం 17 ఉండేవిధంగా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండీ హాఫీజ్, జలపతి రెడ్డి,



జవ్వాజి చౌదరి, ఆకుల శంకర్, జగన్ రావు, వాకిటి రాజారెడ్డి, రమేష్ నాయక్, సీనియర్ నాయకులు
కల్లెడ గంగాధర్, వెలిచాల సత్యనారాయణ జిల్లా కార్యదర్శి గోపిడి ధనుంజయ్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాధాకృష్ణ, కృష్ణమాచారి, లింగారావు, మాజీ సర్పంచ్ లు పోతు సింధూజ శేఖర్, ధర్మపురి జలంధర్, గ్రామస్తులు, రైతులు అధికారులు
ఏపీఎం రాజయ్య, సీసీలు, వివోలు,ప్యాక్స్ సివో అరుణ్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రహరీ గోడ, వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

చొప్పదండి, అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):
చొప్పదండి మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ ప్రహరీ గోడ, వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం భూమి పూజ చేశారు. ప్రహరి గోడ నిర్మాణానికి రూ. 15 లక్షలు, వాకింగ్ ట్రాక్ కు రూ.3 లక్షల నిధులను ఎమ్మెల్యే మంజూరు చేశారు. పాఠశాల యాజమాన్యం, వాకర్స్ టీం సభ్యులు ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలుపుతూ శాలువా కప్పి సత్కరించారు.



ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిలుముల స్వప్న,మండల కాంగ్రెస్ నాయకులు మావురం రాములు, గుర్రం రమేష్ గౌడ్, అధికారులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## గంగాధర లో ఇందిర గాంధీ 41వ వర్ధంతి కార్యక్రమం

గంగాధర అక్టోబర్ 31(ప్రజాజ్యోతి)
గంగాధర మండలం కేంద్రంలోని ప్రజా భవన్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మాజీ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ 41 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు...ఇందిర గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.



ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...భారత దేశానికి ఇందిరమ్మ చేసిన సేవలు చిరస్మరణీయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మనోహర్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

--ఇందిరా గాంధీ జీవితం మార్గదర్శకం
--మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల టౌన్, అక్టోబర్ 31,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు ఇందిరా భవన్ నుండి పాత బస్టాండ్ వరకు కాంగ్రెస్ పార్టీ జెండాలు పట్టుకొని, ర్యాలీగా తరలివెళ్లి ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అంతకు ముందు ఇందిరా భవన్లో ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి మౌనం పాటించి,నివాళులు అర్పించారు.ఇందిరా గాంధీ అమర్ రహే మా బేటా కా బలిదాన్ యాది కరేగా హిందుస్థాన్ కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వతంత్ర్యం అనంతరం దేశం కోసం దేశ సమగ్రతను కాపాడేందుకు ప్రాణాలు త్యాగం చేసింది. ఖలిస్తాన్ ఉగ్రవాదులను నిలువరించేందుకు చర్యలు చేపట్టి ప్రాణాలు పోగొట్టుకున్నారు.పాకిస్తాన్తో ముప్పు వాటిల్లకుండా ఇందిరా గాంధీ రాజ్యాంగ నీతితో పాకిస్తాన్ ను రెండు ముక్కలుగా చీల్చి, దేశంలో శాంతి



నెలకొల్పారు. బ్యాంకులను జాతీయం చేసి, సామాన్యులకు అందుబాటులోకి తీసుకు వచ్చారు.దున్నే వాడిదే భూమి అని యాజమాన్య హక్కులు కల్పించారు.ప్రతి గ్రామంలో భూమి సేకరించి, ఇల్లు నిర్మించిన ఘనత ఇందిరమ్మదే.ఇందిరమ్మ గృహ సముదాయం లేని గ్రామం లేదు.ఇందిరా గాంధీ అమలు చేసిన పథకాలు నేటి ప్రభుత్వాల పథకాలకు బాటలు వేశాయి. కుల వృత్తిలపై హక్కులు,ఆధిపత్యం కల్పించారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం అంటే ఇందిరమ్మ రాజ్యం స్థాపన.తాగటానికి నీళ్లు లభించని ప్రాంతంలో శ్రీరామ్ ప్రాజెక్ట్ నిర్మించి, సస్యశ్యామలం చేశారు. పండించిన పంటలకు మద్దతు ధర కల్పించేందుకు భారత ఆహార సంస్థ ఏర్పాటు



చేశారు.ఇందిరా గాంధీ, ఆలోచన విధానం, ఆదర్శనీయం తల్లి బాటలో నడిచిన తనయుడు రాజీవ్ గాంధీ ప్రపంచ శాంతి కోసం ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు త్యాగం చేశారు.కుల మతాలకు అతీతంగా యావత్ జాతిని ఏకాటిపైకి తీసుకు వచ్చేందుకు రాహుల్ గాంధీ భారత జో డో యాత్ర నిర్వహించారు.

## వాకింగ్ ట్రాక్ కోసం అదనపు నిధులకు వినతి

చొప్పదండి, అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):
చొప్పదండి జెడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి అదనంగా రు.5లక్షలు మంజూరు చేయాలని వాకర్స్ క్లబ్ సభ్యులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు.
ట్రాక్ పనుల నిమిత్తం ఇటీవల రూ.3లక్షలు నిధులు మంజూరు చేసినా అవి సరిపోవని విజ్ఞప్తి చేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అదనపు నిధులు మంజూరు చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ కమిటీ సభ్యులుగుర్రం సంజీవరెడ్డి, మహేశుని మల్లేశం, దండె



లింగన్న, దూస రాము, గుర్రం హన్మంతరెడ్డి, కటకం మల్లికార్జున్, బొల్లం సాంబమూర్తి, పెరుమండ్ల గంగయ్య గౌడ్ ,తొడుపునూరి లక్ష్మయ్య, యెలిగేటి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రన్ ఫర్ యూనిట్ 2కె రన్ విజయవంతం

_ స్థానిక ఎస్ఐ సిహెచ్ గణేష్

ముస్తాబాద్: అక్టోబర్ 31( ప్రజా జ్యోతి )
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక ఎస్సై సిహెచ్ గణేష్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఉదయం రన్ ఫర్ యూనిట్ 2కే రన్ జెండా ఊపి ఎస్సై ప్రారంభించారు, సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటీ భాగంగా ముస్తాబాద్ పట్టణంలో 2కె రన్ పోలీస్ సిబ్బంది వివిధ పార్టీ నాయకులు యువకులు గ్రామపంచాయతీ తెలంగాణ తల్లి విగ్రహం నుండి ఏఎంఆర్ గార్డెన్ వరకు 2కె రన్ లో పాల్గొన్నారు, విద్యార్థులు వివిధ పార్టీ నాయకులు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రన్ ఫర్ యూనిటీ' ద్వారా సర్దార్ పటేల్ ఆశయాలను స్మరించుకుంటూ,మన దేశ సమగ్రతను,ఐక్యతను పెంపొందించాల్సిన అవసరాన్ని గుర్తు చేసుకుందామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఉదయం నడక అల వాటు చేసుకోవాలని ఆరోగ్య పరిరక్షణకు ఎంతగానో తోడ్పాడుతుందని తెలిపారు. యోగ, వ్యాయామం చేయడంవల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు



ఈ కార్యక్రమంలో ఎస్సై సిహెచ్ గణేష్,పోలీస్ సిబ్బంది, క్రీడాకారులు ,వివిధ పార్టీ నాయకులు,యువకులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు...

## మైక్రో బయాలజీ విభాగంలో వెంకటాపూర్ వాసికి ఓయూ డాక్టరేట్

కోరుట్ల అక్టోబర్ 31 ప్రజాజ్యోతి
కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన అనుమల్ల మహేష్ కు ఉస్మానియా యూనివర్సిటీ, మైక్రో బయాలజీ డిపార్ట్మెంట్ నుండి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. అనుమల్ల మహేష్ హైదారాబాద్ లోని సిఎస్ఐఆర్, సిసిఎంబి లో సీనియర్ టెక్నికల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన



సూక్ష్మ జీవ విజ్ఞాన శాస్త్రం నుండి డాక్టరేట్ అందుకున్నట్లు తన తండ్రి విద్యుత్ శాఖ రిటైర్డ్ లైన్ ఇన్స్పెక్టర్ అనుమల్ల నాగయ్య గురువారం తెలిపారు. "ఐచిప్ సపోర్టెడ్ ఐసోలేషన్ ఐడెంటిఫికేషన్ ఆఫ్ నావెల్ తెరాపిటిక్ మైక్రోబ్స్ టు ట్రీట్ హైపర్ యూరి సెమియా" అను అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించినందుకు ఈ అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అనుమల్ల మహేష్ ను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తోటి ఉద్యోగులు వెంకటాపూర్ గ్రామస్థులు అభినందనలు తెలిపారు...

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

కొడిమ్యాల,అక్టోబర్ 31,(ప్రజాజ్యోతి):
మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం జాతీయ సమైక్యత దినోత్సవం,సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వేణు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్



పటేల్ ను ఆదర్శంగా చేసుకొని నాయకత్వ లక్షణాలను పెంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు భాస్కర్,జైపాల్ రెడ్డి,ప్రమోద్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను వేధించిన ఘటనలో పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడిన: చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

ఆడపిల్లలను వేధిస్తే చర్యలు కఠినంగా ఉంటాయి.
తప్పు చేస్తే ఎంతటి వారైనా వదిలిపెట్టం.
సమస్యపై నిమిషాల్లోనే స్పందించి, నిందితుడు పై చర్యలు తీసుకునేలా చేశాం.
సోదరుడిలా అండగా నిలుస్తా విద్యార్థులకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.


గంగాధర అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి)
ఆడపిల్లలను వేధిస్తే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని చొప్పదండి ఎమ్మెల్యే సమస్యలను పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. పాఠశాలలో విద్యార్థులను వేధించిన ఘటనలో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, హైదరాబాద్, జిల్లా కలెక్టర్ తో



మేడిపల్లి సత్యం హెచ్చరించారు. గంగాధర మండలంలోని కురిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులను వేధించిన ఘటనలో శుక్రవారం పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు ఎమ్మెల్యే సత్యం. పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. పాఠశాలల్లో ఉన్న సమస్యల గురించి తనకు సమాచారం ఇవ్వాలని, పెద్దన్నలా అండగా ఉండి మాట్లాడి నిమిషాల్లోనే నిందితుడైన అటెండర్ను, విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన హెచ్ఎం ను సస్పెండ్ చేయించినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు నిత్యం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విద్యార్థులపై ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు, మార్కెట్ సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, తాసిల్దార్ అంబటి రజిత,ఎండివో రామ్, ఎంఈఓ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య,పడాల రాజన్న, సాగి అజయ్ రావు,బుర్గు గంగన్న ,దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ ,రోమాల రమేష్, పడితపల్లి కిషన్, రాచమల్ల భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి,కర్ర బాపు రెడ్డి, నగేష్, మహేష్,ఆనంద్,ముచ్చ శంకరయ్య,మంత్రి మహేందర్, గంగాధర ప్రవీణ్,మ్యాక వినోద్ ,వంగల శ్రీనివాస్ ,రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ ఘనంగా వర్ధంతి వేడుకలు..

ముస్తాబాద్: అక్టోబర్ 31( ప్రజా జ్యోతి )
జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ నందన్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు ఇందిరాగాంధీ



వర్ధంతి సందర్భంగా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు నందన్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి

చొప్పదండి, అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):
చొప్పదండి శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల కరెస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశాన్ని ఐక్యం చేయడంలో ఎంతో పాటు పడ్డాడని, స్వాతంత్ర తెలంగాణ ఏర్పడడంలో తన కృషి ఎంతో ఉందని తెలిపారు. దేశాన్ని సంఘటితం చేయడంలో ఆయన చేసిన కృషికి కేంద్ర ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును రాష్ట్రీయ ఏక్తా దివస్ గా పరిగణించింది అని పేర్కొన్నారు . ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ గుండెటి వెంకటరమణ, డైరెక్టర్లు



పంతగాని అనిల్ కుమార్, వెంగళ హరిప్రసాద్, అధ్యాపక బృందం జగన్,రాజేశం,మౌనిక, రేఖ,వందన,సతీష్ , లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి 50 కిలోల బియ్యం వితరణ

ముస్తాబాద్: అక్టోబర్ 31 ( ప్రజా జ్యోతి )
ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనిలో మహమ్మద్ అజిమోద్దిన్ వారం క్రితం చనిపోగా వారి ఆర్థిక పరిస్థితి తెలుసుకోగా అట్టి



కుటుంబాని పరామర్శించి 50 కిలోల బియ్యం ను కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ ఆ కుటుంబానికి అందజేశారు, ఈ కార్యక్రమంలో మానవ హక్కుల కమిషన్ జిల్లా అధ్యక్షులు జాంగీర్ కరిమ్ రాజు శేఖర్ మహేష్ నిజామోద్దిన్ పాల్గొన్నారు

## తుఫాన్ ప్రభావిత నష్టపోయిన పంటలను పరిశీలించిన తుమ్మల యుగంధర్

పంట నష్టాన్ని అంచనా వేసి అర్హులందరికీ పరిహారం

రఘునాథపాలెం ప్రజా జ్యోతి
మండలంలోని మంచుకొండ, బూడిదంపాడు గ్రామాలలో రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాంకుడోత్ దీపక్ నాయక్ గ ఆధ్వర్యంలో..ఇటీవల కురిసిన అకాల వర్షానికి అధికంగా నష్టపోయిన పత్తి పంటలను మరియు రైతు కుటుంబాలను పరామర్శించిన ఖమ్మం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ .



ఈ కార్యక్రమంలో భాగంగా నష్టపోయిన రైతు కుటుంబాలతో తుమ్మల యుగేందర్, మాట్లాడుతూ ,నష్టపోయిన ప్రతి రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా అధిక వర్షాలకు నష్టపోయే పంటలు కాకుండా.. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం చేకూరే విధంగా పామాయిల్ తోటలను పెంచాలని, రసాయన ఎరువులు కాకుండా పాత పద్ధతిలో వ్యవసాయం చేయాలని కోరుతూ.వాటికి కావలసిన డ్రిప్ పైపులు మరియు మొక్కలను ఉచితంగా పంపిణీ చేసేలా ప్రభుత్వం ద్వారా కార్యక్రమము చేపడుతామని రైతులకు భరోసా కల్పించినారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ చైర్మన్ ఎర్రగర్ల హనుమంతరావు , మరియు స్థానిక రైతులు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దేశానికి నిత్య చైతన్య స్ఫూర్తి ఇందిరాగాంధీ.

కారేపల్లి, అక్టోబర్ 31, ప్రజా జ్యోతి:
ఇందిరా గాంధీ పేరు ఒక చరిత్ర గర్వం, భారతావనికి నిత్య చైతన్య స్ఫూర్తి, గారీభీ హటావో, రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయం, 20 సూత్రాల లాంటి విప్లవాత్మక నిర్ణయాలతో దేశ ప్రగతి కోసం పాటుపడిన మహానాయకురాలు భారత తొలి మహిళ ప్రధాని, భారతరత్న పేదల పక్షపాతి, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అని పగడాల మంజుల అన్నారు. ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో ఇందిరాగాంధీ చిత్రమటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా



పగడాల మంజుల మాట్లాడుతూ సంక్షోభాలను సవాళ్లుగా స్వీకరించి గెలిచిన ఉక్కు మహిళ, సందర్భంగా వారి దివ్య స్మృతికి నివాళులు, భారతదేశము ఎప్పటికీ మరిచిపోలేని మహోన్నత వ్యక్తి ఇందిరాగాంధీ అని కొని ఆడారు. ఈ కార్యక్రమములో మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి యువనేత షేక్ మజీద్ పాషా (షేరు), మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండీ హనీఫ్, టౌన్ ప్రెసిడెంట్ పొలగని శ్రీనివాస్ రావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపాల్ నాయక్, ధారావత్ భద్రు నాయక్, షాదిఖానా చైర్మెన్ షేక్ షఫీ, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజ్ కుమార్, ధారావత్ రమేష్ నాయక్, షేక్ సద్దాం, షేక్ ఫిరోజ్, ఆదేర్ల రాములు, తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఏ ఐ యూ కె యస్


సత్తుపల్లి అక్టోబర్31(ప్రజా జ్యోతి)
మెంధా తుపాన్ కారణంగా నష్టపోయి రైటంగాన్ని ప్రభత్వం ఆదుకోవాలని, కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారభించాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏ ఐ యూ కె స్ )సత్తుపల్లి మండలకమిటి ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ వినతిపత్రం శుక్రవారం అందజేశారు. ఈ సందర్బంగా డివిజన్ అధ్యక్షులు ఒగ్గు నాగిరెడ్డి, కార్యదర్శి బిరిల్లి లాజర్ మాట్లాడుతూ మొంత తుపాన్ కి ముందు తర్వాత భారీ వర్షాలు కారణం గా మండలం వరి, పత్తి, మొక్కజొన్న, తదితర రైతంగం తమ పంటలు తీవ్రంగా నష్టపోనరాని, కనీసం ప్రభుత్వం ఇంతవరకు నష్టపరిహారం అంచనాలు వేయకుండా సోద్యం చూస్తుందని అన్నారు. వర్షాలు ఎక్కువ రావడం తో వరి మునిగిపోయి మొక్కలు రావడం జ రుగుతుంద ని వారు అన్నారు. పత్తి రైతులు కూడా అదే పరిస్థితి కొనసాగుతుందని వరి పత్తి ఎకరానికి 2 0 వేల రూపాయలు



నష్టపరిహారం ఇవ్వాలని,తడిసిన ధాన్యాన్ని, రంగు మారిన మొలకెత్తిన పంటలను ప్రభుత్వం ప్రకటించిన పంటలను ప్రభుత్వం ప్రకటించిన మద్దతుధరలు ప్రకారం కొనుగోలు చేయాలని వారు అన్నారు. తుఫాన్ కారణంగా మండలంలో నష్టపోయిన పంటలను సమగ్రహ సర్వే చేసి పంటల నష్టపోయిన రైతన్న ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వలన ప్రైవేట్ వ్యాపారస్తులు చేతులలో మోసాలుకు రైతాంగం గురికావాల్సిన పరిస్థితి నెలకొందని తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోర్స్ వెంకటేష్ ,బొజ్జ విశ్వనాథం,నడికుదురు భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప లకు మహా అన్నదాన కార్యక్రమం

ఆళ్ళపల్లిఅక్టోబర్.31.ప్రజా జ్యోతి
మండల పరిధి మర్కోడు గ్రామంలోని శ్రీ సీతారామ చ ంద్రస్వామి ఆలయం వద్ద శనివారం మహా అన్నదాన కార్యక్రమం క్రేజీ జోన్ మెన్స్ వేర్ క్లాత్ స్టోర్ యజమాని యాసరపు నిఖిల్ ఏర్పాటు చేశారు. మండలంలోని ఆళ్లపల్లి మర్కోడు తదితర ప్రాంతాల్లోని వందమంది అయ్యప్ప



దీక్షపరులకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాసరపు కృష్ణ,యాసారపు చంద్రం గురు స్వాములు. రణం మల్లికార్జున్. పొదిల రాము.తాళ్లపల్లి రమేష్. పానుగంటి వెంకటేశ్వర్లు. బుర్ర వెంకన్న.మండలోజు సదానంద చారి. గురు స్వాములతో తదితర స్వాములు పాల్గొన్నారు

## పంట దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.నష్ట పోయిన రైతులకు పంట బీమా వర్తింపజేయాలి.

అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి రైతులకు న్యాయం చేయాలి.

వైరా మాజీ శాసనసభ్యురాలు బానోతు చంద్రావతి.

కారేపల్లి, అక్టోబర్ 31, ప్రజా జ్యోతి : పంటలు దెబ్బతిన్న,నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఖమ్మం జిల్లా వైరా నియోజక వర్గ మాజీ శాసన సభ్యురాలు బానోతు చంద్రావతి డిమాండ్ చేశారు. సింగరేణి మండల పరిధిలోని సూర్య తండ పరిసర గ్రామాలలో శుక్రవారం ఆమె పర్యటించి తుఫాన్కు దెబ్బతిన్న వరి, మొక్కజొన్న,మిర్చి పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా చేతికి వచ్చిన పంట రైతుకు అందకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే నష్టపోయిన పంటలను అంచనా వేసి పరిహారం అందించాలన్నారు.రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు.పంట నష్టాన్ని నివారించడానికి తక్షణ సాయం ప్రతి రైతుకు అందించాలన్నారు.తిరిగి పంట వేసుకోవడానికి విత్తనాలు, ఎరువులు సబ్సిడీపై అందించాలని కోరారు.అదేవిధంగా ఈ క్రాప్ ద్వారా ఇన్సూరెన్స్ కూడా అందించాలన్నారు.చాలా మంది రైతులు బ్యాంకు రుణాలు తీసుకుని పంట వేశారనీ నష్టపోవడం వల్ల తిరిగి కట్టలేని



పరిస్థితిలో ఉన్నారన్నారు.మారుమూల గిరిజన ప్రాంతాల్లో ఎక్కువ మంది వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తారని సాగు లేనిదే వారికి పూట గడవదన్నారు.ఓవైపు విత్తనాలు,ఎరువుల కొరత మరోవైపు ప్రకృతి వైపరీత్యాల వల్ల చేతి కందిన పంటలు నష్టపోవడం వల్ల రైతన్నలు తీరని కష్టాల్లోకి కూరుకుపోతున్నారని ప్రభుత్వం ఎకరానికి 10వేలు కాకుండా పెంచి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అధికార యంత్రాంగం కూడా కాకి లెక్కలు చూపకుండా క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలన చేసి రైతులకు పంట నష్టపరిహారం, ఇన్సూరెన్స్ వర్తింపజేసేలా కృషి చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టంపై విచారించి కేంద్రానికి నివేధిక పంపాలన్నారు.కేంద్రం ప్రభుత్వం రైతుల విషయంలో తాత్సర్యం చేయకుండా వెంటనే ఎకరాకు రూ.50 వేల పరిహారం ఇచ్చేలా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.వర్షానికి తడిసి పంటలను మార్కెట్ రేటు ప్రకారం కొనుగోలు చేసి రైతు మనోధైర్యం చెడకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు వాసిరెడ్డి రవి,రైతులు బానోతు వీరన్న,విజయ,అశోక్, హాటియా,కోటియా,శ్రీను,చిన్న, రవి,రమేష్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## యస్.బి.ఐ.టి. కి ప్రతిష్టాత్మక ఐ.బి.ఎమ్. ఎక్సలెన్స్ అవార్డు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలకు ప్రతిష్టాత్మక ఐ.బి.ఎమ్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం నిర్వహించిన ఐ.బి.ఎమ్.సి.యస్.ఆర్. యాన్యువల్ సమ్మిట్ 2025 పేరిట ఐ.బి. యమ్. సంస్థ ప్రతినిధులు, ప్రభుత్వ, ప్రైవేటు అధికారులతో పాటు కేంద్ర విద్యాశాఖామంత్రి ధర్మేంధ్ర ప్రధాన్ ముఖ్య అతిధిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో అవార్డును అందుకున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో ఈ అవార్డుకు కేవలం 4 కళాశాలలను మాత్రమే ఎంపిక చేయగా తెలంగాణా నుంచి ఎస్.బి.ఐ.టి. కళాశాల ఒక్కటే ఎంపికైనట్లు, ఇది తమ కళాశాలకే కాక తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని అభిప్రాయపడ్డారు.కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సి.యస్.ఆర్ లో భాగంగా ఐ.బి.యమ్. సంస్థ గత మార్చి నెలలో తమ కళాశాలలో నిర్వహించిన సైబర్ సెక్యూరిటి టెక్నాలజీ పై 60, ఏడబ్ల్యుయస్ క్లౌడ్ టెక్నాలజీ పై 60 మంది విద్యార్థులకు శిక్షణను దిగ్విజయంగా నిర్వహించినందుకు గాను గుర్తింపుగా ఈ అవార్డును అందించినట్లు కళాశాల సెక్రటరీ



అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. శిక్షణ అనంతరం నిర్వహించిన పరీక్షలలో 46 మంది విద్యార్థులు సైబర్ సెక్యూరిటిలో,50 మంది విద్యార్థులు ఏడబ్ల్యుయస్ క్లౌడ్ టెక్నాలజీలో ఉత్తీర్ణత సాధించి సర్టిఫికేట్లు పొందారని తెలిపారు.ఐసీటి అకాడమీ సౌజన్యంతో తమ కళాశాల ఎన్నో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించిందని,అందులో భాగంగానే ఈ ఐ.బి.యమ్. సియస్ఆర్ పూర్తి చేయగలిగామని కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ విద్యా సంవత్సరానికి గాను ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ తో పాటు డేటా ఎనలిటిక్స్ పై శిక్షణా కార్యక్రమం చేపట్టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అవార్డు అందుకున్న కళాశాల జాయింట్ సెక్రటరి గుండాల కవిత కూడా పాల్గొన్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె. రవీంద్రబాబు, టి. పి. ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ డా జి. ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి ఉత్సవాలు

భద్రాచలం టౌన్, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి)

భారతదేశపు ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150 జయంతి ని స్థానిక కెసిఆర్ కాలనీలో గల ఏ జి హెచ్ బాలుర పాఠశాల లో ఘనంగా నిర్వహించారు.ముందుగా వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి ప్రధానోపాధ్యాయులు టీ. నరేంద్రర్, స్కూల్ వార్డెన్ గుగులోత్ మోహన్ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లద్బా, ఝువేర్‌భాయ్ దంపతులకు 1875, అక్టోబరు 31న గుజరాత్ లోని నాడియార్‌లో జన్మించారని,,ఇతను ప్రముఖ స్వాతంత్ర్య యోధుడిగానే కాకుండా స్వాతంత్ర్యానంతరం సంస్థానాలు భారతదేశములో విలీనం కావడానికి గట్టి కృషిచేసి సఫలుడై ప్రముఖుడిగా పేరుపొందారు అని అన్నారు. హైదరాబాదు, జునాగఢ్ లాంటి సంస్థానాలు భారతదేశములో విలీనం చేసిన ఘనత ఇతనికే దక్కుతుంది అని, ఇంగ్లాండులో బారిష్టరు పట్టా పుచ్చుకొని స్వదేశానికి తిరిగివచ్చి దేశంలో జరుగుతున్న జాతీయోద్యమానికి ఆకర్షితుడై బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా మహాత్మాగాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న స్వాతంత్ర్యోద్యమంలో పాలు పంచుకున్నారు అని,బార్డోలిలో జరిగిన సత్యాగ్రహానికి నాయకత్వం వహించి విజయవంతం చేయడమే కాకుండా తాను దేశప్రజల దృష్టిని ఆకర్షించాడు అని అన్నారు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలోనే కాకుండా దేశప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘిక ఉద్యమాలను చేపట్టడమే కాకుండా,భారత రాజ్యాంగం రచనలో ప్రముఖ పాత్ర వహించారు అని విద్యార్థులకు తెలియజేశారు.రాజ్యాంగ రచనలో అతిముఖ్యమైన ప్రాథమిక హక్కుల కమిటీకి చైర్మెన్‌గా, స్వాతంత్ర్యానంతరం జవహార్ లాల్ నెహ్రూ నేతృత్వంలోని కేంద్రమంత్రిమండలిలో హోంశాఖ మంత్రి గానూ,
భారత ఉప ప్రధాన మంత్రి గానూ బాధ్యతలను నిర్వహించరాని, దేశవిభజన అనంతరం అనేక ప్రాంతాలలో జరిగిన అల్లర్లను చాకచక్యంతో అణచివేశారు అని తెలిపారు.. కేవలం 40 మాసాలు మాత్రమే పదవిలో ఉన్ననూ అనేక దేశ సమస్యలను తనదైన పద్ధతితో పరిష్కరించి 1950 డిసెంబరు 15న మరణించిన 4 దశాబ్దాల అనంతరం 1991లో భారత ప్రభుత్వం భారతరత్న బిరుదు ఇచ్చింది అని తెలిపారు.

## భద్రాచలం గ్రామ పంచాయతీ విధులు దుర్వినియోగం

- పేదల నివాసాలను మరచి రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం సీసీ రోడ్డులు
- సిపిఐఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి
-స్థానిక సమస్యలను పరిష్కరించాలని సిపిఐఎం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం ముట్టడి ఈవో కి వినతి

భద్రాచలం టౌన్, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):
భద్రాచలం గ్రామపంచాయతీ నిధులను దుర్వినియోగానికి పాల్పడుతూ జనావాసాల మధ్య నిర్మించాల్సిన సిసి రోడ్డులో రియల్ ఎస్టేట్ వ్యాపారుల లాభాల కోసం ఖాళీ స్థలాలకు వద్ద ప్రైవేట్ కాటేజీల వద్ద ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిర్మిస్తున్నారని పేదల నివాసాలను మరిచి ప్రైవేట్ వ్యాపారులకు లబ్ధి చేకూర్చే గ్రామపంచాయతీ అధికారుల విధానం సరైంది కాదని సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి తీవ్రంగా కనీసం సైడ్ రైళ్లు కూడా నిర్మించని గ్రామపంచాయతీ అధికారులు రెడ్డి సత్రానికి 10 లక్షల రూపాయల సిమెంట్ రోడ్డు ని మంజూరు చేశారని అంతేకాకుండా ప్రభుత్వ కార్యాలయాలకు వ్యాపారులు చేసే ఖాళీ స్థలాల వద్ద సిమెంట్ రోడ్లను నిర్మించారని ఆరోపించారు. ప్రజలు ఇంటి పన్నుల రూపంలో డబ్బులు చెల్లిస్తుంటే రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లబ్ధి చేకూరేలా రోడ్లు ఎలా నిర్మిస్తారని ప్రశ్నించారు. వెంటనే శివారు కాలనీలలో రోడ్లు నిర్మించకపోతే గ్రామపంచాయతీ పాలనను స్తంభింప చేస్తామని హెచ్చరించారు. కరకట్ట పునర్ నిర్మాణానికి నిధులు కేటాయించి గోదావరి ముంపు నుండి భద్రాచలం రక్షించాలని డిమాండ్ చేశారు.
రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతాం.
– గ్రామపంచాయతీ ఈవో సిహెచ్ శ్రీనివాస్ రావు
పంచాయతీలకు ఎన్నికలు లేకపోవటం వల్ల నిధుల జాప్యం జరుగుతుందని విడుదలయ్యే అరకురా నిధులతో ఉన్నంతలో ప్రజలకు మేలు చేసే విధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని సిపిఐఎం వినతి పత్రంలో అందించిన రోడ్లు డ్రైన్లు పరిశీలించి ప్రతిపాదనలు అధికారులకు పంపిస్తామని గ్రామపంచాయతీ కార్యదర్శి సిహెచ్ శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. పూర్తిస్థాయిలో సిబ్బంది లేకపోవడం వల్ల పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయని త్వరలో ఈ సమస్య కూడా పరిష్కరించి పట్టణ వ్యాప్తంగా పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.





ఆరోపించారు. శనివారం స్థానిక సమస్యలను పరిష్కరించాలని పట్టణ వ్యాప్తంగా పేరుకుపోయిన పాశుద్ధ్య సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ రాజుపేట జగదీష్ కాలనీ, కొత్త కాలనీ, సుభాష్ నగర్, అశోక్ నగర్, భూపతి రావు కాలనీ, సుందరయ్య కాలనీ, కోర్రాజులు గుట్ట, ఎంపీ కాలనీ, ఏఎంసీ కాలనీ,తదితర పేదలు నివసించే కాలనీలలో సైడ్ డ్రైన్ లు, సీసీ రోడ్డు లేక మురుగునీరు రోడ్లపై పారుతుందని అన్నారు. పెరిగిన జనావాసాలకు అనుగుణంగా వీధిలైట్లు కూడా లేక చీకట్లోనే వందలాది కుటుంబాలు గడుపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు ఉండే కాలనీలలో స్థానిక సమస్యల పరిష్కారంలో అధికారుల వైఫల్యం
– జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు
స్థానిక సమస్యలు పరిష్కరించడంలో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు అన్నారు. ఈనెల 25 నుండి సిపిఐఎం చేపట్టిన మాస్ లైన్ పాదయాత్రలో జగదీష్ కాలనీ రాజుపేట అశోక్ నగర్ కొత్త కాలనీ ఏఎంసీ కాలనీ భూపతి రావు కాలనీలలో అనేక స్థానిక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని గుర్తు చేశారు. జనావాసాల మధ్య మురుగునీరు చేరి దోమలు సైరవిహారం చేస్తున్నాయని అనేక కాలనీలలో ప్రజలు విష జ్వరాలతో బాధపడుతున్నారని అన్నారు. వెంటనే గ్రామపంచాయతీ అధికారులు పట్టణ వ్యాప్తంగా పారిశుద్ధ్య పనులను చేపట్టాలని కోరారు. అదేవిధంగా రులకు పంపిస్తామని గ్రామపంచాయతీ కార్యదర్శి సిహెచ్ శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. పూర్తిస్థాయిలో సిబ్బంది లేకపోవడం వల్ల పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయని త్వరలో ఈ సమస్య కూడా పరిష్కరించి పట్టణ వ్యాప్తంగా పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి ,పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి ధనకొండ రాఘవయ్య, ఎస్ డి ఫిరోజ్ చాట్ల శ్రీనివాసరావు, కనక శ్రీ నకిరేకంటి నాగరాజు ఉస్తేల జ్యోతి,జీవన జ్యోతి, కుంజా శ్రీనివాస, కొరదా శ్రీనివాస రావు,సంద్ర భూపేంద్ర డివైఎఫ్ఐ నాయకులు డి సతీష్ బాబు, ఆది పోసి ఎస్ఎఫ్ఐ నాయకులు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు

## భారత మాజీ ఉప ప్రధాని జయంతి సందర్భం గా బీజేపీ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో ఐక్యత ర్యాలీ,

కొత్తగూడెం మున్సిపాలిటీ, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి)
భారత మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా యూనిటీ మార్చ్ (ఐక్యత ర్యాలీ) స్థానిక కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద నుండి లక్ష్మీదేవి పల్లి మండలం మార్కెట్ యార్డ్ వరకు నిర్వహించిన జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భన్ని పురస్కరించుకొని జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ భారతదేశంలోని వందలాది



సంస్థానాలను వివిధ రకాల భాషలను,సంస్కృతి సాంప్రదాయాలను ఏకం చేసి ఐక్యంగా ఉంచి భారతదేశాన్ని నిర్మించిన నాయకుడు మేధావి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ప్రతి ఒక్క పౌరుడు సర్దార్ పటేల్ గారి ఉద్దేశాన్ని గుర్తించి పౌరులందరూ దేశ అభ్యున్నతికి, అభివృద్ధికి పాటు పడలని యువతకు పిలుపునిచ్చారు,కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని భారతదేశ వ్యాప్తంగా నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగా కిరణ్,రాష్ట్ర నాయకులు జీవీకే మనోహర్ రావు,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పైడిపాటి రవీందర్,మాజీ ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి శ్రీనివాస్,జిల్లా మహిళా నాయకురాలు బైరి నిర్మలాదేవి,జల్లారపు శ్రీనివాసరావు,జిల్లా యువ నాయకులు యమ్మూరి శివ,కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్., అధ్యక్షులు,బలగం శ్రీధర్,మాలోత్ గాంధీ నాయక్,వెంకన్న యాదవ్, గుపుల మహేష్, కృష్ణ రెడ్డి, వేణు మరియు జిల్లా ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పాల్వంచలో "రన్ ఫర్ యూనిటీ" ఘనంగా.

పాల్వంచ(రూరల్ ),అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):
జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం ఘనంగా జరిగింది.సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి 150వ జయంతి పురస్కరించుకొని,జిల్లా ఎస్పీ బి.రోహిత్ రాజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పాల్వంచ పోలీస్ వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.అంబేద్కర్ సెంటర్ నుంచి అల్లూరి సెంటర్ వరకు నిర్వహించిన 2కే రన్లో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.దాదాపు 500 మంది యువకులు పరుగులో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ సతీష్, ఎస్ఐలు సుమన్,జీవన్



రాజ్,కళ్యాణి,ములకలపల్లి ఎస్సై మధు ప్రసాద్,పోలీస్ సిబ్బంది, పలువురు ప్రముఖులు,యువత పాల్గొన్నారు.జాతీయ ఐక్యత, సమగ్రత,స్ఫూర్తిని ప్రతిబింబించే ఈ కార్యక్రమం పాల్వంచ పట్టణంలో ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించింది.

## టిఎన్జీవోస్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి

భద్రాచలం టౌన్, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి):
శుక్రవారం టిఎన్జీవోస్ కార్యాలయం లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని టిఎన్జీవోస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు, సెక్రటరీ గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ మొదలుపెట్టిన సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొని దాదాపు మూడు లక్షల మంది సభ్యులతో కలసి 15 లక్షల రూపాయల విరాళాలు సేకరించి




ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడటానికి ప్రధాన కారకులు అయ్యారని,విదేశీ వస్తు దహనంలో భాగంగా తనవద్దనున్న తెల్లదొరలు వేసుకొనే బట్టలను అగ్నికి ఆహుతి చేసి, జీవితాంతం ఖాదీ బట్టలు వేసుకోవాలని నిర్ణయించుకున్న మహోన్నత వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. ముఖ్యంగా స్వాతంత్రం సిద్ధించిన అనంతరం భారతదేశంలో ఉన్న అనేకమైన సంస్థానాలను దేశంలో విలీనం చేయడంలో ప్రముఖ పాత్ర పోషించిన మహోన్నత వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, వారు భారతదేశానికి చేసిన సేవలు ఎనలేనివని అందుకే భారత ప్రజలు అతన్నీ ఉక్కుమనిషిగా కీర్తిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీరు రవీందర్,వెల్ఫేర్ డిపార్ట్మెంట్ జిల్లా కార్యదర్శి పసుమర్తి అపర్ణ, ట్రెజరర్ పడిగ నరసింహారావు, అంజిబాబు హరీష్, రాజేష్ అనిల్ పాషా తదితరు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సామినేని రామారావుని హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి.

ముమ్మాటికీ ఇది రాజకీయ హత్య

హత్యలతో ప్రజా పోరాటాలు ఆపలేరు

భద్రాచలం టౌన్,అక్టోబర్ 31(ప్రజాజ్యోతి)
ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతు ఉద్యమ నేత కామ్రేడ్ సామినేని రామారావు హత్యకు నిరసనగా సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబులు మాట్లాడుతూ కామ్రేడ్ సామినేని రామారావు రైతు నేతగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్



రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అనేక ఉద్యమాలను నిర్వహించిన కామ్రేడ్ సామినేని రామారావు హత్య రైతాంగ ఉద్యమాలకు తీరని లోటు అని రామారావు హత్యపై సమగ్ర విచారణ చేసి దుండగులను శిక్షించాలని డిమాండ్ చేశారు. కామ్రేడ్ సామినేని రామారావు మార్క్సిస్టు పార్టీ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశారని ఈ హత్య గ్రామంలో సిపిఎం పార్టీని ఎదుర్కొనలేక హత్య చేయడాన్ని ప్రజలు ప్రజాతంత్ర వాదులు ఖండించాలి అన్నారు.. వ్యక్తిగత హత్యలతో ప్రజా పోరాటాలను ఆపలేరని అన్నారు. ముమ్మాటికి ఇది రాజకీయ హత్య నని అన్నారు. ఈ హత్య రాజకీయాలను ప్రజాతంత్ర వాదులు ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, నాగరాజు,యు జ్యోతి,అజయ్ కుమార్,జీవనజ్యోతి, కనక శ్రీ,,కుంజా శ్రీనివాస్,భూపేంద్ర కోరాడ శ్రీనివాస్ రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు..

## ఖమ్మం జిల్లాలో సిపిఎం నేత దారుణ హత్య?

మొదటిపేజీ తరువాయి..

శుక్రవారం మార్నింగ్ వాక్ కు వెళ్లారు. ఆ సమ యంలో మార్గమధ్యంలో ఆయన్ను అడ్డగించిన దుండగులు, పదునైన ఆయుధంతో గొంతుకోసి హతమార్చారు. రక్తపు మడుగులో పడివు న్న ఆయన్ను గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరు కున్నారు. పరిసరాలను పరిశీలించి, సాక్ష్యాధారా లను సేకరించే పనిలో పడ్డారు. హత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. ఈ హత్య వెనుక రాజకీయ లేదా వ్యక్తిగత కక్షలు ఏమైనా ఉ న్నాయా? అనే కోణంలో దర్యాప్తు ప్రారం భించారు. ఈ ఘటనతో పాతర్లపాడు గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రెండేళ్లలోనే రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి..

ఒక్క హామీని కూడా అమలు చేయలేదని దుయ్యబట్టారు. ఇలాంటి సమయంలోనే ప్రజలు తెలివిగా ఆలోచించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఎలా దారి తప్పించిందో గుర్తుచేసుకోవాలని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి



చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డబ్బులు ఇచ్చి ప్రలోభ పెట్టేందుకు కూడా కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని.. ఆ డబ్బులు తీసుకొని మిగితా బాకీ డబ్బులు ఎప్పుడిస్తారో నిలదీయా లన్నారు. ఇవి కారుకు, బుల్డోజర్‌కు మధ్య జరుగుతున్న ఎన్నికలని అభివర్ణించారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టిన ఈ బుల్డోజర్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. కొందరు కాంగ్రెస్ నేతలు ప్రజలపై బెదిరింపులకు దిగుతున్నారని.. వారికి ఎవ్వరూ భయపడాల్సిన పనిలేదని ధైర్యం చెప్పారు. ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ హఠాన్మరణంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక వచ్చిన విషయం తెలిసిందే.

## సోలార్ వెలుగులు

మొదటిపేజీ తరువాయి..

కేటాయించి, ఈ పెట్టుబడులకు సహకరించాలని కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో విద్యుత్ డిమాండ్ సంవత్సరానికి సగటున 9.8 శాతం పెరుగుతోంది. 2030 నాటికి రాష్ట్రానికి 33,773 మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుందని చెప్పారు. అయితే, రాష్ట్రంలోని డిస్కంలు (విద్యుత్ పంపిణీ సంస్థలు), పవర్ ప్రొడక్షన్ యూనిట్లు తీవ్ర నష్టాల్లో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం విద్యుత్ సంస్థలను అప్పుల ఊబిలోకి నెట్టిందని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో కొనసాగుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిస్కంలకు రూ.30,000 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కంపెనీకి రూ.42,000 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని, ఈ బకాయిలు చెల్లించకపోవడం వల్లే కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సింగరేణి కార్మికులకు న్యాయం చేయాలంటే ప్రభుత్వం వెంటనే చెల్లింపులు ప్రారంభించాలని కోరారు. రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఆమన మాట్లాడుతూ.. దేశంలో ప్రస్తుతం రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా 500 గిగావాట్ల ఉత్పత్తిలో 74 శాతం థర్మల్ పవర్ స్టేషన్ల ద్వారా ఉత్పత్తి అవుతోందని చెప్పారు. ప్రస్తుతం విద్యుత్ కేంద్రాల వద్ద 22 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు ఉన్నాయని వివరించారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కుసుమ్ పథకం ద్వారా రైతులు తమ పొలాల్లోనే సోలార్ పంప్ సెట్లతో విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చని తెలిపారు. అలాగే, గృహ అవసరాల కోసం లక్షలాది కుటుంబాలు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని, ఉత్పత్తి అయిన విద్యుత్‌ను గ్రిడ్ కు అనుసంధానం చేసుకుని, విక్రయించుకునే వీలు కలుగుతుందన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో కనీస మద్దతు ధరను భారీగా పెంచామని, యూరియా వంటి ఎరువుల ధరలు పెరిగినా కూడా సబ్సిడీ ధరకే రైతులకు అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి 450 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లకు అనుమతి ఇచ్చామని, అలాగే 40 వేల సోలార్ రూఫ్‌టాప్ యూనిట్లు కేటాయిస్తున్నట్టు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారని.. ఇందులో 20,000 యూనిట్లు మొదటి విడతలో ఇన్‌స్టాల్ చేస్తామని వివరించారు. రామగుండం ఎన్టీపీసీలో 4,000 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌ను దశలవారీగా నిర్మిస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో రూ.12,000 కోట్లతో నిర్మించిన ప్రాజెక్టును ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2023లో ప్రారంభించారని, రెండో విడతలో 3800 మెగావాట్ల ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇందులో ఉత్పత్తి చేసే విద్యుత్‌లో 80 శాతం తెలంగాణకే కేటాయింపులు ఉన్నాయని తెలిపారు. అయితే తెలంగాణ ప్రభుత్వం మొత్తం విద్యుత్



కొనుగోలు చేయకుండా మూడో వంతు మాత్రమే తీసుకుంటోందని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీపీసీ ఉత్పత్తి చేసిన మొత్తం విద్యుత్‌ను కొనుగోలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లు పూర్తయ్యాయని, మరో 56 మెగావాట్ల సోలార్ ఎ÷-లాంట్లు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. రామగుండంలో 121 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. రెండేళ్లుగా మైనారిటీలకు అన్యాయం చేసి, ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల దృష్ట్యా ఓట్ల కోసం ఆ వర్గానికి చెందిన వ్యక్తికి మంత్రి పదవి ఇస్తున్నారని అన్నారు. అజారుద్దీన్‌పై, మైనారిటీలపై ప్రేమ ఉంటే రెండు సంవత్సరాల క్రితం ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికార దుర్వినియోగంతో ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు.

## తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి..

తెలిపింది. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమై ఫిబ్రవరి 21వ తేదీ నాటికి పూర్తవుతాయని పేర్కొంది. ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఉ దయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఇప్పటివరకు కేవలం సెకండ్ ఇయర్ విద్యార్థులకు మాత్రమే ప్రాక్టికల్ పరీక్షలు జరిగేవి. ఈసారి వీరితో పాటు ఫస్ట్ ఇయర్ విద్యార్థులకూ ల్యాబ్ ప్రాక్టికల్స్ నిర్వహించాలని బోర్డు నిర్ణయించింది. ఈ నిర్ణయంతో జనవరి 21వ తేదీన ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష, జనవరి 23వ తేదీన ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్, జనవరి 24వ తేదీన ఎన్విరాన్ మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష నిర్వహించనున్నారు.

## చరిత్ర సృష్టిద్దాం రండి

మొదటిపేజీ తరువాయి..

ఏరివేత కోసం ఎన్నో ఆపరేషన్స్ చేశాం. నక్సలిజం మూలాలను సమూలంగా పెకిలిస్తాం. కశ్మీర్ మొత్తాన్ని భారత్‌లో కలపాలని పటేల్ ఆకాంక్షించారు. దానిని నెహ్రూ గౌరవించలేదు. పటేల్, అంబేడ్కర్‌ను కాంగ్రెస్ అవమానించింది. ఆయన దూరదృష్టిని మరిచిపోయిందని అన్నారు. కాంగ్రెస్ చేసిన తప్పు వల్లే కశ్మీర్‌లో కొంత భాగాన్ని పాకిస్థాన్ ఆక్రమించింది. దానివల్ల కశ్మీర్, దేశంలో అశాంతి నెలకొంది. ఉగ్రవాదాన్ని దాయాది దేశం పెంచి పోషించింది. ఇంత జరిగినా ఉగ్రవాదుల ముందు కాంగ్రెస్ తలవంచింది. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ బలాన్ని ప్రపంచం మొత్తం చూసింది. మన దేశం నిజమైన బలం ఏంటో ఆ ఉగ్రవాదులకు తెలిసింది. దేశ ఐక్యతను బలోపేతం చేసే చర్యలను ప్రోత్సహించాం. ఆయన ఆకాంక్షలను మేం గౌరవించాం. అక్రమ వలసదారులపై చర్యలు తీసుకుంటుంటే కొందరికి బాధగా ఉంటుంది. దేశం నుంచి చొరబాటుదారులను తరిమికొట్టాలని ప్రతిజ్ఞ



చేద్దాం అని మోదీ పిలుపునిచ్చారు. పటేల్ జయంతి సందర్భంగా ప్రత్యేక నాణెం, స్టాంపు విడుదల చేశామని వెల్లడించారు. పటేల్ జయంతి సందర్భంగా ఏక్తా దివస్‌ను పురస్కరించుకొని ప్రత్యేక పరేడ్ ఏర్పాటుచేశారు. ఇందులో సైనిక దళాల కవాతు ఆకట్టుకుంది.

## సమాచారశాఖ డిడి ప్రసాదరావు పదవీవిరమణ

హైదరాబాద్,అక్టోబర్31(ప్రజాజ్యోతి): సమాచార పౌర సంబంధాల శాఖలో డిప్యూటీ డైరెక్టర్ గా ఉన్న జి ప్రసాదరావు శుక్రవారం పదవీ విరమణ చేశారు వివిధ హోదాల్లో దాదాపు 41 సంవత్సరాల సర్వీసు అనంతరం నేడు ప్రసాదరావు పదవి విరమణ కార్యక్రమాన్ని సమాచార భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, హైదరాబాద్ జిల్లాల్లో వివిధ హోదాల్లో పని చేసిన ప్రసాదా రావు సేవలను ఈ పదవీ విరమణ కార్యక్రమానికి హాజరైన సీనియర్ అధికారులు కొనియాడారు.

BORN FROM THE GOLDEN LEGACY OF
MUKUNDA JEWELLERY
PURVI
GOLD • DIAMOND • SILVER
WHERE AFFORDABILITY MEETS LUXURY
GRAND OPENING @ KPHB On Nov 1st
INAUGURAL OFFERS
*OFFER VALID FROM NOV 1ST - NOV 9TH
FREE GOLD COIN
(22 KT 500mg)
Shop & For Every 3 Lakhs, Get a Gold Coin Free
FREE SILVER COIN
(5 grams)
Follow Purvi Instagram Page, Visit our Store and Get a Silver Coin Free
(Offer valid for first 1000 people within first 3 days)
H.No: 15-24-297-/MIG-1, Phase 1, Road No: 4, KPHB Colony, Kukatpally - 500072
040 2899 9999, 83670 55055, 81429 81529
*T&C Apply

One Team One Suroj
UNLEASHING POTENTIAL
SUROJ
TO INNOVATE, EXCEL, SUCCEED,
JOIN OUR TEAM.
SUROJ BUILDCON PVT. LTD. is built upon unwavering moral and ethical principles, centered on honesty and trust. We specialize in a diverse range of sectors, including Data center, Aviation, industrial, institutional, infrastructural, petrochemical, and EPC projects, with a broad presence across India.
We are currently on the lookout for dedicated and accomplished construction professionals to enhance our team's capabilities in Gujarat, Maharashtra, Karnataka, Madhya Pradesh, Delhi, Odisha, Telangana, and Andhra Pradesh.

- **Project Manager:** BE/DCE-Civil above 20 years of experience in RCC Buildings and Industrial construction.
- **Asst. Project Manager:** BE/DCE-Civil with 16-20 years of experience in RCC Buildings and Industrial construction.
- **Resident Engineer:** BE/DCE-Civil with 12-16 years of experience in RCC Buildings/Industrial construction.
- **Planning Engineer:** BE-Civil with PG/Masters in Construction Management with 3-8 years of experience in industrial construction.
- **Senior Engineer:** BE/DCE-Civil with 10-12 years of experience in Finishing/RCC buildings/Industrial construction.
- **Site Engineer:** BE/DCE-Civil with 6-10 years of experience in Finishing/RCC buildings/Industrial construction.
- **Junior Engineer:** BE/DCE-Civil with 3-5 years of experience in RCC Buildings and Industrial construction.
- **Quantity Surveyor-Estimation & Costing/Billing:** BE/DCE-Civil with 4-12 years of experience in estimation, costing & client billing.
- **Senior Engineer/Engineer - Quality:** BE/DCE-Civil with 3-12 years of experience in the construction industry.
- **Site Supervisor/Foreman - Shuttering/Reinforcement:** HSC/Graduate/ITI with 10-15 years of experience in RCC Buildings/Industrial construction and has experience in Formwork, Shuttering and Steel Reinforcement.
- **Site Supervisor/Foreman - Civil/Finishing:** HSC/Graduate/ITI-with 10-14 years of experience in Finishing/RCC Buildings/Industrial construction in their respective fields.
- **Engineer - MEP (Electrical/Mechanical):** BE/Diploma-Mechanical or Electrical with more than 6 years of experience in Electrical, ELV, FAS, HVAC, Fire Fighting and Process Planning for Industrial and commercial projects. Should manage/handle subcontractors/client engineers in day-to-day activities.
- **Engineer - MEP QA/QC:** BE/Diploma-Mechanical or Electrical with more than 8 years of experience in QA/QC. MPT & UT Level II certified. Should be familar with QA/QC process, preparation of WMS, QC plans, IQ,OQ,PQ documentation.
- **Executive/Officer - Store (Project):** Graduate with 5-12 years of experience in the construction industry.
- **Lead/Executive - Safety/EHS (Project):** Graduate/Degree or Diploma in Engineering with safety qualification, preferably ADIS, with 10-15 years of experience in industrial construction.
- **Officer - Safety/EHS (Project):** Graduate/Degree or Diploma in Engineering with safety qualification, preferably ADIS, with 5-10 years of experience in industrial construction.

Walk-in Interview on Sunday, 02nd November 2025 between 10 AM to 4 PM in Nagpur
Get your CV, stamp-sized photo, education and experience certificates along with salary proof & last 3 months' bank statement.
HOTEL AIRPORT CENTRE POINT
131/1, Wardha Road, Adjacent to Airport, Nagpur - 440025, India
In case you are unable to attend for the interview, please send your CV and the required information to cv@suroj.in or you can apply on https://www.suroj.in/career.php
www.suroj.in
Follow us on

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967



## ఇందిరమ్మ వర్ధంతి, ఘన నివాళి.

కమ్మర్ పల్లి అక్టోబర్ 31,ప్రజా జ్యోతి.
మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామం లో గల ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించ్చారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సుంకేట్ రవి, నాయకులు నూకల బుచ్చి మల్లయ్య, శ్రీనివాస్, గణేష్ గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందల్వాయి తహసీల్దార్ కార్యాలయం తనిఖీ చేసిన కలెక్టర్

### భూభారతి, ఎస్.ఐ.ఆర్ అమలు తీరు పరిశీలన

నిజామాబాద్, అక్టోబర్ 31 :
భూభారతి పెండింగ్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఆయన ఇందల్వాయి తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసిల్దార్, ఇతర సిబ్బందితో భూభారతి, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పూర్వ ప్రక్రియ అమలుపై సమీక్ష జరిపారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో





ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలని ఆదేశించారు. దరఖాస్తులు తిరస్కరణ అయితే, అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, వెంటవెంటనే నోటీసులు జారీ చేస్తూ, క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ నిర్వహించాలని అన్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పూర్వ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఆయా కేటగిరీల వారీగా మ్యాపింగ్ నిర్వహిస్తున్న విధానాన్ని పరిశీలించి, బీ ఎల్ ఓ సూపర్వైజర్లు, బీ ఎల్ ఓ లకు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ వెంకట్ రావు ఉన్నారు.

## సర్పంచి తండాలో పూరిగుడిసె దగ్ధం

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 31 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ జిల్లా రూరల్ సిరికొండ మండలం సర్పంచి తండాలో పూరిగుడిసె దగ్ధమయింది. మెగావత్ సరోజ, తార్య నివాసం ఉండే పూరి గుడిసె శుక్రవారం ఉదయం నిప్పు అంటుకొని ప్రమాదవశాత్తు కాలిపోయిం



దని ఆర్ఐ నాగన్న తెలిపారు. 1.50 లక్షల ఆస్తి నష్టం సంబంధించిందని ఆర్ ఐ నాగన్న తెలిపారు. నిత్యవసర వస్తువులతో పాటు దుస్తులు వంట సామాగ్రి డబ్బులు కాలిపోయాయని బాధితులు వాపోయారు. వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## సిరికొండ పోలీసుల ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఎక్తా దివాస్ టూ కే రన్

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 31 (ప్రజా జ్యోతి)
భారత తొలి ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నిజామాబాద్ రూరల్ సిరికొండలో ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఎక్తా దివాస్ టు కే రన్ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ చౌరస్తా నుండి పోచమ్మ గల్లి మీదుగా పెద్ద హనుమాన్ టెంపుల్ నుండి తెలంగాణ చౌరస్తా వరకు పార్టీలకతీతంగా యువత టు కె రన్ లో పాల్గొన్నారు. తెలంగాణ చౌరస్తాలో మానవహారంగా నిలబడి నినాదాలు చేశారు.



అనంతరం ఎస్సై మాట్లాడుతూ దేశ సమైక్యతకు పాటుపడిన ఉక్కుమనిషి భారతరత్న హైదరాబాద్ సంస్థానాన్ని విముక్తం చేయడంతో పాటు 530 పైగా సంస్థానాలను దేశంలో విలీనం చేసిన ఉక్కుమనిషి భారత తొలి ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ మూర్తికి నమస్సుమాంజలి అని తెలిపారు.

# ముల్లోకాలు మురిసేలా నృసింహుని కల్యాణం..

### ' తిలకించి పులకించిన భక్త జనం '

భీమ్ గల్ అక్టోబర్ 31 ప్రజాజ్యోతి
అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణం మహోత్సవం శుక్రవారం



అంగరంగ వైభవంగా జరిగింది.ఇట్టి కళ్యాణ మహోత్సవాన్ని అశేష భక్త జనం తిలకించి పులకించారు.నిజామాబాద్ జిల్లా లోని ప్రసిద్ధి చెందిన నింబాచల క్షేత్రం పై శ్రీ వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా దేవ దేవుని కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. కళ్యాణం తిలకించేందుకు వేలాదిగా భక్తులు తరలి వచ్చారు.

ముందుగా గర్భాలయంలో స్వామి కళ్యాణం

శ్రీ లక్ష్మి నృసింహని కమనీయమైన కళ్యాణము ఇట్టి మహోత్సవ విధిలో ఒక ఘట్టము ఇట్టి రోజున మొట్ట మెదటిగా శ్రీ లక్ష్మి నృసింహుని మూల విరాట్ కల్యాణ మహోత్సవము గర్భాలయం లో ఉదయం ప్రధాన యాగ్నికుల చే జరిపారు. తదుపరి స్వర్ణాలంకార భూషితులైన శ్రీ లక్ష్మీ నృసింహుని ఉత్సవ విగ్రహాలను మంగళ వాయిద్యములు మొగుతుండగా గర్భాలయం నుండి కల్యాణ మండపమునకు పుష్ప మాలికాలతో అలంకరించబడిన పల్లకిలో భక్త జనం గోవింద నామ స్మరణతో తీసుకొని వచ్చారు.

కల్యాణ క్రతువు

కల్యాణ క్రతువు జరుపుటకు అనుహవం యుంజాన ప్రథమం అను శాకునాది మంత్రములను ఉచ్చరించుచు తీసుకుని వచ్చారు. కల్యాణ ఉత్సవం లో మొదటిదైన కలశ పూజ, విశ్వక్షేన పూజ నిర్వహించి శ్రీ లక్ష్మీ నృసింహులకు రక్షా బంధనము గావించారు.



మంత్ర సంస్కార మోనర్చిన యాగ్నోపవిత ధారణ గావించి ఆయన పాద చిహ్నం గల శఠ గోపమునకు ప్రతద్విష్ణు అనే మంత్రముచే పాద ప్రక్షాళన గావించి స్నానమోనరించారు. వారుభయుల గోత్ర ప్రవరలను ఉచ్చారణ జేశారు. పెరుగు, తేనె కలిపిన మధు పర్కమును స్వామి వారికి తాగించారు.

కన్యాదాన సంకల్పము

కన్యాదానం చేసిన పితరులు నరకమును వీడి పుణ్యలోకము చేరుకుందురు. కన్యాదాన వైభవం తిలకించిన సమస్త భక్తులకు పుణ్యలోక ప్రాప్తి దొరుకు తుందని అర్చకులు వివరించారు. కన్యాదానం లో భాగంగా శ్రీ లక్ష్మి నరసింహుని దోసిలిపై శ్రీ లక్ష్మీ దేవి యొక్క దోసిలి నుంచి మను భావనచే అర్చక స్వాములు తమ తమ దోసిలిలో కన్యాం కనక సంపన్నాం అనే శ్లోకములు పటించుచు సంతత ధార జలముచే స్వామి వారికి అమ్మవారిని కన్యాదానం జేశారు.

తదేవ లగ్నం సుదినం తదేవా

శ్రీ నృసింహుని, శ్రీ లక్ష్మీ దేవిని ఒకరికి ఎదురుగా స్వస్తిక చిహ్నములు గల కల్యాణ పీఠలపై కూర్చుండ బెట్టారు. ఇద్దరి మధ్య తెర ఉంచి మంగళ వాయిద్యాలు మొగుతుండగా తదేవ లగ్నం సుదినం తదేవ మొదలగు వివాహ మంగళాష్టకములు జపిస్తూ ఆయన పాదములైన శఠగోపముపై ముత్యాలతో కూడిన తలంబ్రాలను సమర్పించారు. విశ్వ సృష్టి లయ కారకుడైన శ్రీ లక్ష్మీ నారాయణుని మీద తలంబ్రాలు వేసే అధికారం మానవ మాత్రులకు లేనందున ఆయన పాదాలపై తలంబ్రాలు సమర్పించడం జరుగుతుంది.

ధ్రువంతే రాజా

ధ్రువంతే రాజా అను మంత్రముచే శఠగోపముపై జీలకర్ర బెల్లం కలిపిన ముద్దను ప్రధాన అర్చకులు సమర్పించారు. పట్టు వస్త్రాలు, పూల బాషింగాలు, బంగారు బాషింగాలు చేర్చి మంగళ వాయిద్యాలు మొగుతుండగా స్వామి కి సమర్పణ చేశారు.

మాంగల్య తంతు నానేన

సంకల్ప యుక్తంగా మాంగల్య పూజ గావించారు. సుహాసినిలు, సమస్త భక్తులు పవిత్ర మైన మాంగళ్యమును మొక్కుతుండగా శుభ ప్రదమైన మంగళ వాయిద్యాలు మొగుతుండగా మాంగల్య తంతునానేన అను శ్లోకం వేద పండితులు పటించుచుండగా శ్రీ లక్ష్మీ నృసింహుల వారు తన దేవేరియైన అమ్మ వారి మేడలో మంగళ సూత్రము కట్టారు. వదూవరులు ఒకరి శిరస్సు పై ఒకరు దోసిలి తో అక్షతలు పోసుకున్నారు. దీనిని అక్షత రోపణము అంటారు. అర్చకులు శ్రీ స్వామి శఠగోపము పై మంత్రములను నుచ్చరించుచు శ్రీ స్వామి తరపున అక్షతలు సమర్పించారు. తదుపరి బ్రహ్మముడి వేశారు. ఆశీర్వచనాది పనసలను చదివి కళ్యాణము తిలకించిన భక్తులకు ప్రసాద అక్షింతలు ఇచ్చి అర్చకులు ఆశీర్వదించారు. కల్యాణ వేడుకల అనంతరం రాత్రి కి వివాహ స్థాలీ పాక హోమం నిర్వహించారు. ఆద్యంతం అద్వితీయంగా సాగిన ప్రతిఘట్టం భక్తజనులను పరమానందభరితుల్ని చేసింది.

సర్వ సమాజ్ కమిటీ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు

భీంగల్ సర్వ సమాజ్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ నరసింహునికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రతి యేటా స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో సర్వ సమాజ్ కమిటీ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు అందజేస్తారు. కల్యాణ మహోత్సవం సందర్భంగా కమిటీ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలను స్వామి వారికి సమర్పించారు. అధ్యక్షుడు నీలం రవి,.ఉపాధ్యక్షుడు బర్ల మోహన్,హరీష్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు

ప్రైవేటు వాహనాల జోరు:

శ్రీవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా
భక్తుల రవాణా సౌకర్యార్థం ఆర్టిసి బస్సులు లేకపోవడంతో భక్తులను కొండకు చేర్చడంలో ప్రైవేటు వాహనాల జోరు కొనసాగుతున్నది. భీమ్ గల్, సిరికొండ, కమ్మర్ పల్లి, ఆర్మూర్, వేల్పూర్ తదితర మండలాల నుండి భక్తులను తరలించేందుకు జోరుగా ఆటోలు తరలివచ్చాయి. ప్రమాదాలు జరుగకుండా అధికారులు ప్రైవేటు వాహనాల స్పీడ్ కు కల్లెం వేయాల్సిన అవసరం ఉంది

# తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొంటుంది

### — కేంద్రం ఎలాంటి సాయం చేయడం లేదు : ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి

ఇందల్వాయి, ( ప్రజా జ్యోతి న్యూస్ ).అక్టోబర్ 31:
ఇందల్వాయి మండలంలోని గన్నారం గ్రామంలో మోంతా తుఫాన్ ప్రభావంతో జిల్లాలో కురిసిన వర్షాల వల్ల వరి ధాన్యం తడిసిపోయినా రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే





డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి భరోసా ఇచ్చారు. రైతుల నష్టాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం యుద్ధ స్థాయిలో చర్యలు తీసుకుంటోందని చెప్పారు. "రైతు చెమట చుక్క వృథా కాకుండా ప్రతి తడిసిన గింజను రాష్ట్ర ప్రభుత్వం కొంటుంది. రెండు రోజుల్లో రైస్ మిల్లులకు తరలించి, మూడో రోజుకే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తాం," అని తెలిపారు.
ఇందల్వాయి, ధర్పల్లి, సిరికొండ మండలాల్లో ఐదు నుండి పది సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని, వడ్లతో పాటు నేల తడవడం వల్ల సుమారు 10,500 మెట్రిక్ టన్నుల ధాన్యం దెబ్బతిన్నట్లు అంచనా వేసినట్లు తెలిపారు. వర్షం కారణంగా ధాన్యం రంగు మారినా, తడిసినా ప్రభుత్వం కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉందని చెప్పారు.
"ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి, జిల్లా కలెక్టర్లకు తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని ఆదేశించారు," అని ఎమ్మెల్యే తెలిపారు. "రైతులకు ఒక్క రూపాయి కూడా నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటున్నాం," అన్నారు.
నిజామాబాద్ జిల్లాలో మొత్తం 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండగా, ఇప్పటివరకు 1.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు పూర్తయిందని, మిగతా 8 లక్షల టన్నులను వారం రోజుల్లో కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలిస్తామని తెలిపారు.

కేంద్రంపై మండిపాటు

"తడిసిన ధాన్యం కొనడంలో కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సహాయం చేయడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే రైతుల వెన్నంటి నిలుస్తోంది," అని మండిపడ్డారు.
"బీజేపీ నాయకులు నోరు వచ్చినట్లు అబద్ధాలు చెబుతున్నారు. కేంద్రం నిజంగా రైతుల పక్షాన ఉంటే, సహాయం ప్రకటించాలి," అని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ఇందల్వాయి సొసైటీ చైర్మన్ గోవర్ధన్ మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి, లింగాపూర్ సంతోష్ రెడ్డి, బద్దం రెడ్డి భైరయ్య సాయిలు. తాసిల్దార్ వెంకట్రావు. ఎంపీడీవో అనంతరావు. ఏవో ప్రకాష్ గౌడ్. నూతనంగా బాధ్యతలు తీసుకున్న సెక్రెటరీ శ్రీకాంత్. మండే రవి. మండల్ సీనియర్ నాయకులు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## ఉల్లాస్ పై గ్రామ సంఘం పదాధికారులకు వివోఏలకు శిక్షణ

ఇందల్వాయి, అక్టోబర్ 31,( ప్రజా జ్యోతి న్యూస్):
ఇందల్వాయిమండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో నిరక్షరాశులను



అక్షరాసులుగా తీర్చిదిద్దడమే దీని ఉద్దేశమని సి. అర్. పి మాధవి లత శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు లేని వారిని గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస యొక్క ప్రాముఖ్యతని వారు అన్నారు. ఉల్లాస్ యొక్క ప్రాముఖ్యత గురించి వివో



లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో నిరాక్షరాస్యులను గుర్తించాలన్నారు. వారికి చదువు నేర్పడానికి వాలంటీర్లను నియమించి నిరాక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి గ్రామ సంఘం నుంచి ఇద్దరు వాలంటీర్స్ లను నియమించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి. అర్.పి స్రవంతి, ఏటీఎంలు సునీత, సీ సీ లు ఉదయ్, ఉనేంద్ర, పందరి, స్వప్న, ఏం.ఎస్ అధ్యక్షురాలు శ్యామల, కార్యదర్శి గౌతమి, గ్రామ సంఘం ఓబీలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరులకు కొవ్వొత్తి ర్యాలీ నిర్వహించిన సిరికొండ యువత

నిజామాబాదు రూరల్: అక్టోబర్, 31 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం ఎస్సై జె రామకృష్ణ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీ అక్టోబర్ 21 నుండి 31 వరకు పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం



జరుగుతుంది. ఈ సందర్భంగా శుక్రవారం వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహించాం. అందులో భాగంగా ఆఖరి రోజు కొవ్వొత్తు ర్యాలీ నిర్వహించి, పోలీస్ అమరవీరులకు నివాళులర్పించామని అన్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల కోసం స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ఇందల్వాయి, అక్టోబర్ 31
ఇందల్వాయి మండల కేంద్రంలోని గన్నారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు లేని పేద కుటుంబాలకు స్వంత ఇల్లు కల నెరవేర్చే దిశగా ప్రభుత్వం దృఢంగా ముందుకు సాగుతోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. ఇందల్వాయి మండలంలోని గన్నారం గ్రామ శివారులో హైవే పక్కన ఉన్న రెవెన్యూ భూమిని, జిల్లా కలెక్టర్‌తో కలిసి ఆయన పరిశీలించారు.



భూపతిరెడ్డి మాట్లాడుతూ, "ప్రభుత్వం రెండవ విడతలో భాగంగా 75 గజాల స్థలాన్ని ఇచ్చి పేదలకు ఇళ్లు కట్టే ప్రణాళిక చేపట్టింది. ఇందిరమ్మ ఇండ్లు పథకం పేదవాడి కలను సాకారం చేయనున్న సంక్షేమ యజ్ఞం" అని అన్నారు. రెవెన్యూ అధికారులు తక్షణమే భూమి సర్వే పూర్తి చేసి కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే భూమి సేకరణ పనులు వేగవంతం చేసి పేద కుటుంబాలకు పట్టాలు ఇచ్చే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.
ఈ కార్యక్రమంలో వినయ్ కృష్ణ రెడ్డి, మండల తహసిలార్ వెంకట్రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మునిపల్లి సాయిరెడ్డి, మాజీ ఎంపీపీఇమ్మడి గోపి, సంతోష్ రెడ్డి సొసైటీ చైర్మన్ గోపి, యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, గ్రామ శాఖ అధ్యక్షులు బద్దం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ ఐకెపి కొనుగోలు సెంటర్లను పరిశీలించిన తహసిల్దార్

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 31 (ప్రజా జ్యోతి)
సొసైటీ ఐకెపి కొనుగోలు సెంటర్లను పరిశీలించిన తహసిల్దార్ ఆర్ రవీందర్ రావు. నిజాంబాద్ రూరల్ సిరికొండ మండలంలోని గడ్కోల్, తాళ్ల రామడ్గు, హుస్సేన్ నగర్ గ్రామాలలో శుక్రవారం





తాసిల్దార్ రవీందర్ రావు పరిశీలించారు. ఆయన కొనుగోలు సెంటర్ ఇన్చార్జిలతో మాట్లాడుతూ.. రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో అవకతవకలు జరగకుండా సక్రమంగా కొనుగోలు సెంటర్లో నిర్వహించాలని వారికి సూచించారు. కొనుగోలు కేంద్రాలను వేగవంతం చేయాలి. ప్రతి ఒక్కరూ సక్రమంగా పనిచేయాలని అన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి, సౌకర్యాలు కల్పించాలని అన్నారు.

## ఉప్లూర్ లో గ్రూపు సభ్యులను విచారించినా డీపీఎం సంధ్య రాణి.

కమ్మర్ పల్లి,అక్టోబర్ 31 ( ప్రజా జ్యోతి)
కమ్మర్ పల్లి మండలం లోని ఉప్లూర్ గ్రామంలో భువనేశ్వరి మహిళ గ్రూప్ సభ్యులు వి వో ఏ పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం గ్రామ సమాఖ్య భవనంలో డిపిఎం సంధ్య రాణి, ఐకెపి ఎపిఎం కిరణ్ కుమార్ లు విచారణ ను చేపట్టారు.2018 నుంచి నిర్లక్ష్యం చేస్తున్న వివోఏ తమకు ఇబ్బందులు కలిగించారని,భువనేశ్వరి గ్రూప్ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు కు తాను విచారణ కు వచ్చానని వెల్లడించారు.సభ్యులను సమాఖ్య భవనానికి పిలిచి విచారణ మొదలు పెట్టారు.సభ్యురాలు వందన తాను 2018 కి ముందు అన్ని రుణాలు సక్రమంగా



చెల్లించానని,2018 లో తనకు,తన భర్తకు ఆక్సిడెంట్ కావడంతో రుణం ఇప్పించాలని కోరాగ వివోఏ ఉద్దేశ్యపూర్వకంగా రుణం ఇప్పించకుండా ఇబ్బందులకు గురి చేసిందని సభ్యురాలు వందన ఆరోపించారు.సుమారు 5 సంవత్సరాల నుంచి భువనేశ్వరి గ్రూప్ 10 మంది సభ్యులకు ఎలాంటి రుణాలు ఇప్పించలేదని గ్రూప్ సభ్యులు ఆరోపించారు. విచారణలో వివోఏ గతంలో మేము రుణాలు ఇప్పించలేదనీ సువర్ణ అధికారులకు తెలిపారు.గ్రూప్ సభ్యులు కూడా రుణాలు ఇప్పించడానికి తనకు సహకరించలేదని అధికారులకు తెలిపారు. డిపిఎం మాటను పట్టించుకోని వివోఎలు విచారణకు వచ్చిన డిపిఎం సంధ్యారాణి వివోఏ లను మినిట్స్ బుక్ లో చేపట్టిన విచారణ అంశాలను రాయమని వివోఏలకు చెప్పడంతో.. వారు తమకు ఆరోగ్యం బాగాలేదని, మహిళ సమాఖ్య కోశాధికారితో మినిట్స్ బుక్ ని రాయించారు. అందులో భువనేశ్వరి గ్రూప్ సభ్యులు చెప్పిన అంశాలను రాయలేదని గ్రూప్ సభ్యులు నిరాకరించారు. రుణాలు సక్రమంగా ఇప్పించకుండా,పిడి ఆదేశాలను బేఖాతర్ చేసిన వివోఏ పై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని గ్రూప్ సభ్యులు కోరారు.